సుబ్బరాయశాస్త్రులు, దేవులపల్లి,
1853-1909

రామరాయవిలాసము

కాకినాడ, 1911

Record no. 545

Subbarāyaśāstrulu, Dēvulapalli,
1853-1909

Rāmarāyavilāsamu

Kākināḍa, 1911

Record no. 545

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

సుబ్బరాయశాస్త్రులు, దేవులపల్లి, 1853-1909.

రామరాయవిలాసము / ఇది దేవులపల్లి సుబ్బరాయశాస్త్రుల వారిచే రచియింపఁబడినది.- కాకినాడ : సుజనరంజనీ ముద్రాక్షరశాల, 1911.

119 p. ;18 cm.

Record no. 545

Subbarāyaśāstrulu, Dēvulapalli, 1853-1909.

Rāmarāyavilāsamu / idi Dēvulapalli Subbarāyaśāstrula vāricē raciyimpam̐baḍinadi.- Kākināḍa : Sujanarañjanī Mudrākṣaraśāla, 1911.

119 p. ;18 cm.

Record no. 545

35 mm microfilm

Image placement: IA (IIA) IB IIB   Date filming began:

5269

5269

ఓం

పరబ్రహ్మణేనమః

5269

రామరాయవిలాసము.

ఇది

శ్రీ పీఠికాపుర సంస్థానాస్థానకవీశ్వరులుగా నుండి
కీర్తిశేషులైన

బ్రహ్మశ్రీ

దేవులపల్లి సుబ్బరాయశాస్త్రిలవారిచే
రచియింపఁబడినది.

కాకినాడ:

సుజనరంజనీముద్రాక్షరశాలయందుముద్రితము.

1911.

REFERNCE

శ్రీరస్తు.

శుభమస్తు, అవిఘ్నమస్తు.

రామరాయవిలాసము.

ప్రథమాశ్వాసము.



వైదేహివివాహవేళ రమణాం • ఘ్రిద్వంద్వ విన్య
స్తముల్ । గావేగం దలఁబ్రాలు నించి త్రివ
వి • క్షల్వంచి ముత్తెమ్ములు। న్భావింపన్ మణులా
ట నేమగునా య • న్భ్రాంతిన్ విలోకింప న। ద్దే
వింగన్గొని నవ్వు రామవిభుఁడా • ప్తింబ్రోచు
సూర్యప్రభున్॥

సీ. రాత్రిందివైకస్ఫు • రణముచేఁ గణుతింపఁ
దనరియ పంకజా • తప్రశస్తిఁ
గాంచి నిష్కంటక • కాండమై యమధుపా
ధారవిఖ్యాతిచే • తను దనర్చి
శతసహస్రాయుత • సంఖ్యాకపత్రనం
గతమై సదామోద • కలనఁ బేర్చి

రాజనమాదర ♦ ప్రాజ్యమై విలసిల్లు
నిల్లుగ గ్లైనటంచు ♦ నెలమిఁ బొంది
ప్రకట రావువేంక ♦ టకుమారమహిపతి
సూర్యరాయవిభుని ♦ శుభవిభాన
మ·నతరవిభాన ♦ మానసద్మ చ్ఛద్మ
పద్మమున వసించుఁ ♦ బద్మ యెపుడు.

సీ. చిన్నిజాబిలితోడఁ ♦ జెలఁగి ముచ్చటలాడు
నెన్నొసల్ గల ముద్దుఁ ♦ జిన్నవాని
గండుఁదుమ్మెదలతోఁ ♦ గడఁగి ముచ్చటలాడు
కురులుగల్గిన లేఁత ♦ కొమరువాని
నేనుంగుగున్నతో ♦ నెదిరి కయ్యములాడు
బింకంబు గల యట్టి ♦ పిల్లవాని
సింగంపుఁగొదమతోఁ ♦ జెలరేఁగి చెరలాడు
బీరంబుగలయట్టి ♦ పిన్నవాని
రావుకొలమను బనఁటి నీ ♦ ర్వామినుండు
తొగలరెకిమీనిఁ గబ్బంపు ♦ మసువ కేని
నడుగు టడిదంపుఁ బులుఁగురా ♦ యరిది మేని
వెల్పు గావుతఁ గొదలేని ♦ పెరిమెఁ బూని. 3

మ. సుకరప్రక్రియ నిష్కళంకరుచిచే ♦ శోభిల్లు సచ్చంద్రికా
ప్రకరందంబు చకోరభృంగములు పే ♦ ర్మంగ్రోల నాకృంతవా
టక చెన్నొందు సుమంబు నాదలను చే ♦ డ్కందాల్చుశర్వాణిరా
జకుమారాగ్రణిఁబ్రోచుఁగావుతఁగళా ♦ సంపూర్తి నంధించుచున్.

ఉ. నాలుగుపాయముల్గలచి ♦ నాల్గుతెలంగుల సేన గొల్వఁగా
నాలుగుదిక్కులం గెలిచి ♦ నాల్గుపుమర్థము లుల్లసిల్లఁగా
నాలుఁగుమారులుం జిరత ♦ రాయువు శ్రీయును గల్గునంచుఁ దా
నాలుగువాల సూర్యనర ♦ నాథున కీవుత బ్రహ్మ దీవనల్. 5

సీ. వ్రాయనేరనినాఁడె ♦ వ్రాసి యిచ్చెనుగదా
శాసనంబులు బ్రహ్మ ♦ శాసనముగఁ
జదువనేరనినాఁడె ♦ చదివి చెప్పెనుగదా
పాఠ్యముల్ గంఠస్థ ♦ పాఠములుగ
నెఱుక చాలనినాఁడె ♦ యెఱుఁగఁజేసెనుగదా
భావివృత్తముల న ♦ బ్రంబు గాఁగఁ
జూపు విప్పనినాఁడె ♦ చూచి చెప్పెనుగదా
భృత్యనైజము దివ్య ♦ దృష్టి గాఁగ
ననుచు నెద మెచ్చి ముద మిచ్చి ♦ ఘనత హెచ్చి
మనుచుఁ జేఁదోడు వాఁదోడు ♦ మనసుఁ దోడుఁ
గనుల దోడును నై వాణి ♦ కరుణ శ్రీకు
మారమహిపతి సూర్యరా ♦ ణ్మనుజవిభుని. 6

చ. సతియును రాజమౌళిగని ♦ సంతసిలన్ వెనకయ్య యయ్యు నే
యతులితుఁ డాదిపూజ్యత సు ♦ తాగ్ర్యత సాఘగణాధిపత్యము
ప్రతిహతిఁ బూనె నట్టి కరి వక్త్రుఁడు ప్రోవుతఁ గార్యసిద్ధి స
మ్మతి నిడి రావువేంకట కు ♦ మారమహీపతి సూర్యరాయనిన్. 7

ఉ. భావుకలీల రాజ్యపద ♦ వర్తులు సుస్థిరకీర్తులౌచు సు
గ్రీవవిభీషణు ల్గనిరి ♦ శ్రీ రఘురాముని ప్రాపెవందు సం

భావనఁ జేయ నట్టి హను ♦ మంతుఁ డనంతజయంబుఁ గూర్చుచుం
బావనమూర్తి పౌత్రుఁ గు ♦ మార మహీపతి సూర్యరాయనిన్.

సీ. ఎవ్వాని కావ్యంబు ♦ లెఱుఁగించుఁ దొలుదొల్త
రామకథాభివ ♦ ర్ణననిరూఢి
నేవానికవిత సం ♦ భావింపఁగా నొప్పుఁ
గౌరవాంచితకథా ♦ కథనపటిమ
నెవ్వాని కవనంబు ♦ లేర్పరింపఁగ నొప్పు
సంభావితకుమార ♦ సంభవమున
నెవని కవిత్వంబు ♦ వివరింపఁగా నొప్పుఁ
బద్మనాయకనుతి ♦ ప్రక్రమమున
నట్టి మహనీయులఁ దలంతు ♦ నస్మదీయ
కృతియుఁ దత్కృతులట్ల స ♦ త్కృతి వహింప
భక్తి వల్మీకభవ సత్య ♦ వత్యపత్య
కాళిదాస మయూర స ♦ త్కవుల మదిని. 9

చ. గురురుచిమూఁడుమూర్తులును ♦ గూడి త్రయీమయమూర్తిఁ దోఁచిన
ట్లరుదుగ మువ్వురుం గలసి ♦ యంచిత పంచమవేదభారత
స్ఫురణముఁ జూపినట్టి పరి ♦ శుద్ధుల నెన్నెద నన్నయార్య భా
స్వరమతి నెఱ్ఱప్రెగ్గడను ♦ జక్కఁగఁ దిక్కనసోమయాజినిన్.

మ. విలసన్మాత్రద్దవ కాంచనాంచలవిభా ♦ విస్ఫారచీనాంబరా
వళిఁ గర్పూరపుఁబలుక్ లుంచుగతిశుం ♦ భద్దివ్యమత్కావ్యమం
దలఘు శ్రీనిధి రావు సూర్యవిభు నా ♦ మాంకంబు సంధింప నె
ట్లలరుం గీటములట్లు దుర్మతులు రం ♦ ధ్రాన్వేషముం జేయఁగన్.

క. అని యిష్టదేవతావం
దన సుకవిజనాభినంద ♦ న కుకవివరివ
ర్జన కుమతి నిరాకృతి గుం
భనముం బొనరించి యొక్క ♦ వరకావ్యంబున్. 12

క. వచియించునప్పు డెల్లెడ
రుచియించునఁ బొడము రసముఁ ♦ గ్రోలినగతిఁ దా
లిచి యించుక కాకుండఁగ
రచియించుట కింపుఁ బెంపు ♦ రహి వహియింపన్. 13

ఉ. ఉరుతరభక్తి న్మైఁ దులసి ♦ యున్మణులు న్విరులుం బొరింబొరిన్
సరములు గూర్చి వేల్పులకొ ♦ సంగఁ బొసంగ నెసంగినట్లు సు
స్థిరముగసంస్కృతాంధ్రపర ♦ దేశ్యపదంబులఁగూర్చి కావ్యముల్
దొరలకొసంగిన న్మదిఁ గు ♦ తూహలమౌట నటుల్ ఘటించెదన్

గీ. బిందు శకటంబు లని వేఱె ♦ పేరుగాని
రేఫయుగళంబుఁ గూర్చిరి ♦ కృతులఁ గవులు
ఘనులు చెప్పినను భయంబుఁ ♦ గాకయున్న
సంకరంబందు రెండు ని ♦ ష్పత్తి లేదు. 15

గీ. ద్విత్వములయందొ దేశ్యాన్య ♦ దేశ్యములనొ
శకటమంచు వచించుట ♦ చనును గాని
కొన్ని యుభయంబు లంచును ♦ గొన్ని సంక
రంబులని చెప్ప టొప్పునే ♦ ప్రాజ్ఞులకును. 16

క. కావున రేఫద్వయికిం
గేవలతకు ననుమతించి ♦ కృతులం గూర్పం

గా వెరవగునని ఘెంచద
వావిరి దేశ్యాన్యదేశ్య ♦ పదములు పొలెన్. 17

క. కల్యఘముల నెల్లను వై
కల్యము గావింపఁ జాలు ♦ కల్యవిధుల సా
కల్యముగఁ దీర్చికొని యొక
కల్యస్థలిహితులఁ గూడి ♦ కల్యాణమతిన్. 18

క. కారణజన్ముఁడు ప్రాజ్య మ
హీరాజ్యపదార్హగుణ స ♦ మృద్ధుఁడు రామ
క్ష్మారాడ్వరసుకృత ఫలా
కారుఁడు మనవిభుఁడు పెంపుఁ ♦ గను నూఱేఁడుల్. 19

క. అనుకొని తచ్ఛుభవాసర
మున సముచితభంగి మిత్ర ♦ ములతో సాయం
తనమున సమయం బారసి
ననువుగ దర్బారు కరుగు ♦ నప్పుడు వరుసన్. 20

సీ. చుట్టువారియగడ్త ♦ గుట్టేని బలుకోట
దరి వెల్లబావుటా ♦ బురుజు దరిసి
గడియారముడివోని ♦ యడియాలములవీఁక
రవణించు సింగపు ♦ గవనిదాఁటి
పాదుశా బిరుదుశా ♦ బాసికే యిడినదో
శాశా హజారంబు ♦ చాయనేగి
మోసలనేనుంగు ♦ మొగసాలనిలువు టు
ప్పరిగెల నీడ చ ♦ ప్పరముఁజొచ్చి

తమ్ముఁ గాన్పించుకొనవచ్చి ♦ తలఁగనీని
సందడిగమేటి దొరలున్న ♦ సరస నరసి
నగరిముంగిటి పహరాల ♦ జగతి దండఁ
బిలువ నంపించుకొనియందు ♦ నిలిచియుండ. 21

సీ. నునుఁగుట్టుపట్టు మె ♦ త్తని మెత్తకోకిరీ
జగజంపుఁ బల్లంపు ♦ జిగిబిగింపు
టంగువాలుజగాది ♦ టంపుజల్తారు ము
ప్పిరిసుట్టు ధూము చా ♦ పెహ్వారంగు
పొన్నెలుంగులరికా ♦ బులు బలుతోరంపు
పెనున్నలమెడపట్టె ♦ యిదుటుచౌల
మొగముట్టుసొంపుఁ బెం ♦ పులకెంపుఁ గల్లెంబు
చౌకట్రపుఁ జికట్రని ♦ సొగవాగె
చురుకు నిడువాలుతరటు కు ♦ చ్చుల బెడంగు
చికిలిగరులతురాయర ♦ బ్బిహుమాయి
సౌరుమీఱంగఁ గై చేసి ♦ సాదులిర్వు
రచ్చటికిఁ దెచ్చి రేలిక ♦ యాజ్ఞవడసి. 22

క. అంతట నంతిపురంబున
నెంతయు సంతసముగదుర ♦ నింతులు కుతుకా
క్రాంతములగు స్వాం ♦ తములను
వింతగఁ గైచేసి యనుప ♦ విభునందనుఁడున్. 23

సీ. రతనంబులకుళాయి ♦ జతనంబుగ జరీ బు
టా చేరుమాలుదా ♦ డాగదించి

వెలిడాలుగలమేటి ♦ వలిపంపు జోడంగి
లలిమేనఁ బూసిన ♦ ట్టలవరించి
యపరంజిపూమినుకు ♦ టాకుపచ్చషరాయి
యనువొంద గుత్తమా ♦ నట్టుతొడిగి
యొఱపైన యొరపైని ♦ మెఱపూన నిడుదవా
లొడికపు ఖండువా ♦ నడుమఁ గట్టు
చుట్టి పులితోలు పాపోసు ♦ జోడుమెట్టి
పచ్చికస్తురినామంబు ♦ పరిమళములు
పచ్చకప్పురపుఁదములపు ♦ వాసనలును
నఱవిరిసరాలవలపుల ♦ నలమికొనఁగ. 24

క. కరికలభసులభగతి భా
స్వరుఁడై చూపఱకుఁ గనుల ♦ పండువుగాఁ గం
బరఁగందురగంబున్నెడ
కరుదెంచె విలాసభాసి ♦ హాసాననుఁడై. 25

మ. కెలనన్ నిల్చిన భూసురప్రతతికిం ♦ గేల్మోడ్చి వారిచ్చు స
త్ఫలపుష్పాక్షత లర్థిమై యవితథా ♦ ర్థప్రాభవాశీర్వచః
కలనోల్లాసము మున్నుగాఁ గొని చెలం ♦ గన్ వాహనారోహణో
త్కలికన్ డెందమునందుఁ గ్రందుకొనఁగం ♦ ఖాణంబునుం డాయుచోన్.

మ. సరదారుల్ వరదారుణద్యుతిసమం ♦ చన్మూర్తులై దక్కిణీ
తరహాపాగలు బుగ్గమీసములు ని ♦ ద్దంపున్షరాయీలు నం
గరఖాలున్నడికట్లుచెంగదిరపుఁజు ♦ క్కల్ చొక్కపుండాలుడాల్
తరవారుల్ మెఱయం జొహారులిడి శ ♦ స్తస్వస్తికంబుల్దగన్.

గీ. అగలు బగలునఁ బాయులై ♦ యదబుతోడ
నిలువఁ జెలువంపు నడసొంపు ♦ నీటుమీఱఁ
దేజివలగొని కేలను ♦ త్తేజితారి
యతఁడు మందంబుగాఁ గంద ♦ మప్పళించి. 28

క. సుడులతెఱంగులు చొక్కపు
నడలబెడంగులును జాతి ♦ నాడెంబులు నొ
ప్పెడు చిన్నెలు ప్రాయమునుం
గడుఁగొని లెక్కించి యొక్క ♦ గమకించుటయున్. 29

చ. కడువడిఁ జేరి డావలిరి ♦ కాబొకసాది కుదించిపట్ట నే
ర్పడరఁగ శాపత్రిశస్తమగు ♦ హస్తముఁ బల్లముఁ జేర్చి యావలం
దడయక యంకవన్నెమును ♦ దక్షిణపాదముఁ జొన్పి చంగునం
దొడరు జవంబుతో దుమికి ♦ తోడనె వీడని ప్రౌఢిమంబుతోన్.

క. కైజామొరగ వాగెలు
కైజాఱకయుండఁ గుదియఁ ♦ గాఁబట్టి మహా
రాజాత్మజుండు తనరుచి
రాజానేయంబు నడువ ♦ నల్లనఁ బనుపన్. 31

చ. తలఁగు తొలంగు మోసరిలు ♦ దవ్వులకేగుము పాయుమంచుఁ బా
యలుగనదల్చి చూపఱుల ♦ నాఁపుచు వేత్రధరుల్ బరాబరుల్
సలుపఁగఁ జోపుదారులు హ ♦ సాదు పరాకని హెచ్చరింప వం
దులుసుకవీంద్రనిర్మిత కృ ♦ తుల్ పఠియించుచు వెంటనంటిరాన్.

చ. వెలువడి దేవుడీకెదుటి ♦ వీధి సమేధిత వల్గు వల్గనం
బులు బలుధావనస్ఫురణ ♦ ముల్మహితప్లుతవిభ్రమంబు లిం

పాలయఁగ ధారితంబులు జ ♦ వోచితరేచిత రీతు లించుకే
నలయక చిత్రచిత్రగతి ♦ నందఱు నం దరుదందఁ జూపుచున్.

సీ. మదికన్నమున్న గ ♦ మ్యముఁజేరు టెఱిఁగించు
నామెఱుఁగారు హు ♦ డాముతీరు
మహి యంతలోనఁ ద్రి ♦ మ్మరి క్రమ్మఱుటఁ దెల్పు
నాఁబొల్పెసంగు కా ♦ వాబెడంగు
నడఁ దనతోఁ బండె ♦ మిడఁ జీరుఁబ్రొద్దు తే
జీనాఁబొసంగు ఘా ♦ జీహొరంగు
సగరుత్క్రమగు నాఁటి ♦ యెగురుటఁజూపున
నంగఁ జెలంగుతు ♦ లంగురంగు
పాటమాత్రంబె గంధర్వ ♦ కోటికొదవె
నటనమును గాంచితే నందు ♦ నాఁగఁ బొందు
గదుర నింపులు నింపు బ ♦ ల్లిదముసొంపు
వెలయగతి భేదములఁ జూపె ♦ విభుహయంబు. 34

వ. మఱియు సిరియురంబునందొరయు దొరకొమరుదొర నమరు తన విలాసకలాసముదయంబు జనమానసముదయనంబుగ నయనంబుల కుల్లాసంబు వల్లవింపఁజొనుప ననుపమంబగుచెన్నున నచ్చిన్న వజీరుండు చెలువారు తన వారువంబు బహువారంబు పేరెంబులు మీఱం బాఱించి యంతవారించి కతిపయపరివారంబుతో వందిమాగధవారంబు కైవారంబులుసేయ నవక్రవిక్రమారభటీ పటీయస్తములగు భటసత్తము లుత్తమంబుగ హేతిదీధితిస్తోమంబుల మెఱుంగులగు రంగులు కుఱంగటం దుఱంగలింపనిభృతనిపుణతా నిబిడనిర్వికార నిర్నిద్రనిశ్శబ్దనియమంబుగా నిరుకెలంకుల నర్గమించ శుద్ధాంతనిశాంతప్రాంతదంతుర దంతస్తంభ సంభాసమానాసమానాతిమానకాయమానాంతరంబునఁ దురంగావతరణం బొనర్చి తనర్చిన సముచితాచారపరిజ్ఞానంబు తేటపడ నభ్యస్యమానాయుధసాధనవ్యాయామవ్యాపార కించిత్కర్కశంబగు పాణితలంబున నీషదున్నమితవదాగ్రుండై సైంధవస్కంధప్రదేశం బల్లనల్లన నప్పళించి నిజమాతృజనదర్శనోన్ముఖుండై యుండఁ దదాత్వసమాసన్నలగు సూడిగంపు టన్నులమిన్నలు పున్నమవెన్నెలజేని కన్నఁ జెన్నలరు మోముల గోముల బడయంగోరి తారను జ్యోతిర్వహననియమంబున నోములొనర్చుగతిఁ బేర్చు నిగనిగ నెగడు మగరాలపళ్లెరంబులం గపురంపు దీపకళికలం దనహుమాయితోడంగూడ నివాళించి పంచవర్ణాక్షతసంకుల కుంకుమాంబువులు దిగదుడిచి యిరుకెలంకుల వైవ వైవస్వతమను ప్రతిమను మనుజుల మనుపుమను పురోహితహితాశీర్వాదనాదంబులకు మున్నభివాదంబు లొనర్చి యంతఃపుర సౌధాంతరంబున కరిగిన. 35

మ. ఇట మేముం బటుహేమకుడ్యఘటితా ♦ నేకక్షమానాయకో
ద్భట చిత్రప్రతిమాపటంబు వలభి ♦ ప్రాలంబమానామల
స్ఫటికోచ్చావచదీపపాత్ర మభిత ♦ స్సమ్యక్సమాస్తీర్ణ వి
స్ఫుటచిత్రావృత రత్నకంబళము నా ♦ శుంభచ్చతుశ్శాలలోన్.

వ. ఉండం గొంతవడికి. 37

సీ. గురుతర రేచర్ల ♦ గోత్రప్రథితకీర్తి
రావువంశాబ్ధి రా ♦ కావిధుండు
మహితాత్మ మంగయాం ♦ బావధూ రామరా
డగ్ర్యగణ్య పు ♦ త్రైకఫలము

నిజసమాశ్రితమహా ♦ ద్విజసమాజకగృహం
గణకల్పితానల్ప ♦ కల్పకంబు
ప్రాజ్యసామ్రాజ్య వై ♦ భవసమున్నతిశంసి
లసమానమహనీయ ♦ లాంఛనుండు
ధ్రువ పరీక్షిన్మహారాజ ♦ తులితలలిత
వర్ధమానగుణావళీ ♦ భవ్యశుభుఁడు
బాలభాస్కరసన్నిభ ♦ ప్రభుఁడు శ్రీకు
మారమహీపతి సూర్యరా ♦ ణ్మనుజవిభుఁడు. 38

వ. ఏతెంచి. 39

సీ. సరసనాటకకావ్య ♦ చంపూప్రబంధకృ
యోద్దండ కవికాండ ♦ మొక్కదండ
మానాభిజాత్య స ♦ న్మానాత్మసమబాంధ
వోదార హితవాగ ♦ మొక్కయోర
మంజుగానవిధాన ♦ మాధురీసాధురీ
త్యురుగాయకనికాయ ♦ మొక్కచాయ
భయదాహి పరిణాహి ♦ బాహాగ్రజాగ్రదా
యుధఘూటభటకూట ♦ మొక్కచోట
స్వస్వసముచిత మర్యాద ♦ సన్నివిష్ట
మగుచుఁ దత్తద్విశిష్ట వి ♦ ద్యావినోద
సంగతిచెలంగ శృంగార ♦ భంగి నిలువఁ
జెలువు బలువైనరీవిచేఁ ♦ గొలువు దీర్చి. 40

సీ. పరిపూర్ణతరసుధా ♦ కరసుధాకరకళా
ముఖవిలాసము సిరు ♦ ల్పొదలఁజేయ

సురసాల ఫలసార ♦ సురసాలరసతుల్య
వాచారచనతేనె ♦ వానగురియ
సితపత్రపత్ర ♦ సుపాత్ర నేత్రాంత
వీక్షణంబులు గృప ♦ వెల్లిగొలుపఁ
గలశాంబునిధిగర్భ ♦ తలనిర్భరోర్మికా
నిర్మలస్మితను నె ♦ న్నెలలుగాయ
రాజసము లక్క శృంగార ♦ రసము చిలక
నిరుపమానందకందళో ♦ న్నిద్రహృదయ
మమర నమరాధిపతి వైభ ♦ వము దలిర్ప
నిష్టసల్లాపలీలచే ♦ నెసఁగుచుండ. 41

మ. సరసాటోపకళానురూపకవితా ♦ సంగీతసాహిత్య భా
స్వరసల్లాపము కాలయాపనమొ ♦ నర్పం గోష్ఠిఁ గావించుచో
స్థిరకీర్తిస్థితిహేతువెద్దియని యా ♦ సీనుల్ ప్రశంసించినన్
జిరునవ్వాననచంద్రువెన్నెలయనం ♦ జెన్నొందనన్నందులోన్.

మ. హితు శ్రీరామకృపాకటాక్షజనితా ♦ నేకావధానాంధ్ర సం
స్కృతభాషాశతలేఖినీకవన ని ♦ ర్ణేతృత్వముఖ్యక్రియా
ప్రతిభుం దేవులపల్లివంశభవు సు ♦ బ్బారాయసూరిం బ్రస
న్నత వీక్షించి వచించె నిప్పగిదిఁ బూ ♦ ర్ణప్రీతి సంధిల్లఁగన్.

క. హృద్యతర సప్తసంతా
నోద్యమములయందు నెందు ♦ నొందును జిరభా
స్వద్యశము నరుఁడు దానిం
బ్ర్యుద్యోతితఫలితిఁ దెల్ప ♦ వలె మీరనినన్. 44

మ. వసునిక్షేప సురాలయక్షితిసుప ♦ ర్వస్థాపనారామకూ
పసరష్టకమొఁ కానొకప్పుడు సమా ♦ ప్తంబైననా తారకేం
దుసహస్రాంశువుగా యశంబు గృతినుం ♦ డుం ధాత్రిసాభోగభో
గసుఖశ్రీవిభవంబులుం గలిగెడుం ♦ గాయంచు నేఁ జల్కినన్.

క. కృతిఁ గైకొనవలెనను స
న్మతి మనమునఁ బొడమ సరస ♦ మాధుర్యయుత
స్మితపూర్వక నుతిధూర్వహ
హితభాషణభూషణముగ ♦ నిట్లని పలికెన్. 46

సీ. విఖ్యాతనాటక ♦ వ్యాఖ్యానవిరచనా
గరిమంబు వైదికా ♦ గ్రణులదండ్రు
శృంగారసారసం ♦ స్కృతభాణనిర్మాణ
యమకంబు వైష్ణవో ♦ త్తములదండ్రు
ప్రథితాంధ్రభాషాప్ర ♦ బంధ బంధురకవి
త్వప్రౌఢిమ నియోగి ♦ వరులదండ్రు
చాటుధారాపద్య ♦ సంధానవిజ్ఞాన
పటిమంబు మాగధ ♦ వరులదండ్రు
గాని యిన్నివిధంబులఁ ♦ గవితఁగూర్చ
నేరుపరి నేర్పరించుచో ♦ మీరలొక్క
రరయ వరయత్నమునఁ జేర ♦ రొరులు మాకుఁ
బ్రాజ్యరాజ్యంబులోపాటి ♦ వారలగుట. 47

సీ. ఒకచోట వికచాబ్జ ♦ మకరందలహరికా
మాధుర్యరసపుష్టి ♦ మహిమ దనర

నొకవంక నకలంక ♦ సుకుమారపదశుంభ
దనవద్యవైశద్య ♦ మొనరుచుండ
నొకతావున సమర్థ ♦ సుకరార్థగుంభనో
జ్జృంభణప్రౌఢిమం ♦ బేపుమీఱ
నొకక్రేవ నురుభావ ♦ నికరావబోధకా
గణ్యనైపుణ్య మా ♦ ర్గము సెలంగ
లలితకవితాచమత్కార ♦ లసదనల్ప
కల్పనాకల్పచాతురి ♦ గానుపింప
నొక్క సరసప్రబంధంబుఁ ♦ జొక్కమైన
ఫణితిఁగావింప భావింప ♦ వలెనటంచు. 48

గీ. లోకమున లోకులెల్ల సు ♦ శ్లోకఫణితిఁ
బూర్వసుశ్లోక కల్యాణ ♦ ములను గృతులు
కృతులు గావించి యొసఁగ స ♦ త్కృతులొనర్తు
రదియు సంపత్కరంబె యా ♦ నంతకంటె. 49

క. జననీజనక కథాశ్రుతి
యనఘంబని తోఁచుఁ గాన ♦ నస్మజ్జననీ
జనకుల వైవాహికకథ
వినవలతుం దెలుపు మార్య ♦ విశ్రుతచర్యా. 50

చ. అన విని తొల్లి యొక్కసమ ♦ యంబున నే వినయంబుతోడ మ
జ్జనకునిపజ్జ సజ్జనక ♦ థాశ్రవణం బొనరించుపట్లఁ బా
వనుఁడగు నస్మదీయ నర ♦ పాలుని పెండిలి బొప్పుఁ జెప్పఁడే
యన వినుపించె నెప్పగిది ♦ నప్పగిదిన్ వినుపింతు నంతయున్.

గీ. అనినఁ గౌతూహలం బాత్మఁ • బెనఁగొనంగ
నంగజగురూపచార స • క్తాంతరంగ
రంగదురుతరకారుణ్య • రసము భాతి
భాతి విశదస్మితద్యుతు • ల్పరఁగ నన్ను. 52

మ. వరధాటీచరఘోటికావటల భా • స్వత్స్వర్ణశాటీసము
త్కరపేటీ ధనకోటికా లసదలం • కారప్రసూనావళీ
సరపాటీర రసాంచితైణమదచ • ర్చాపూర్వకానేకస
త్కరణశ్రీపరిపాటి వీడ్కొలుప ను • త్సాహంబు వాటిల్లఁ గన్.

మ. ఇల మర్త్యాంకకృతిన్ రచింపఁదగదం • చెట్లెంతు వాల్మీకి ము
ఖ్యులు నా శ్రీహరినైన మానవుఁడుగా • నుండంగఁ గాదే నుతిం
చి లసద్గౌరవులైరి మత్కృతిపుఁడౌ • శ్రీసూర్యరాడ్భూపమం
డలవర్యుండును దేవతావరజ జ • న్మశ్రీయొధుంచున్ మదిన్.

క. ధన మొసఁగినఁ జను వొసఁగరు
చను వొసఁగిన మన మొసంగఁ • జాలరు మనసి
చ్చిన గారవింప రితరులు
గన నిన్నియు నొసఁగుచుండెఁ • గద యితఁ డనుచున్. 55

షష్ఠ్యంతములు

క. ఏవంవిధ శుభలాంఛన
భావంగమ నిత్యసత్య • వర్తనలీలా
భావుక రావుకులాఖ్య ధు
నీవరచంద్రునకు శౌర్య • నిస్తంద్రునకున్. 56

క. రేచర్లగోత్రభవ గో
త్రాచక్రప్రభవ పూర్వ • రాజలలామ
శ్రీచరిత రామరాయనృ
పాచరిత తపఃఫలాయి • తాభ్యుదయునకున్. 57

క. భాసుర వెల్లంకికులో
ద్భాసి జగన్నాథరాయ • పార్థివసంతా
నాసమవైభవ మంగాం
బా సాధ్వీగర్భశుక్తి • మౌక్తికమణికిన్. 58

క. అనుపమతర గురుభృగునం
దనమను చాణక్యముఖ్య • నయపద్ధతి ఖే
లనవర్తిష్ణునకు జనా
వనవిష్ణునకును శతాబ్ద • వర్ధిష్ణునకున్. 59

క. కమనీయ పద్మనాయక
సముదయసంభావితాభి • జాత్యాదిగుణో
త్తమ రావు వేంకటకుమా
రమహీపతి సూర్యరాయ • రాజేంద్రునకున్. 60

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనరింపంబూనికొనిన రామ
రాయవిలాసం బను ప్రబంధమునకు మజ్జనకుండగు వేంకటకృష్ణ
శాస్త్రివరేణ్యోక్తక్రమంబగు కథోపక్రమం బెట్టులనిన. 61

శా. శ్రీమించున్భువిఁ బీఠికాపురము ల • క్ష్మీపాదమంజీర శిం
జామంజుస్వన విభ్రమ భ్రమకరా • సంఖ్యార్థ సంఖ్యానము

ద్రామందోదిత ఘూర్ణగర్భ రవస ♦ మ్యకూ్సచి త్రైశ్వర్య యు
క్స్నమంతామితదివ్యభవ్యభవనా ♦ శ్రాంతప్రభాక్రాంతమై. 60

క. ఆనగరి సౌధయూథము
లానగరిపు నగరిదెంత ♦ యనిన గురుచిరం
బైన గురుత్వమున సుధా
శ్రీనగురుచి కలిమిఁ గ్రిందు ♦ సేయుచు నెపుడున్. 61

సీ. ఎలమిచే శ్రీకుక్కు ♦ టేశ్వర శ్రీకుంతి
మాధవస్వాములే ♦ మరనిచోటు
హితమూని రాజరా ♦ జేశ్వరీ పురుహూతి
కాశక్తు లభివృద్ధి ♦ గలుపుతావు
గడఁగి యేలామహా ♦ కల్లోలినిసతంబు
నెసఁగి చుట్టును బ్రవ ♦ హించునెలవు
ప్రతిన వట్టినరీతిఁ ♦ బాదగయాక్షేత్ర
మోపి పిత్రాణము ♦ ల్బాపుమనికి
మఱియునెల్లెడ నాల్గు సీ ♦ మలకు నడుమఁ
దరిసి మున్నూఱు నఱువది ♦ దైవతములు
గృపను రాజేంద్రునకు జయం ♦ బిచ్చుచక్కి
విభవ శుభవృద్ధి కరము శ్రీ ♦ పీఠపురము. 62

శా. ఆకైలాసకు భృద్విహారకలనా ♦ వ్యాసంగ రంగిత్వమున్
శ్రీకాశీపుర వాసలాలసమతి ♦ స్థేమత్వమున్ భూమమై
యేకీభావమునొందఁ గుక్కుటఖగా ♦ ధీశాకృతింబూని గౌ
రీకాంతుండు వసించు పీఠపురి వ ♦ ర్ణించంగ సామాన్యమే. 33

శా. ఖ్యాతశ్రీఁద్రిజగత్ప్రభూత మహిమం ♦ బౌ కుక్కుటేశాకృతి
జ్యోతిర్లింగము చుట్టుఁ బావనముగ ♦ వ్యాతిక్షమా భాగమా
పాతాళంబుగ నంచునంచితమతిం ♦ బ్రాజ్ఞుల్ ప్రశంసింతురా
పూతక్షేత్రము పీఠికానగర మొ ♦ ప్పుం యామ్యాదికాక్కుటశ్రీన్మై. 34

సీ. దుర్భిక్ష హర్యక్ష ♦ దుర్వార శరభంబు
వైరివారిదవార ♦ మారుతంబు
నాపదంధతమసా ♦ హరణ ప్రభాతంబు
పాపమత్తేభేంద్ర ♦ పాకలంబు
విజ్ఞాన చంద్రికా ♦ విలసనేందూదయం
బైశ్వర్యవనవసం ♦ తాగమంబు
ఘనపుణ్య సస్యరా ♦ శ్యనుకూల వర్షంబు
ముక్తి కన్యోద్వాహ ♦ ముఖ్యలగ్న
మచటి కరుదెంచు జనులక ♦ యత్నసిద్ధ
ఫలము శ్రీకుంతిమాధవ ♦ స్వామి దివ్య
మందర విమానదేదీప్య ♦ మానవిపుల
ధామ ధామసుదర్శన ♦ దర్శనంబు. 65

మ. శ్రవణానందముగాఁ దగున్మధురిమ ♦ ప్రాగ్భారధారాళసం
స్రవణామందమరందబిందులహరీ ♦ సందోహ సంక్రీడన
ప్రవణాళి ప్రవరాళి గానఫణితు ♦ ల్ప్రచ్ఛాయశీతాతతా
మ్రవణాళిందములందుఁ గ్రిందుకొనిస ♦ మ్యగ్రీతినేలాతటిన్. 66

మ. ఉపశల్యంబుల నెల్లెడం దనరుఁ గు ♦ ల్యాఘూఘ సంవర్థితా
నుపమానేక్షువణద్విరేఫలలితా ♦ నూనప్రసూనప్రతా

నపరీతోపవనంబులంగ జూఁడు గి ♦ నక్రంగాము కాళీజయా
ర్థపరుండై ఘటియించు నక్షయధను ♦ ర్జ్యాబాణగేహంబులై. 67

మ. సౌలపాగంధవహార్భకంబులు చరిం ♦ చున్ సంజలన్వీటి వీ
థుల శ్రీమాధవదేవు దేవళపుఁ బూఁ ♦ దోఁటం గుబాళించు పూ
వులయుంబుష్కరిణీనలంబులయుఁ దా ♦ వుల్ పూని యప్పుష్పలా
వులవెంటం భృతికేగు నైవధికులుం ♦ బోలెంగడున్మందమై. 68

క. ఇహమిడనేలానదియై
బహుళంబగు పరమిడంగ ♦ భాగీరథియై
మహిమహితమహిమ చేఁదగు
నహహా! మందాకినీ మ ♦ హానదియెరహిన్. 69

సీ. ఛందోనురూపతఁ ♦ జర్చింపఁగానేల
యరయ నందఱు విప్ర ♦ వరులనంగ
వచన ప్రగల్భతా ♦ రచనఁ దెల్పఁగ నేల
కనఁగ నందఱు ద్విజా ♦ గ్రణులనంగ
యాగక్రియోద్యోగ ♦ యోగ మెంచఁగ నేల
తెలియనందఱు బుధా ♦ ధిపులనంగ
జ్యోతిర్విభూతి వి ♦ ఖ్యాతి నెన్నఁగ నేల
తలపనందఱు బాడ ♦ బులెయనంగఁ
గానిచోనెట్లు వినతాధి ♦ కప్రహర్ష
ణంబనంతసమాఖ్యావి ♦ డంబనంబు
ననిశసన్మార్గ వర్తనం ♦ బతి శుచిత్వ
మునఁగఁదనరుదురెల్ల బ్రా ♦ హ్మణులువీట. 70

మ. విలసత్స్వర్ణకళాప్రతాపయుతము ♦ ల్వ్యశ్వోల్లసల్లక్షణో
జ్జ్వలరేఖాకరరాజమానములు స ♦ చ్ఛత్రావనప్రక్రియా
కలితస్వాంతసమంచితంబులయి వీఁ ♦ కన్రాజమార్తాండమం
డలముల్నిండుగనప్పురోత్తమమున ♦ న్రాజిల్లు రేయుంబగల్. 71

సీ. ఏచాయఁ జూచిన ♦ శ్రీచారురుచిరము
క్తాచాకచక్యప్ర ♦ భాచయంబు
లేవైపు దిలకింప ♦ భాస్వైక రమణీయ
భాస్వైణ లాంఛన ♦ గ్రావసితము
లేమేరఁ గనుఁగొన్న ♦ గోమేధికాశ్మక
స్తోమేధితోద్దామ ♦ ధామయుతము
లేలోన వీక్షింప ♦ నీలోపలద్యుతి
జాలోదితాతిత ♦ మోలలితము
లౌచుఁ గనుపట్టు విడిమట్టు ♦ లలరగట్టు
విలుతు చెలిపెంపు తమసొంపు ♦ గలగడింపుఁ
దనమునకు సాటిఁ గనదేటిఁ ♦ కనుచుమాటి
కినినగును వాటపుఁ గిరాట ♦ జనమువీట. 72

గీ. తతసమృద్ధిశాలి ♦ తాస్ఫూర్తిచేఁగాంచు
భూరిశూద్రరీతిఁ ♦ బొలుపుమించి
తతసమృద్ధిశాలి ♦ తాస్ఫూర్తిచేనొప్పు
భూరిశూద్రరీతి ♦ పౌసఁగువీట 73

గీ. పురజయాంబుధిమథనావ ♦ సరములందుఁ
దమ్ముఁదాల్చిన వారిక్రి ♦ తమ్మెఱింగి

మఱల భరియించు నలమేరు • మందరములు
నాఁగ శివ కేశవుల స్కంద • నమ్ములలరు. 74

శా. ఏకాంగంబగుమాకుఁ జక్రము తదీ • యైకాభిధామాత్రిన
స్తోకఖ్యాతి సుదర్శనంబురుసమి • ద్భ్యాయస్సనుద్యజ్జయో
ద్రేకంబౌనఁట తాదృశాంగశతవృ • ద్ధింగాంచు నస్మజ్జయ
శ్రీకిన్ మేరగలాదెయంచుఁ బురివ • ర్తించున్ శతాంగచ్ఛటల్. 75

ఉ. కొండలు తత్పురింగరుల • కున్ సరివచ్చునె వానికంతగా
నుండిననుండుగండములు • నుండినఁ బాదములుండుఁ గాకిటు
ల్నిండగు దానహస్తములు • లేవుగదాయవి భూమిభృత్తులే
పొండివిసార్వభౌమకుల • భూషణముల్ పరికించిచూడఁగన్. 76

క. సతతము తన్నగరంబున
నతులితగతిచాతురంతి • కాదితురంగ
ప్రతతు లలరారు జనన
మ్మృత కంఠాభరణరోచ • మానములగుచున్. 77

చ. పిడుగుల తునకలన్నగరి • వీరభటచ్ఛట లస్త్రకానిచో
బెడిదముగానిజేంద్రశర • వృష్టికిమున్నగశత్రుగోత్రముల్
పొడిపొడిగాఁగ దున్వడిగు • భుల్లుభులంచును గర్జితధ్వనుల్
గడలుకొనం బయింబడిజ • గద్భయదార్భటినేపుఁ జూపునే. 78

మ. నగరింగల్గు శిరోగృహంబులకు స్వ • ర్ణశ్రీపటిష్ఠంబులై
తగుటంగాదు స్వజాలమార్గముల నం • తఃప్రాప్తుఁ డైనట్టిశీ
తగభస్తిన్ గ్రహియింపఁగాఁదలపులం • దత్త్రిత్రికాబాలిక
ల్బిగియించంగ సతండునిల్వనిలఁబ • ర్వెంజంద్రశాలాభిధల్. 79

సీ. ప్రాకారములుసుదీ • ప్రాకారములుబహి
ర్గోపురంబులతీత • గోపురములు
కాసారములు సూర్మి • కాసారములుసౌధ
జాలకంబులు రత్న - జాలకములు
చతురంగములుమహో • చ్చతురంగములురాణ్ణి
కేతనంబులు బద్ధ • కేతనంబు
లారామములు సత్ఫ • లారామములుతత్స
భాజనములు ధర్మ • భాజనములు
జగతినలసప్తనగరరా • జగతిమిగుల
నెన్నిపురులొప్పనన్నిటి • నెన్నితనరు
భావనాతీత దివ్యప్ర • భావనాళి
కాపురంబుజయేందిర • కాఁపురంబు.

ఉ. ఆనగరావతంసము స • మగ్రభుజోగ్రతరప్రతాపవై
శ్వానరకీలజాలశల • భాయితశాత్రవుఁ డాశ్రితేష్ట సం
ధానచణుండు రావుకుల • నాథుఁడు సూర్యనృపాలుఁ డేలు ము
న్నీనవఖండమండిత మ • హీతలముం బృథుచక్రవర్తినాన్. 81

చ. చదువులఁ బ్రోడ, సాములను • జాణ, గానంబులసుప్రసిద్ధుఁ డ
భ్యుదయములందనుద్ధతుఁడు • యుక్తవచస్స్ఫురణంబునందు బ
ల్లిదుఁడు స్వకార్యసిద్ధినవ • లేపవిహీనుఁడు దీనకోటిపై
సదయుఁడు రావుసూర్యనృప • సత్తముజోడగు ఱేఁడులేఁడిలన్. 82

సీ. ప్రజలఁగన్నను గన్న • ప్రజలకన్నను మిన్న
గాఁగావఁగాఁ జూచు • కారుణికుఁడు

వసుమతి నేర్పుమై • వసుమతియగునట్లు
పరిపాలనమొనర్చు • పార్థివుండు
బంధులఁ బ్రేమాను • బంధులఁగావించి
మన్ననఁబచరించు • మానఘనుఁడు
భట్టసమూహము సము • ద్భటసముత్సాహమై
తనరఁబోషించు ప్ర • తాపశాలి
కలఁడె యీదృశసాద్గుణ్య • గణ్యుఁడైన
నృపశిఖామణియంచు వ • ర్ణింపనెసఁగి
రావు వేంకటనీలాద్రి • రాయవిభుని
సూర్యరాయేంద్రుఁడలరె ని • స్తులనిరూఢి. 83

క. నిండిన చెఱువులు మెండుగఁ
బండిన పైరులును బుష్ప • ఫలభరితములై
యుండిన తోఁటలునై సన
యుండిల నతఁడేలు రాష్ట్ర • మొప్పగు నెపుడున్. 84

సీ. నెలనెలమూఁడు వా • నలుగ వర్షించును
వలసినంతగ వారి • వాహచయము
కడుసమృద్ధముగ నె • ప్పుడుఁ బాఁడిమొదవులు
విసువుఁ జూపకపాలు • విదుకనిచ్చు
నుర్వీతలంబెల్ల • నుర్వరాసంజ్ఞచే
సర్వకాలముశోభ • పర్వియుండుఁ
బౌరజానపదాది • పూరుషవ్రాతంబు
నన్యోన్యమైత్రిచే • నలరియుండు
నఖిలదేశంబు నిత్యక • ల్యాణమగుచుఁ
బచ్చతోరణముగను జూ • పట్టుచుండు

రావు కులమణి శ్రీసూర్య • రాయవిభుఁడు
పాడిమీఱంగఁ బ్రజలఁ గా • పాడునపుడు. 85

గీ. కొలుచు ప్రజలకుఁ దగినంత • కొలుచుఁగూర్చి
కొట్టడంబులఁ బెక్కేళ్ళ • కును సమాప్తి
నొందకుండంగ నిల్వఁగా • నునుచు నతని
దేశమున క్షామమొదవునే • లేశమైన. 86

క. ఋణముల శతాంశవృద్ధిగ
వణిజులకుఁ గృషీవలులకుఁ • బ్రజలకు నిడి రా
ణ్మణియతఁడు ప్రోవఁగా బహు
గుణముగ సంపదలు ధాత్రిఁ • గొమరుతలిచ్చున్. 87

ఉ. ఆఁడఁడు ప్రల్లదంబులనొ • కప్పుడు నెవ్వరినైనఁ గూళలం
గూడఁడు కర్జమందయినఁ • గోవిదకూటముతోడి కూటమిన్
వీడఁడు సర్వకాలమును • వేఁడిన యర్థమొసంగికాని పోఁ
జూడఁడు దీనమానవుల • సూర్యనృపాలుఁడు రాజమాత్రుఁడే. 88

శా. చాతుర్వర్ణ్యము స్వస్వధర్మనిరతే • చ్ఛన్ మించఁగా నంగనల్
పాతివ్రత్యమునం బ్రవర్తిలఁగ దే • వబ్రాహ్మణాచార్య సే
వాతాత్పర్యమునం బ్రజల్మెలఁగ భూ • పశ్రేష్ఠుఁడాతండు వి
ఖ్యాతిం భూతలమేలె ధర్మము నెలం • గన్నాల్గు పాదంబులన్. 89

గీ. తల్లిభావయాంబ • తమ్ముఁడు శ్రీకుమా
ర మహీపతి సమాఖ్య • రాజమౌళి
యకట సదయహృదయ • యైన లక్ష్మివెంక
యాంబ హితముఁ జూప • నతఁడెసంగె. 90

శా. ఆగోత్రేంద్రుఁడు చింతపట్లకులజుం ♦ డైధాత్రి విఖ్యాతుఁడౌ
శ్రీగంగాధర రామరాయ విభువు ♦ త్రిందేవిగాఁ గైకొనెన్
శ్రీగాంభీర్యధృతిక్షమావినయ సౌ ♦ శీల్యాదిశుంభద్గుణ
శ్రీగేయన్వర వర్ణినీమణిని ల ♦ క్ష్మీవెంకయాంబాసతిన్. 91

చ. చెలువుఁడు దైవతంబనుచు ♦ సేవకులాత్మజులంచు నత్తమా
మలు గిరిజేశులంచు విభు ♦ మంత్రులు నాప్తులు నెన్న నన్నద
మ్ములనుచు నెమ్మిమీఱ సమ ♦ బుద్ధిని జూచుచుఁ బ్రోచు నవ్వధూ
తిలకము సాటిబోఁటి కల ♦ దే యిలదేశములందు నెందులన్. 92

సీ. రాచకర్జములనా ♦ లోచించు పట్టునఁ
బ్రతిభమైనీతి మ ♦ ర్మములఁ దెలుపు
సకలోపచారము ♦ ల్సవరించునప్పుడు
నడఁకువతోఁ దానె ♦ యలవరించుఁ
దఱివేచి యేప్రొద్దుఁ ♦ దరిసిల్చియోరెంబు
లింపుగాఁ దానె భు ♦ జింపఁ జేయు
నొండొక్క వేళల ♦ న్యూనాధికతఁ జూపఁ
దన్నుఁ గాదనుచుక్షాం ♦ తత వహించు
లలిత సౌందర్యవిభ్రమం ♦ బులను నెఱపు
నెల్ల సౌఖ్యంబులను దని ♦ యింపఁ జేయు
ధరణిపద్విధకులవధూ ♦ ధర్మములకుఁ
బుట్టినిల్లయి యవ్విభు ♦ పట్టమహిషి. 93

క. ఆపట్టమహిషియందా
భూపతిగనె సుతచతుష్క ♦ మును సుతవెనుకన్

స్త్రీపురుషాపత్యద్వయి
రూపమహాభాగ్యభోగ ♦ రూఢిదలిర్పన్. 94

సీ. అందగ్రసుతుఁడు స ♦ మగ్రతేజశ్శాలి
నీలాద్రిరాయ భూ ♦ పాలమౌళి
రెండవసుతవరే ♦ ణ్యుండు గంగాధర
రామరాయక్షమా ♦ రమణమణియు
నాతని పిదపను ♦ ద్యత్కీర్తి విస్ఫూర్తి
వేంకటరాయ ప్ర ♦ ధ్వీవరుండు,
నతనివెనక సుశౌర్యుఁ ♦ డగు సూర్యనారాయ
ణప్రకాశావనీ ♦ నాయకుండు
నందఱకుఁ బెద్ద శ్రీభావ ♦ యాంబికయును
సాటిగనరాని ముద్దుము ♦ చ్చటలఁ జూప
నమ్మహారాజ దంపతు ♦ లెమ్మెమీఱ
ధరణి విలసిల్లి రానంద ♦ భరితులగుచు. 95

ఉ. అందఱు ముద్దుముచ్చటల ♦ నాటలఁ బాటలఁ దెల్వితేటలన్
సందడిమీఱఁగాఁ జదువు ♦ సాముల గోములఁ జూచువారికే
డెందములందు మోదము ఘ ♦ టించుచునుండఁగఁ దల్లిదండ్రులా
నందమునొంది వర్తిలి ర ♦ నన్యలెనాతులనాతిగస్థితిన్. 96

ఉ. స్యందనభేదయానముల ♦ సామజభూమజవాశ్వయానమం
దందముగాఁగ నందలము ♦ లందులఁ బొందిరవొందనెక్కియు
స్పందగతిం జరించునెఱి ♦ చందమునందన నందనుల్నతిం
జెందఁగ నొందెనన్నృపతి ♦ చిత్తమునందు నమంద మోదమున్. 97

క. నందనబృందంబిట్లుగ
నందనడెందమున కింపు • నాటింపఁగ సం
క్రందననిభుఁడతఁడుదశ
స్యందనవిభుచందమితని • దనఁదనరారెన్. 98

క. ఆవిభుపిమ్మటభూపతి
దావసియింపఁగఁ దలంచెఁ • దత్సుతవర్యుం
డై వెలసి యెల్లగొనముల
ప్రోవగు నీలాద్రివిభుని • భుజపీఠమునన్. 99

క. అంతటఁ దదనంతరమున
నెంతయుఁ బంటలవలంతి • యింపలరఁగ ధీ
మంతుని సామంతుని శ్రీ
మంతున్ శ్రీరామరాయ • మణివరియించెన్. 100

సీ. ఆతండు రెండవ • యవతారపురుషుండు.
కాఠిన్యమింతైనఁ • గనియెఱుంగఁ
డాతండు సౌకర్య • మతిశయంబుగఁ జూపుఁ
బంకసంకీర్ణ భా • వంబుఁ జూపఁ
డాతండహీనుఁడై • ఖ్యాతిచేఁ జెలువొందుఁ
గుటిల సంచార మె • చ్చటను దాల్పఁ
డాతండు భూభృత్కు • లాగ్రణియై మించు
గండమెన్నండు నొ • క్కటియుఁ గనఁడు
మఱియు నాతండు సార్వభౌ • మత్వముఖ్య
చిహ్నముల నొప్పు మదవృత్తి • చేనెసంగఁ

డట్టి నిర్దుష్టగుణుచెట్టఁ • బట్టవలదె
యనుచు వసుమతి రామరా • యనివరించె. 101

ఉ. జక్కులఁ జేనిపట్టినెక • సక్కెము లాడఁగఁ జాలునట్టి బల్
చక్కఁదనంబువాఁడతఁడు • సాహసలీలల విక్రమార్కునిన్
ధిక్కృతిఁ జేయఁజాలువర • ధీగరిమన్గురుమించనోపు స
ద్వాక్కులవాయుభుక్కులవ • తంసము నెన్నఁగ నేర్చుఁబోల్పగన్.

ఉ. ఒక్కరుఁడుక్కునన్ మఱియు • నొక్కరుఁడక్కటికంబునందు వే
రొక్కఁడు బల్మికల్మియుగ • మొక్కని కొక్కటిగాఁగఁ గీర్తిపెం
పెక్కెడు పక్కిజక్కిదొర • యొక్కటియైమను రామసంజ్ఞచే
నిక్కలిరామరాయ ధర • ణీశ్వరుఁడై తనరారెనన్నిటన్. 103

ఉ. పెక్కువిధంబులందొడరి • బీదలసాదల సాదరాత్ముఁడై
జక్కఁగఁ బ్రోదిసేయఁగల • జాణతనంబున నిట్టిధార్మికుం
డెక్కడఁ గానరాఁడనుచు • నెల్లజనంబులు నుల్లసిల్లఁగా
మిక్కిలి చేర్చెనాతఁడొఁగి • మేదిని మోదినియై చెలంగఁగన్.

క. తన తమ్ముఁడొకఁడు బొబ్బిలి
యను ఘనమగు రాజధాని • కధిపతిగాఁ గై
కొనఁబడుట నితరసహజుం
డును దానును గలసితగు జ • నుల్గొనియాడన్. 105

క. తనతమ్ముని వేంకటరా
యనిఁ దనపినతండ్రితనయు • లగు సూర్యారా
యని ధర్మరాయనిఁ గడు
ననురాగము దనరఁ దనుపు • ననవరతంబున్. 106

ఉ. తమ్మనితాంతముం దనదు ♦ తమ్మనివేంకటరావుఁ బోలెఁ జి
త్తమ్మున సమ్మదమ్మునియు ♦ తమ్ముగఁ గ్రమ్మఁగఁ జూడ బంధుజా
తమ్ములు సంతసింప సత ♦ తమ్మును ధర్మనృపానుజన్యుపే
తమ్ముగ సూర్యనేతవిధి ♦ తమ్ముగ భక్తిభజించు నవ్విభున్. 107

సీ. దేశదేశాగత ♦ ద్విజవరేణ్యుల కెల్ల
వినయంబుఁ దొలుకద ♦ ర్శన మొసంగి
తత్తదభ్యస్తవి ♦ ద్యాప్రసంగంబుల
వినువేడ్కఁ దనరఁగా ♦ వింపఁజేసి
ప్రతిభావిశేష సం ♦ పదసొంపు వాటింపఁ
గలయనందలి సార ♦ ముల గ్రహించి
యేరీతి నెవరి స ♦ త్కృతులఁ దన్పఁగ నొప్పు
నారీతి వారల ♦ గారవించి
పుడమినాతఁడు నవకళా ♦ భోజుఁడనుచు
దిక్కుల యశంబు చొక్కఁ బై ♦ నెక్కొనంగ
వెలసి విలసిల్లె శ్రీరావు ♦ కులపయోధి
తోయజాతారి శ్రీరామ ♦ రాయశౌరి. 108

క. శ్రీకరుణారసపూర్ణా
లోకనసంవర్ధితార్థి ♦ లోకస్తవనా
ధీకనదాకైశోర
స్వీకృత బహుకవికృతప్ర ♦ సిద్ధసుకవనా! 109

మ. లలితప్రాభవ రాజరాజనికర ♦ శ్లాఘ్యక్రియాకల్పక
ల్పలతా వాక్కలధౌత ధౌతకిరణ ♦ స్ఫాయద్యశస్సారసా

రలసద్రావుకులీన లీన రిపుభూ ♦ రాడ్గర్వ సర్వస్వవ
స్వలఘుశ్రీయుత ధామధామజిత సూ ♦ ర్యాసూర్యరాయాధిపా.

స్రగ్విణీవృత్తము. దీనరక్షావ్రతా ♦ ధీనధీరాజితా
దానకేళీహితా ♦ ధర్మకర్మోచ్ఛ్రితా
మానవౌఘస్తుతా ♦ మాధవార్చారతా
మానితార్యాశ్రితా ♦ మంగయాంబాసుతా. 111

గద్య. ఇది శ్రీరామచంద్ర కృపాసాంద్ర కటాక్ష నిరీక్షణ సంలబ్ధ
శతావధానాది సరసతరకవితావిచక్షణ శ్రీమత్కౌండిన్యగోత్ర
పవిత్ర దేవులపల్లి కులపయఃపయోనిధి కళానిధి సీతారామ
శాస్త్రి పౌత్ర వేంకటకృష్ణశాస్త్రి పుత్ర తమ్మనాభి
ధానాంతర వేంకటకృష్ణశాస్త్రి నామాగ్రజన్మ
త్రిలింగదేశాగ్రజన్మ సుధీవిధేయ సుబ్బరాయ
నామధేయ ప్రణీతంబైన రామరాయ
విలాసంబను ప్రబంధంబునందుఁ
ప్రథమాశ్వాసము.

శ్రీరస్తు.

శుభమస్తు, అవిఘ్నమస్తు.

రామరాయ విలాసము.

ద్వితీయాశ్వాసము.

పద్మనాయకాన్వయ
దీపక రేచర్లగోత్ర • దృఢరావుకుల
శ్రీపద్మవనవికాస
ప్రాపణ కృతి సూర్యరామ • రాయనిసూర్యా.

గీ. అవధరింపు మహారాజ • సావధాన
వృత్తిగాఁ జిత్త మిగురొత్త • నిత్తెఱఁగున
రహిఁ భవజ్జనకుఁడురామ • రాయవిభుఁడు
లలిత యౌవన సౌందర్య • కళనెసంగ. 2

కం. అతనికిఁ గులవృద్ధుల స
మ్మతిని బితృవ్యుఁడు కుమార • మహిపతిరాయ
క్షితిపతియుఁ బితామహియును
బితృభగినియుఁ బెండ్లిసేయు • వేడుకతోడన్. 3

మ. ఒకసౌధాంగణసీమ నాకృతఱిబం ♦ ధూత్తంసముల్గొల్వ ను
త్సుకతం గాంచనరత్నపీఠికల నిం ♦ తుల్వివనల్వివ ని
ష్టకథాగోష్ఠుల ముచ్చటించుకొనుచున్ ♦ సంతుష్టిమై నున్న చో
స్వకులస్త్రీపురుష ప్రకాండముల యు ♦ ద్వాహప్రసంగంబు రాన్.

చ. మనయవతారమూర్తికి స ♦ మంచితకీర్తికిఁ గీర్తనీయ వ
ర్తన మహనీయ సంపదకు ♦ రామరమారమణీయ లక్షణం
గన నిరువంగడంబులకుఁ ♦ గ్రన్నన పన్నియఁ దెచ్చుకన్నియం
బనుపడఁగూర్పఁగాఁ దగిన ♦ ప్రాయమిదే యనుకొంచునుండఁగాన్.

సీ. క్రొత్తపెంపునకుదూఁ ♦ కొనుచున్న నెఱికురుల్
దిరుచూర్ణరేఖపైఁ ♦ దుఱఁగలింప
సొబగారు నూనూఁగు ♦ సోగమీసపుఁగొనల్
చెక్కుల మిసమిస ♦ ల్చక్కఁజొనుప
గాంభీర్య సారంబు ♦ కారుణ్యపూరంబు
దెలితళుకులొలుకు క ♦ న్నులను దోఁప
నడలందునుడులందు ♦ నడరొందు నందంబు
నెఱజాణతనపుఁ బొం ♦ దికను జూప
నిండుజవ్వనపుంగల్మి ♦ నివ్వటిల్లఁ
జెలఁగు నలరామ రాయేంద్ర ♦ శేఖరుండు
వృద్ధజనముల దర్శించు ♦ బుద్ధినుచిత
పరిజనముగొల్వ నచ్చోటి ♦ కరుగుదెంచె. 6

ఉ. వచ్చుచునున్న రాకొమరు ♦ ద్వారసమీపమునందె కాంచి ము
న్నచ్చట నున్న బంధుజను ♦ లందఱు గ్రక్కున లేచి నిల్వఁగా

మచ్చికదోఁచు చూపులను ♦ మన్ననఁ దెల్పుచు నిల్పి వృద్ధులం
జెచ్చెరడాసి చెంగటను ♦ జేతులు మోడ్చి వసింపనింపుతోన్. 7

గీ. తండ్రి! రావోయి! మాయవ ♦ తారమూర్తి
యనుచుఁ మనుమని కేల్సాపి ♦ ననుచుకూర్మి
గదుర ముదుసలి యవ్వ డ ♦ గ్గఱగఁ బిలిచి
శిరము మూర్కొని తగుపీఠి ♦ నిరవుకొల్పె. 8

గీ. వేయి సంవత్సరములు నీ ♦ కాయువయ్య!
యిప్పుడిదె నీదు మాటలె ♦ చెప్పికొనుచు
నుండఁగా వచ్చితివి తన్ను ♦ నారులు తలఁచు
నంతటనె వచ్చునతఁడు దీ ♦ ర్ఘాయువు గద! 9

క. అనవిని యతండు మీరలు
ననుఁగూరిచి ముచ్చటించి ♦ న ప్రసంగంబుల్
వినఁదగినవేని నేను
న్వినువేడుక నానతీయ ♦ వేఁడెద మిమ్మున్. 10

మ. అనినన్ ముప్పరు నవ్వికొంచు వినుమ ♦ న్నా! యెన్న మాకెన్నఁడై
నను నీవిన్నదె మాటగాని వినకుం ♦ డంబల్కు పల్కున్నదే
వినుమన్న న్వినకుందువే వినియు నీ ♦ వేదాని వేచేయవే
నిను మే మియ్యకొనంగఁజేయక ప్రయ ♦ త్నింపన్ స్వతంత్రింతు మే.

మ. వినునేఁడే మన చుట్టపుంగమిమము ♦ న్వీక్షింపనే తెంచియుం
డి నిజాపత్యవివాహముల్నెఱపు గో ♦ ష్ఠిం దెచ్చి యందందుఁ జ
క్కని కన్నెల్ మఱిచొక్కపున్వరులులో ♦ కశ్లాఘ్యవంశుల్గలా
రనుకొంచుండఁగ వచ్చె నీదయిన క ♦ ల్యాణప్రసంగోక్తి యున్

ఉ. ఓయికుమార! నీదగు స • మున్నత దక్షిణ బాహుసీమపై
నీయవనీవధూటి వసి • యింపకమున్నొక భద్రలక్షణ
శ్రీయగుకన్య ధన్యగతి • చేఁ బెఱకేలు గ్రహింప నర్హమౌ
ప్రాయపువాఁడవైతివను • పల్కులఁ గుల్కుచునుంటిమీయెడన్.

క. అనినన్ ముసిముసినగవుల
నెనసినయభిలాషలజ్జ • లించుకపైకిం
గనుపట్టఁ గెలనమెలపున
ననుచరుఁడిడు నాకుమడుపు • లందికొనుగతిన్. 14

చ. తనముఖమందుఁదోఁచు ప్రమ • దంబును గోర్కెయు సిగ్గు నేరికిం
గనుపడకుండఁగా నటు మొ • గంబయి యల్లన వాని కెవ్వియో
యొనరఁగముచ్చటల్ దెలుపు • చున్నటులుండఁగ నెందునుండియో
యనుగులు దోడరా ననుఁగు • లౌ సహజన్ములు నేగుదెంచినన్.

ఉ. తమ్ములనెమ్మిఁ గ్రమ్మఱదవు • దవ్వులఁ గన్గొని సన్నఁజేసి వా
ర్వమ్ములఁగూర్పఁ బంచితిదె • వచ్చిరె సాదులు స్వారికేగ నె
య్యమ్మున మమ్ము రమ్మనుట • కా యిటువచ్చితిరంచునుండ మో
దమ్మునఁ జిన్నిమన్నలను • దండకురండని యవ్వ నవ్వుచున్.

గీ. కౌఁగిటను జేర్చి శిరము లా • ఘ్రాణములను
జేసి యంకంబులను గొంత • సేపునిల్పఁ
జేసి తగు పీఠికల నిల్పి • చిన్నితనయు
లార! యిచ్చటి కిపుడు మీ • స్వారియనిన. 17

క. ఆయెడఁ గుమారమహిపతి
రాయేంద్రుని చిఱుతవట్టి • గ్రక్కున ధర్మా

రాయేంద్రుఁడు మేమీయెడ
నేయెడకును స్వారివెడలు • టెఱుఁగమటన్నన్. 18

క. ఏమిర? చిన్నికుమారా!
యీమువ్వురు నేగఁదలఁచి • రేస్వారికి? నీ
కేమైనఁ దెలుపలేదే?
నీమాటయె తలఁపరైరె • నెయ్యపుటన్నల్. 19

ఉ. నావుడు దంభహీనముగ • నల్వుర మీయెడ నింతవట్టు వి
ద్యావసథమ్మునన్ గురుజ • నానుమతిం జదువుల్గ్రహించి మీ
సేవ యొనర్ప నంతిపురిఁ • జేరుటకై నియమించుకొన్న మా
తోవల నిట్లు వచ్చితిమి • యూహిగ నించుక వెన్కముందుగాన్.

సీ. స్వారికై విచ్చేయు • సన్నాహమున్నచో
మొగసాలకడ రథం • బులును గరులు
వారువంబులు భటుల్ • వందిమాగధులును
బంధుసందోహము • ల్పటహముఖ్య
పాణివాదకులును • వేణుప్రముఖముఖ
వాదిత్రకరులాత • పత్రకేతు
చామరగ్రాహులు • సౌవిదల్లాదులుగాఁ
గల పరివారంబు • గలయకున్న

యన్న యీయన్నలకుఁ గను • సన్నఁజేసె
నన్నుఁ గాదని యేలొకో! • యన్నఁజాల
నన్న నద్దేవి నవ్వి నా • కన్నతండ్రి!
గ్రన్నన వచింపు మఱల నీ • యన్న తెఱఁగు. 21

మ. అనుచో నెయ్యపుఁగిన్క వ్రీడకును దో ♦ డై కూడ నప్పావనిం
గని యా రామనృపాలుఁ డిట్లనియె నేఁ ♦ గన్నెన్గఁ గావించినా
నని బొంకేటికి నాకుఁ దమ్ముఁడ నినుం ♦ డాయంగ రమ్మంచుఁ జే
సిన యా సన్నకు నిన్ను పన్నితివి నీ ♦ చెయ్వుల్గడుం జిత్రముల్.

క. అనినన్ నను రమ్మని చే
సినదో మఱి లేక వారు ♦ చేరుటకై చే
సినదో కాని యెఱుఁగ నేఁ
డనఘా! సైగ యొనరించి ♦ నది నిజమె కదా! 23

క. గుఱ్ఱంపుస్వారి వెడలఁగ
నుఱ్ఱూటల నూఁగు నాకు ♦ నొక యూడిగపుం
గుఱ్ఱఁడు లేదని తెలిపెను
వెఱ్ఱిని యది యున్నగవని ♦ విడిచి యిటకు రాన్. 24

క. ఆ ముద్దుముద్దుమాటల
కాముప్వరు మోదమంది ♦ యాతని మోముల్
మోముల గదించి ముద్దిడి
రామప్రభుఁ గాంచి హాస ♦ రమ్యాననులై. 25

క. ఏమేమీ రాజోత్తమ
మీమీకల్లలును మఱియు ♦ మీమీనిజముల్
మేమే మెఱుఁగుదుమయ్యా!
మీ మాయలు మర్మములును ♦ మీకే తెలియున్. 26

సీ. అద్దేవి శారీతి ♦ ముద్దేవి గాకున్న
        చేఁ జిన్నమనుమని ♦ చెన్నుమీఱు

చున్న సల్లాపము ♦ నుమపఁ జాలక యుండ
        నామె పిన్నకుమారుఁ ♦ డగు కుమార
మహిపతిరాయ క్ష ♦ మానాయకుఁడు దన
        తనయాగ్రగణ్యుఁడు ♦ ద్వాహగోష్ఠి
వలన నించుక నాన ♦ నెలకొన్న మనసుతో
        వేఱె ముచ్చటలు గా ♦ వించు టెఱిఁగి

యప్పటికిఁ దత్ప్రసంగంబు ♦ నాఁపఁ దలఁచి
తనకు వాహ్యాళి నిత్యవ్ర ♦ తమను మాట
యాత్మలను మున్నె తెలిసిన ♦ యక్కతోడ
జననితోడను దెలిపి యా ♦ జ్ఞఁగొని లేవ. 27

క. కొడుకులు బంధులుఁ దనలోఁ
గడువడిగా లేచి యవ్వ ♦ కడఁ దామును వె
ల్వడ వేఁడు వేడ్క నిలువం
బడ నామె వచించెఁ బెద్ద ♦ మనుమనితోడన్. 28

క. దొరలును బితృవ్యుఁడును సో
దరులును నీవు నిపు డేగి ♦ తడయక నా బం
గరుతండ్రి వెండియును నొక
పరి నేఁడో రేపా కానఁ ♦ బడియెదు కాదే. 29

క. అనియనుప నందఱుం దన
తన నెలవుల కేగి సముచి ♦ తమ్ములైన ప్రసా
ధనములను దాల్చికొని వెం
టనె కూడిరి తోడఁ దగు జ ♦ నంబులు కొలువన్. 30

సీ. కాసె బిగింపుతోఁ ◆ గన్పట్టు సుర్వాలు
నీలమండలఁ దాఁకి ◆ చెలువు మీఱఁ
బూసినట్టుల మేన ◆ వాసిగాఁ జూపట్టు
తెలిపట్టుమీర్జాల ◆ పొలపమొప్ప
తీవిఁ జొక్కెముగఁ జు ◆ ట్టిన కుసుంబారంగు
పాగ లాదలలందు ◆ బాగుసూప
నడిచుట్టుఁ జుట్టిన ◆ యొడికపుజలతారు
ఖండువా చెఱఁగుల ◆ నిండు మెఱయ

సోగ తిరుచూర్ణరేఖలు ◆ సొగసుగులుకఁ
గరము కరములఁ గొరడాలు ◆ పొరవు నెఱప
ననుచరులొసంగు వీడెంబు ◆ లందుకొనుచు
మువురు నేనుంగుమొగసాల ◆ ముందు నిలువ. 31

చ. కటితటి వెన్కకున్ విఱిచి ◆ కట్టినపుట్టము నిల్వుటంగి మి
క్కుటమగు సోగపాగ సరి ◆ క్రొత్త జరీ సరిగంచు పొణియర్
బటికపుఁగోళ్ళ చందనపుఁ ◆ బావలు దంతపుఁ జేతికఱ్ఱయుం
దిటముగఁ దాల్చియల్లనరు ◆ దెంచెఁ గుమారమహీపతీంద్రుఁడున్.

చ. జనకుని కేలువట్టి జగ ◆ జంపుఁగుళాయియుఁ బట్టుధట్టిఁ బ
చ్చని కుతినీరుమా లలఁతి ◆ సన్నపుఁ జిన్నెల కాలిజోడునుం
దనరఁగఁ జిన్నమన్నదొర ◆ తమ్ముడ! రమ్మని మువ్వురన్నలుం
జనువునఁ బిల్వఁగాఁ గదిసి ◆ సస్మితుఁడై మురిపెంబు చూపుచోన్

మ. సుతులం దేజుల నెక్కి వెల్వడుఁడటం ◆ చుం బ్రేమచే నమ్మహీ
పతిరాయప్రభుఁ డానతీయఁగ జగా ◆ పల్లంపుటాంగన్వయిం

జతనంబొప్పఁగఁ జిన్నతమ్ముని విభా ◆ స్వదీప్తి నెక్కించి యా
త్మతురంగంబుల నెక్కవారలయిత ◆ త్పార్శ్వంబులం డాయుచోన్.

సీ. గటితంబులగు తళుకు ◆ పటికంపుఁ బిడిగుబ్బ
లలరొందు పొల్పు త ◆ ల్పుల బెడంగు
వ్రాసిన మృగపక్షి ◆ ఫల పుష్ప తరు లతా
ప్రతిమలతోడి య ◆ ప్రతిమ భంగి
ముత్తెంపు మొత్తంపు ◆ గుత్తుల గుత్తంపు
జాలరుల్ వ్రేలు న ◆ స్తరుల డంబు
నుద్దిఁ గానఁగ రాని ◆ నిద్దంపు టద్దంపుఁ
గవగూళ్ళ ముంగిటి ◆ కడపొరంగుఁ

బైకిఁ ద్రోసిన గవిసెన ◆ పసిఁడి మొసలి
వాల దండెలు బాలీసు ◆ పగుపుదిండ్లు
జాళువా సంబెలయును గూ ◆ జాకటారిఁ
బరగు నాక క్రొత్తరంగు స ◆ వారిఁ దెచ్చి. 35

గీ. నడుములు బిగించుకొని బెత్త ◆ లడుగుజోడుఁ
గొనఁగ నాకట్టుఁ గొందఱు ◆ వెనుకదండె
రొత్తుకొని యాయితంబయి ◆ యెదురుచూడ
నల్లన మహీపతీంద్రుఁడం ◆ దధివసింప. 36

ఉ. చవ్వన మువ్వురుం దుమికి ◆ స్వస్వతురంగము లెక్కనంతలో
నెవ్వరికెవ్వి యివ్వియని ◆ యేర్పడియుండెనొ యట్టియానముల్
దవ్వుల వేచి యుండితఱిఁ ◆ దప్పక వజ్జల సజ్జితంబుగా
నివ్వటిలంగ సేవకులు ◆ నిల్పఁగఁ బొల్పుగ డాసి యంతలోన్. 37

క. తగినట్టి వేషములబం
దుగులగుదొరలున్మనీలు ♦ నుందోడ్తోనే
నుఁగులవయి గుఱ్ఱములపై
నాగినెక్కిరి స్వస్వజనము ♦ లోరల నిలువన్. 38

ఉ. సౌవిదులంతనంతను హ ♦ సాదు పరాకని హెచ్చరింప ను
చ్చావచ తూర్యరావములు ♦ శ్రావ్యముగా వినవచ్చుచుండ నా
నావిధ గద్యపద్యకల ♦ నంబులవంది జనుల్నుతింపఁగా
నావిభుమండలంబునగ ♦ రాపణవీథులనుండి వెల్వడెన్. 39

ఉ. క్రేవల జుల్మతీలతుల ♦ కెంపుల కింపులు గుల్కుమీఱ బా
లావళి విన్నపంబులకు ♦ నంతట నింతులువట్టుకప్రపుం
దావుల బల్నివాళులకె ♦ దన్ముదమందుచు మందయానలీ
లావిభవంబు డంబుగఁజె ♦ లంగలలింగదలెన్ నృపౌఘముల్. 40

ఉ. అల్లననేగి మాధవుని ♦ స్యందన పుష్కరిణీవనంబులం
దెల్లవినోదముల్గనుచు ♦ నిర్లుదయింపకమున్న దివ్విటీల్
కొల్లగ నివ్వటిల్లగను ♦ గోటకు నేగిరి మోడ్పుకేలు సం
ధిల్లఁగ రాజమార్గమున ♦ దిగ్గనఁబౌరులు లేచి నిల్వఁగన్. 41

సీ. వంకర సిగలపై ♦ వాలుగా నాకచెంప
మలచి చుట్టినతోపు ♦ తలరుమాళ్ళ
నెడమచెంపలు దాఁక ♦ నిడుదలై కనుపట్టు
బలుపచ్చ ఱాకొన ♦ ఁబావిలీలు
ముంజేతిపైఁబాటు ♦ మొనసిన వలకల
వన్నెతక్కువ పైఁడి ♦ వలయములును

దీరైన తెలిమొగ్గ ♦ తీఁగంచులునిపిన
చుట్టు చెంగావిడాల్ ♦ పుట్టములను

వేళ్ళనిరుమూఁడు గుత్తంపు ♦ వెండిచుట్లు
పాడవు రూపులు నొప్పారు ♦ పురుషులిర్వు
రెలమిముదుసలి బోనగ ♦ త్రైలు పిఱింద
దెసగ నిర్వురు నిల్వ నా ♦ ద్దికవసింప. 42

ఉ. వారలవేషముల్గనఁగఁ ♦ బశ్చిమదేశజులట్ల తోఁప నె
వ్వారిజనంబొ యిచ్చటకు ♦ వచ్చుటకుం గత మెద్దియొక్కొ యే
యూరు నివాసమో యొచటి ♦ కో చనుదెంచును నిల్చి యవ్విభుల్
చేరువ సేవకుం గని వ ♦ చించు నుడుల్ విని కొత్త మానుసుల్.

సీ. హస్తము ల్మోడ్చి యి ♦ ట్లని విన్నవించిరి
దేవరలార! మా ♦ దేశ మిచటి
కిర్వది యామడ ♦ నెసఁగు పశ్చిమరాష్ట్ర
ములను గృష్ణాగౌత ♦ ములకు నడుమఁ
దిరుపూరు రాజధా ♦ ని రహించు నల్లంకి
వారి భృత్యులము మా ♦ వచ్చినట్టి
కృత్యంబు నెల్ల ల ♦ క్ష్మీవెంకయాంబమ
మ్మలు దేవేరి యి ♦ మ్మలికమ్మ

ముందుగా నందుకొని యంత ♦ నందఱకును
బొందుగా నందఁగల యర్థ ♦ మును వచింప
వ్రాసినట్లు జగన్నాథ ♦ రాయవిభుఁడు
మా యొడయఁ డానతి యొసంగి ♦ మమ్ముఁ బనిచె. 44

క. అనినఁ గుమారమహీపతి
జననాథుఁడు నవ్వికొనుచు ♦ సంతోషము మీ
చను దెంచుట నిందుండుం
డని తనయులుఁ దాను లోని ♦ కల్లన నరిగెన్. 45

ఉ. అంతట దేవి తజ్జనస ♦ మాగమనంబు నెఱింగి చేటికా
కాంతల నిర్వురం బిలిచి ♦ గ్రక్కున వచ్చిన బోనగత్తెలన్
సంతసమొప్ప నంతిపురి ♦ చక్కటికిం గొనితేర భృత్యులం
బ్రాంతమునందుఁ బొందగు సు ♦ వారపుటిండ్ల వసింపఁ బంచినన్.

క. ఆ నిశి నుక్తస్థలముల
స్నానంబుల భోజనముల ♦ శయనంబుల న
మ్మానుసు లాదృతులై య
న్యూన సుఖావాప్తి గదుర ♦ నుండఁగ నిచటన్. 47

క. దొరలెల్ల నెవ్వరెవ్వరి
యిరవుల జలకంబులాడి ♦ మృదులాంబరముల్
ధరియించి భుజించి వరా
స్తరణములగు తలిమములను ♦ శయనించినచోన్. 48

ఉ. నిద్దుర రాక రామధరణీవిభుఁ డాత్మఁ గలంచె నిట్లు నేఁ
డెద్దియొ గోష్ఠి రాఁగ హిత ♦ వృత్తి వివాహపుమాటఁ దెచ్చిరే
ముద్దులుముచ్చట ల్నెఱపి ♦ పొందుగఁ బిన్నటనాఁటనుండియుం
బుద్దులు సుద్దులుంగఱపి ♦ ప్రోచిన పెద్దలు దద్దయుం దమిన్. 49

చ. అది యటులుండ ద్వారిజను ♦ నప్పుడు వెండియు నేఁడొ రేపొ వ
చ్చెదుగదె యంచు నవ్వయు వ ♦ చించుట బందుగులంపు సేవకుల్

ముగుసలి బోనగత్తియలు ♦ మున్నుగ వచ్చుట యత్త పేరను
న్నదియి దె మేలికమ్మయని ♦ నమ్మఁగఁ బల్కుట మేలుఁ దెల్పెడిన్.

ఉ. ఎవ్వరికన్యయో గుణము ♦ లెట్టివొ రూపవిలాస మెట్టిదో
యెవ్వరిఁ గూర్చి వచ్చిరొ యి ♦ దెంతయు నన్నుగుఱించియైన మా
యవ్వయు నత్తయున్ మఱియు ♦ నయ్యయు నేమనియానతిత్తురో
యువ్విళులూరు నాహృదయ ♦ మున్న తెఱంగు నెఱుంగునంతకున్.

ఉ. అత్తకు బావకూఁతులఁట ♦ యీమెకు సమ్మతమైనచోట నీ
బిత్తరి ప్రాయపుం జెలులఁ ♦ బెండిలిసేయఁ గడంగి వీరలో
కోత్తరుఁ డర్మిలిం బ్రతిన ♦ నూనినవాఁడఁట వ్రాసినట్టి య
య్యుత్తరమందు నేమిగల ♦ దో యది యెల్లియొ తెల్లమౌఁగదా.

సీ. నను నీయభిప్రాయ ♦ మును దెల్పుమన్నచో
నేమంచు నుత్తరం ♦ బిచ్చువాఁడ
నీయకూరకయున్న ♦ నిది యేటి సిగ్గంచు
నవ్వనవ్వంగ నే ♦ మనెడువాఁడ
నా తలంపిది యంటి ♦ నాస్వతంత్రుఁడవైతి
వనిన నేమంచు మా ♦ ఱాడువాఁడ
మీచిత్తమంటినా ♦ తోఁచినగతి నాచ
రించిన నేరీతిఁ ♦ ద్రిప్పువాఁడ

ననుచుఁ బెక్కువిధంబుల ♦ నౌనుఁ గాద
టంచు బహుపూర్వపక్షసి ♦ ద్ధాంతకోటు
లెంచి తనలోనఁ దానె కా ♦ వించుకొంచుఁ
గన్నుమూయక రేయెల్లఁ ♦ గడపె నతఁడు. 53

ఉ. అంతటఁ దెల్లవాఱు సమ ♦ యార్హవిధంబుగ దేవిదర్శనం
బంతిపురంబున న్నెఱపు ♦ నట్టి దొర ల్బసువారుఁ గూడి యు
న్నంతట బంధుసేవకు లు ♦ పాయనయుక్తిగ లేఖ నిచ్చి య
య్యంతులలోనికంపి తెర ♦ యీవలఁదామువసించియుండఁగాన్.

క. కోమలి దానిఁ జదివికొని క్ర
న్నన లక్ష్మీవెంకయాంబ ♦ నగవుమొగముతో
జనయిత్రి కొసఁగ నామెయుఁ
గని తనయున కొసఁగె నతఁడు ♦ గని ముదితుండై. 55

గీ. తిరుగఁ దల్లికొసఁగఁ జిఱునవ్వు మోమునఁ
దొరల నచట నున్న ♦ దొరలఁ గాంచి
యానతిచ్చె భావ యాంబామహాదేవి
ప్రేమమీఱనాఁడు ♦ బిడ్డఁ జూపి. 56

మ. వినుఁడీ యీబిడతోడికోడలిదె యా ♦ ప్తిన్ లేఖనంపించెనా
థుని యాజ్ఞందన కన్నకన్నెలగు కూఁ ♦ తుల్మువ్వురన్ మీకునుం
దనయల్గావునఁ బెద్దకూఁతును భవ ♦ ద్బంధున్విమర్శించి యా
యనకుం దక్కిన వారి నిర్వురను మే ♦ నల్లుళ్ళకిప్పింపుఁడీ. 57

క. అని మన శీతయ్య యిటుల్
మనమునఁ గోరికయటంచు ♦ మనకనిపెను వా
ర్తను మున్నె తోడికోడలు
తనవంక దెసేనునట్టి ♦ దాననెకానన్. 58

క. అయ్యువతులు వరుసను వెం
కయ్యంబయు మంగయంబ ♦ యనియును మఱి చె
ల్లయ్యంబయు నఁట యిటు మన
వియ్యముపై నెయ్యమొదవ ♦ వేడుకపడిరోన్. 59

క. నాపుట్టినింట నాక్కతె
యేపాటిదియైనఁ బిల్ల ♦ దెవరికి నెనన్
నాపౌత్త్రిల కెనయగునది
నూపట్టఁ దలఁతునెయొరుల ♦ చుట్టఱికంబున్. 60

క. మనసీతయ్యయు నేనున్
ఘనమగు నొక వంగడమునఁ ♦ గాదే జన్మిం
చినవార మట్లుగావున
ననునాబిడ గౌరవంబు ♦ నను దలఁచుమదిన్. 61

శా. సూనుప్రాయులుగాఁగఁ బెంచితిని బ్రా ♦ జ్ఞుల్గాఁగ నాయన్నసం
తానంబౌ మగచిన్నవాండ్ర నెనమం ♦ డ్రన్వారిలోఁబెద్దయా
వానిన్ వెంకటరాయనాముని మహీ ♦ పాలార్హనానాకళా
నూనప్రజ్ఞుని బెద్దపిల్లకెనగా ♦ నూహింతుఁ జిత్తంబునన్. 62

శా. నాపౌత్త్రాగ్రణి పూర్వరాజసమవి ♦ జ్ఞానాది నానాగుణ
శ్రీపూర్ణుండవతారమూర్తి కలవ ♦ ర్ధిష్ణుండు సత్కీర్తికిం
బ్రాపౌర్వామయితండ్రి వానికెనగా ♦ భావింతునమ్మంగయన్
వ్యాపింపందమకీర్తిమించు నలదాం ♦ పత్యంబుసాపత్యమై. 63

క. పిల్లదియగు చెల్లయ్యకు
వల్లభుఁడుగఁ గూర్పవచ్చుఁ ♦ బర్యాయముచే
నెల్లగుణంబులచేవ
ర్ధిల్లెడు మన సూర్యరావు ♦ శ్రితహితభావున్. 64

మ. అని డెందంబున నిశ్చయించుకొని భా ♦ వయ్యాంబ తాఁ దెల్లవా
ఱిన వెంటం దన పుత్త్రిఁ బౌత్త్రిలను బు ♦ త్త్రిం గూర్మిఁ బిల్పించి మం
తనమందుండి యొకింత సేపితర వా ♦ ర్తల్ ముచ్చటల్ దెల్పి య
ల్లనఁ దల్లేఖ తెఱంగుఁ దెచ్చి హితస ♦ ల్లాపంబు గావించుచున్. 65

మ. [illegible]సీతయ్యయు నామెభర్తయును సం ♦ బంధక్రియాసక్తులై
మన పేరన్ లిఖియించినారు గద క ♦ ష్టం దాని తాత్పర్యమీ
రును నిన్న న్వినినట్టిదే మఱల వా ♦ క్రువ్వంగ నింకేల యే
మని ప్రత్యుత్తరమీయవచ్చునదియే ♦ యావశ్యకం బయ్యెడున్. 66

వ. అనినఁ దత్పుత్త్రిక యగు లక్ష్మి వెంకయాంబ యిట్లనియె.

సీ. ఆ యువతీమణుల్ ♦ మా యత్తవారింటి
యాఁడుబిడ్డలు గాన ♦ నస్మదీయ
లీపుత్త్రరత్నముల్ ♦ నా పుట్టినింటివా
రలు గాన నస్మదీ ♦ యులు గదమ్మ
యుభయుల సంబంధ ♦ మొనగూడెనేని నా
కధికమౌ సంతోష ♦ మావహిల్లు
నని వేఱెఱుక సే ♦ యఁగనేల మీఱుం
గని లోకధర్మము ♦ ల్గలవటమ్మ
నీకుటుంబంబున కైకాదు ♦ నిఖిలబంధు
వితతియును మెచ్చఁదగిన వి ♦ వేకవతివి
గాన నీచిత్తవృత్తిప్ర ♦ కారముగను
జేయుమని తెల్పెఁ దన యభి ♦ ప్రాయమిట్లు. 68

వ. అంతఁ గుమారుండగు కుమారమహీపతిరాయవిభుండిట్లనియె. 69

శా. తల్లీ యిప్పటికీ తనూభవులకుం ♦ దర్కింప మేనఱ్కపుం
బిల్లల్గానఁగరారు కన్నియలలో ♦ వెల్లంకివారింట శ్రీ
మల్లీలాకృతు లిచ్చెలుల్వెలయ సం ♦ బంధంబు వేఱొండు నా
యుల్లంబుం దనియింపఁజాలదిఁక మీ ♦ యుద్దేశ మెట్లున్నదో. 70

చ. అని తనబిడ్డ లిర్వురు ని ♦ జాత్మల వృత్తులు వెల్లడించిన
న్విని చిఱునవ్వు నవ్వి తగు ♦ నే మన మెందఱ మెన్నియెన్ని నం
బనుపడునే వధూవరుల ♦ భావ మెఱుంగక పెండ్లియత్నముల్
పనిఁగొని సేయఁగా వయసు ♦ వచ్చిన పిల్లల కెల్ల భంగులన్.

సీ. రూపమెట్టిదియొక్కొ ♦ రూపింపవలెనంచు
మానసంబులను సం ♦ భ్రమము కొంత
గుణములెట్టివియొక్కొ ♦ గణుతింపవలెనంచు
డెందంబులందుఁ దో ♦ ట్రిలుట కొంత
తెలువు లెట్టివియొక్కొ ♦ తెలియఁగావలెనంచు
హృదయంబులను దత్త ♦ రిలుట కొంత
వంశమెట్టిదియొక్కొ ♦ పరికింపవలెనంచు
భావంబులను వేడ్కఁ ♦ బడుట కొంత
మఱియు సిరులెంతటివియొక్కొ ♦ యెఱుఁగవలయు
ననుచు సమ్మనములఁ గుతూ ♦ హలము కొంత
గలిగి యన్యోన్యమును సము ♦ త్కంఠ బెరయు
లాఁతి చుట్టఱ్కమునను జె ♦ ల్వాయు వరుండు. 72

క. అని తనదు పెద్దమనుమనిఁ
గని యో మాతండ్రి నేఁడు ♦ కల్యాణకళా

ఖనివై చక్కని చెలువునఁ
గనుపట్టెదు సుమ్మి సంజ • కంజారివలెన్. 73

చ. అనవుడు గుట్టు సిగ్గుపెన • యంబును మోమునఁ దోఁప నాపడం
తిని గని యాతఁ డిట్లనియె • దేవి భవద్వచనంబు లెల్ల విం
టి నిగద యమ్మ యుత్తరము • నేనిడునట్టిదఁటమ్మ దానికిన్
వొనరఁగ నెట్టిదో తలఁప • కందువఁటమ్మ దిటమ్ము గామదిన్.

గీ. ఆమె మేనయత్త • యాయన చిన్నయ్య
యయ్యెఁ గన్నయట్టి • యవ్వ వీవు
మేలుఁ గూర్ప నాకు • మీకంటె నెవ్వార
లింతకంటె మేలు • నెద్ది యరయ. 75

క. పెంచితిరి పెండ్లిసేయఁద
లంచితి రది మేలుగాఁద • లంపక యేమో
యంచు నిరసించువారు ప్ర
పంచమ్మునఁ గలరఁటమ్మ • భావించంగాన్. 76

ఉ. చేసిన వృద్ధి నన్నడిగి • చేసితిరే యిది నన్నుఁ గోరఁగా
నీసరికెవ్వరైనఁ గుల • వృద్ధులు గల్గఁగఁ బిన్నవారలే
వాసిఁ దొలంగి మున్ను మన • వంగడపుంగొమరుల్ స్వతంత్రులై
వాసవతుల్య వైభవము • వచ్చిన నియ్యకొనంగఁ జొచ్చిరే. 77

క. అన నీవు రాజవయ్యా!
నిను సామాన్యుఁడుగఁ గనుట • నీతియఁటయ్యా!

తనకు రుచింపని నుడులకుఁ
గొన ముక్కది గాదఁటయ్య • కొఱకొఱ పతికిన్. 78

క. అన నామె కాతఁ డిట్లనె
నను సామాన్యుఁడుగఁ గనుట • న్యాయమఁటమ్మా
మును పెద్దలమాటలఁ గై
కొనకే పని నేనె చేయఁ • గోరితినమ్మా. 79

శా. గాంధర్వంబొ స్వయంవరంబొ యిదిలో • కఖ్యాతిస్వాతంత్ర్యధా
రంధర్యంబు వహింపఁ బట్టమహిషీ • గ్రైవేయపుందంతువుం
బంధింపన్సమకట్టు వేళ స్వజనోపశ్లాఘ్యమౌనట్టి సం
బంధంబొప్పుఁగాని యేరికి యినన్ • స్వైరక్రమం బొప్పునే. 80

క. మీచిత్తవృత్తి యిందుల
కేచొప్పున నొప్పునట్టు • లేర్పఱుపుఁడు మీ
యోచించినయది కల్యా
ణాచరణోచిత నిరూఢి • నలరెడుఁగాదే. 81

చ. అని తనయందె పెద్దఱిక • మంతయు నుంచి సమంచితోక్తులన్
మనుమఁడు విన్నవించినఁ గు • మారుఁ గుమారమహీపతీంద్రునిం
దనయను వెంకయాంబను ము • దంబునఁ గన్గొని యింతరొ యొప్ప నే
మనకులమౌళి పెంపనుచు • మక్కువఁ జూపుచు నామె యిట్లనున్.

క. వెల్లంకివారి పిల్లలు
సల్లలితాకారరూప • సౌభాగ్యకళా

సల్లాప మృదులతా సం
పల్లీలా రమ్యసౌమ్య • మతులని విందుర్. 83

వ. కావున. 84

మ. ఘనమెవ్వారలమైనఁ గొందఱము స • మ్యగ్రీతి నవ్వీటికిం
జని యాకన్నెల భద్రలక్షణ కళా • సౌందర్యసౌశీల్యముల్
గనిరా నొప్పగుఁ గాన భద్రగిరిలో • కస్వామి శ్రీరామచం
ద్రుని సేవించు నెపంబునన్వెడలఁ ద • జ్ఞుల్మెచ్చు కృత్యం బగుర్.

సీ. ఆవేళలందులలోన • నగ్రజయగు వెంక
యమ్మ నాకును మేన • యల్లుఁడగుచు
విలసిల్లు చెలికాని • వెంకటరాయని
కలికిగా రెండవ • కన్నె యయిన
శ్రీ మంగయాంబికా • సీమంతినీమణి
నీవిభుపట్టంపు • దేవిగాఁగ
సంబంధముల నిశ్చ • యంబొనరించి క
ల్యాణోత్సవంబు లీ • హాయనమునఁ

జేయుటయుఁ జిన్నికన్నియఁ • జెల్లయమ్మ
నవలఁ గొన్నాళ్ళు జనఁగ జ • నార్దనునకుఁ
బట్టమహిషిగ నొనరించు • వారమంచుఁ
జెప్పి రావచ్చుననుకొన్న • చిన్నెలున్న. 86

క. రంగద్గతి మనమటు సే
యంగన్మంగళ మెసంగ • స్వార్థము తీర్థం

బుం గలసి వచ్చుఁ గావున
నంగనలంగనఁ జనంగ • నగు శీఘ్రముగర్. 87

క. ఇప్పటికి వారిలెంకల
నొప్పగుగతిఁ దనిపి యనిపి • యూహించిన యీ
చొప్పున నొప్పగఁ దప్పక
యప్పైనను వేగనెఱప • నగుఁ దొలుదొలుతర్. 88

మ. అని యీతీరునఁ జైనమున్నెఱపఁగా • నంగీకృతింజేసి యం
తనెమౌహూర్తికనిశ్చితంబగుముహూ • ర్తంబందు బంధూత్కరం
బనుగ శ్రేణియు గంధసింధుర జవా • ద్యత్సైంధవారూఢులై
తనవెంటం జనుదేరఁగా వెడలెఁ ద • త్కన్యావలోకార్థమై. 89

క. సరియానంబునఁ దనకూఁ
తురు లక్ష్మీవెంకయాంబ • తోడన రాఁగా
నరిగె మఱికొంద ఱంతః
పురకాంతలు నుచితయాన • ముల నేతేరర్. 90

క. చెలువడి భద్రనిమిత్తం
బుల నెడనెడఁ గనుచుఁ దొలుతఁ • బురమార్గముచేఁ
గుల దైవతముల హితకా
రుల మాధవ కుక్కుటేశ్వ • రులఁ గొలిచితగర్. 91

గీ. ప్రథమ వసతిగఁ దమపూర్వ • రాజధాని
యైన చామర్లకోటలో • నధివసింపఁ

దలఁచి నిస్సాణకాహళుల్ • దత్పథంబు
వట్టి చన వేగఁ జొచ్చిరఁ • బట్టణంబు. 92

క. సిరి పరిఢవిల్లఁదొలుతం
బురోహితుఁడు హితుఁడు వింజ • మూరికులుఁడునై
పరఁగెడు వేంకటరామయ
ధరణీసురవరునియింటఁ • దగవసియించెన్. 93

శా. అచ్చో రెండుదినంబులుండిరి కుమా • రా రామభీమేశు శ్రీ
సుచ్చారిత్రుని భక్తవత్సలు హరి • న్మాండవ్యనారాయణుం
బొచ్చెంబింతయులేని యర్ఘ్యములచేఁ • బూజించుచున్ మన్ననల్
హెచ్చన్విప్రులఁదన్పుచుం బ్రజల సం • తృప్తాత్ములం జేయుచున్.

ఉ. అక్కడనుండి వెల్వడి గ • జాశ్వ భటచ్ఛట తోడఁ గూడ నాఁ
డొక్కెడఁ బల్లియన్విడిసి • యొయ్యన రాజమహేంద్రపట్టణం
బక్కజమైనకల్మిఁ జెలు • వారు రువారము ఖండ గౌతమీ
స్రుక్కలితోపకంఠరుచిఁ • జూపెడు దానినిఁ జొచ్చియచ్చటన్. 95

సీ. కోటిలింగక్షేత్ర • వాటి శ్రీ కోటిలిం
గేశ్వరు నభిషేక • తృప్తుఁ జేసి
తత్పార్శ్వవర్తి సీ • తారామచంద్రమూ
ర్తికి సమర్చాము చ • ర్చికలఁ గూర్చి
యపమృత్యుభయపరి • హారి మార్కండేయ
లింగేశుఁ జంద్రమా • ళిని భజించి
పుష్పగిరిక్షేత్ర • మున గౌతమీదేవి
నకలోపచార పూ • జలను దనిపి

పద్మగిరిసీమసామజ • వరదు వరదు
కూల భూషాద్యలంకృతాం • గుఁడుగఁ జేసి
రావుకులదీపకళిక యా • భావయాంబ
నాఁటికవ్వీట మోదంబు • ననువసించి. 96

క. ఆతమినందుండి మహా
గౌతమి రేవకడ దాఁటి • కనియద్దరియం
దేతమిదీరమి వారిజ
నేతమిగులనెగయకుండ • నిలిచిరి నెమ్మిన్. 97

సీ. అతిముగ్ధజానప • దాంగనాసాశ్చర్య
వీక్ష్యమాణోన్నత • ద్విపకులంబు
ప్రాంతపల్లీశ్రోత్రి • యస్వస్తివాదము
ఖరితావసథగృహాం • గణతలంబు
ఫలశాకతక్రాది • వస్తువిక్రియ కృన్మ
హుర్ముహుర్ఘోషణా • త్యుచ్చరవము
నేదిష్ఠపురవణి • గ్జనచయనమానీత
వివిధార్థసంపూర్ణ • విపణిభాగ
మగుచు గౌతమి కద్దరి • నధివసించి
యున్నవారల సిబిరంబు • చెన్నుమీఱఁ
బ్రభువులెచ్చోట నెద్దిగా • వలయునంచు
నూహగావింతు రదియందు • నాదవుఁగాదె. 98

వ. అందుండి వెడలి. 99

క. శమితారణ్యకభయముగ
నమితార్భటిఁగతిపయప్ర • యాణంబులన

య్యమ వీయపు వారల రా
జ్యమును సమీపించి వార్త • లంపించుటయున్. 100

సీ. చిక్కని బురకాల • శిబికలవసియించి
యిరువురు దేవేరు • లెదుటనరుగ
సుతులు మువ్వురు మనో • ద్ధత గజారూఢులై
యిరువంకలను వెనక • నరుగు దేర
హిత బాంధవామాత్య • తతిచుట్టునారట్ట
జతురంగములనెక్కి • చక్కనడువ
బెడిదంపుటడిదంబు • లుడినోని యడియాల
ములఁబూని బలములు • బలసిరాఁగ

నడుమఁగడు మేలి ముత్యాల • గొడుగునీడఁ
గుందనపు టందలమునందు • నంద మొప్ప
నగుచుఁగూర్చుండి శ్రీజగ • న్నాథ రాయ
నృపకులాగ్రణి యెదురుగా • నేగుదెంచె. 101

శా. కన్యారత్నములవ్వడప్పగిదిను • తక్కంఠన్నిజాకార సౌ
జన్యశ్రీశుభలక్షణాదికపరి • క్ష్మాలాలసస్వాంతయై
యన్యూనంబగు వైభవంబలర భా • వయ్యాంబ యేతెంచుటన్
ధన్యత్వంబును గంటిమంచు మువురా • త్మన్ మోదముం జెందుచో.

క. భావుకతర రేఖాంకుఁడు
రావుకులోత్తముఁడు నన్ను • రాణిగ మదిసం
భావించుట నిక్కంబని
దావేమురు మంగయాంబ • తలఁచున్ మదలోన్. 103

శా. అసమ ప్రాభవ పీఠికానగరరా • జ్యశ్రీపదాధీశుఁడు
ల్లసదౌదార్యుఁడు రామరాయ నరపా • లస్వామి దేవేరిగా
వసుధంబాహువుఁజేర్చుకంటె మునన • న్వామాంకముంజేర్చియుం
పెనఁగంగాఁగొనకున్న శ్రీరమకృపా • వృత్తింగటాక్షించినన్. 104

ఉ. చక్కఁదనంబునన్ సుగుణ • సంపదమువ్వర మొక్కతీరుగా
నొక్కట నొక్కఁడన్వలసి • యున్ననుఁజెల్లెలు చాలఁబిన్నమా
యక్కయొకింత పెద్దయగు • నవ్విభుకంటెను దానఁజేసిపె
న్మక్కువనీకుజోడయిన • నన్నువరింపకయున్న ప్రేమతోన్. 105

క. ఆవిభునౌదార్యగుణం
బావిభు చక్కందనంబు • నావిభునికళా
ప్రావీణ్యము భావింపఁగ
నావిభునకుసాటిలేద • టంచునువిందున్. 106

ఉ. ఎప్పుడుచూతునో రమణు • హృద్యతరాకృతిరాజమార్గమం
దొప్పగు నందలంబున స • మున్నత వైభవ లీలరాఁగని
యుప్పరిగెంగవాక్షమున • నుండి జనుల్ సను దెంచునంతలోఁ
దప్పక రెప్పలార్పక ము • దంబునఁగౌతుకనాసరంబునన్. 108

సీ. రాజ్యాధికార ము • ద్రాముద్రికాధార
ణాధార దీక్షిత • రాంగుళికము
బలికర్ణ జీమూత • వాహనాదిసమాన
దానధారాధౌత • ధౌతతలము
జలజాత జలజాత • కులిశాంకుశ రథాంగ
హలముఖ్య భద్రరే • ఖాంచితంబు

నధిగతద్వాత్రింశ ♦ దాయుధవ్యాపార
కేళీకళాలబ్ధ ♦ కిణగణంబు
సరసిజాభంబు నగుమనో ♦ హరుని కేలు
లీలమైనాదు కెంగేలఁ ♦ గేలుకొల్పు
భాగ్యము కొలంది నాళ్ళలోఁ ♦ బడయఁ గల్గు
శ్రీమహాలక్ష్మి కృపఁ గటా ♦ క్షించనేని. 108

శా. ఏలాతీరవనీవిలోకనముహు ♦ స్సైలావిహారంబులం
దేలాపూగలవంగనాగలతికా ♦ వీక్షావినోదంబులం
దేలాలిత్యము గాంచి సంతసిల నెం ♦ తే శ్రీకృపం జూచెనే
నేలా నన్నుఁ బరిగ్రహింపఁడు త్రిలిం ♦ గేలావిభుం డర్మిలిన్. 109

ఉ. చారుసుగంధ గంధఫల ♦ సౌరభసారభరప్రసూనమో
చారుచినంస్తవోక్తులఁ బ్ర ♦ సన్నత కైరమఁ జూడుకుడ్త నా
చారుభజింపఁ గోవెలకు ♦ సమ్మతి రమ్మని నన్ను నన్ను తా
చారుఁడు ఉఁదుతోడ్కొని వె ♦ సంజను భార్గవ వాసరంబునన్.

మ. ఫలతాంబూల సితాభ్రకుంకుమనిశా ♦ భ్రాజత్ప్రసూనంబులన్
గలయంగూర్చి ప్రదోషకాలములదీ ♦ క్షన్ రాజరాజేశ్వరిం
గులభూభృత్తనయం గుమారజననిం ♦ గోర్కుల్లొకల్సాగ ని
చ్చలుఁ బూజింపఁగఁ బంపఁగా నాదవునో ♦ సైరంధ్రికాశ్రేణి చేన్.

సీ. పుడమిదీవులనునే ♦ రెడు దీవి మేటివ
ర్షంబుల భరతవ ♦ ర్షంబు మేలు
ఖండంబుల భరత ♦ ఖండంబు శ్లాఘ్యంబు
దేశంబులఁ ద్రిలింగ ♦ దేశము మణి

యేటితీరముల నే ♦ లేటి తీరము మిన్న
నాళ్ళలోపలను బ్రో ♦ ల్నాడు మేలు
మండలంబుల భీమ ♦ మండలం బధికంబు
పురములలోఁ బీఠ ♦ పురము మేలు

దానికేలిక యగువాని ♦ ఉఁడుగాఁగఁ
బడయఁగల నోములేఁ దొలి ♦ బామునందు
నోచియుంటిన యేని మ ♦ నోరథంబు
శ్రీకృపాదృష్టి సఫలతఁ ♦ జెందకున్నె. 112

సీ. హిమవాలుకా గంధ ♦ సుమమాలికాదు లే
ర్పడఁ గుంతిమాధవ ♦ స్వామికనుపఁ
బృథుధూప దీప నై ♦ వేద్యాది పూజార్పణ
వస్తువు ల్లుకుర్చే ♦ శ్వరున కనుప
ఫలపుష్ప తాంబూల ♦ ముల దక్షిణలతోడ
వృద్ధవిప్రులను రా ♦ వించియొసఁగఁ
గుంకుమంబు హరిద్ర ♦ కూర్పాసపట ఖండ
ములఁగూర్చి పురపురం ♦ ధ్రులకు నిడఁగఁ

బ్రాణనాయకు నానతి ♦ వడసి వినయ
మానితాచార పరిచారి ♦ కాని కాయ
మునకు నియమించి మించిన ♦ ఘనత నెఱపి
తనియుచెప్పుడొ నిత్యవ్ర ♦ తంబు గాఁగ. 113

ఉ. ఇవ్విధి నవ్వధూమణి య ♦ నేకవిధంబుల నెమ్మనంబునం
దవ్వల కేనిసాటియగు ♦ నవ్విభు పట్టపు దేవి నాదునం

చువ్విళులూరుచుండఁ జెలి ♦ యొక్కతెయక్కడికేగుదెంచి యో
జవ్వనియొంటినుంటకిటు ♦ సౌధమునంగత మేమియయ్యెడన్. 114

క. మనవారు బంధుల నెదు
ర్కొని వారలనెల్లఁ దోడి ♦ కొనివచ్చుహెుయల్
గనుపట్టు గజహయాదులు
చనునప్పటికంటె హెచ్చు ♦ సంఖ్యయగుటచేన్. 115

శా. వింటే నెచ్చెలి కాహళీరవమదే ♦ వీతెంచు వాద్యంబుల
న్మింటన్ మించుచుఁ గంచు గీచినగతి ♦ న్నిస్సాణనిర్ఘోషమా
వెంటన్మింటధణంధణార్భటులఁ గ ♦ ల్పించుం బ్రతిధ్వానమా
వెంటన్ వీనులకింపుఁజేయు శిబికా ♦ భృద్దీర్ఘ హెూహెూధ్వనుల్.

చ. అరసితె జాలమార్గమున ♦ నల్లవెయల్లన వీచు వెల్లచా
మరములు కేతనంబులును ♦ మౌక్తికపుంగొడుగుల్ హెురంగుబం
గరపు మెఱుంగురంగు శిబి ♦ కాతతు లిట్లరుదెంచు దవ్వులం
బరిజనపౌరజానపద ♦ వర్గము చుట్టునుమూఁగితోడరాన్. 117

మ. అనిచూపించెదునంతలోఁ గ్రమసమా ♦ యాతంబులై యానముల్
వనితాధిష్ఠితముల్ స్వమాతృయుగళీ ♦ లాచంద్రశాలాంతికం
బునశుద్ధాంతముచెంతనిల్వఁ బురుషుల్ ♦ పొల్పొందు నయ్యెస్వవా
హనముల్ డిగ్గిరి దేవిడీకెదురుగా ♦ నంతంతనవ్వాస్థితిన్. 118

క. అంతట నంతిపురంబున
నెంతయు సంతనలవింత ♦ లెసఁగు గృహములం
దింతులఁ దగు విడుదుల సా
మంతుల నివసింపఁజేసి ♦ మహిపతి యంతన్. 119

ఉ. మజ్జన భోజనాదుల స ♦ మగ్రముగాఁ దనియించి యమ్మహీ
భృజ్జనమౌళి నాఁటికి మ ♦ ఱువ్వియు గోష్ఠులొనర్ప కర్మిలిం
దజ్జనసంఘమెల్లను గ ♦ తశ్రమమున్నిరసించునట్లు వ
లక్కజములన్ రసాయనము ♦ లన్నమకూర్చెను జెక్కుభంగులన్.

ఉ. అంతట నామె యున్నయెడ ♦ కక్కయుఁ జెల్లెలునేగుదెంచి య
త్యంతముదంబునం గలసి ♦ యచ్చట నుండఁగఁ దల్లి వారిశు
ద్ధాంతముఁ జేరఁ దెమ్మనుచు ♦ దాసిక నొక్కతె నంప వారల
భ్యంతరమందిరంబునకు ♦ నందఱు నేగిరి దాని నెంబడిన్. 121

శా. ఆరేయిన్ సుఖనిద్రఁ జెంది మఱునాఁ ♦ డర్హక్రియల్ దీర్చి చె
ల్వారన్ విందుల నారగించి ముదిత ♦ స్వాంతంబుతో నందఱున్
రారాజద్గతి నున్నవేళ స్మితవ ♦ క్త్రశ్రీ దలిర్పన్ మహో
దారత్వంబున భావయాంబ యల సీ ♦ తయ్యాంబతో నిట్లనున్.

శా. ఏరీ నీదు కుమారికామణులు రా ♦ రేమమ్మ యిచ్చోటికి
న్వారిం జక్కనిచుక్కలంచు వినుచుం ♦ టం జూడఁగా వేడుకల్
దోరంబయ్యెఁగదమ్మ యమ్మగువలం ♦ దోడ్తెమ్ము వేగమ్మనన్
స్మేరంబైన ముఖమ్ముతో నరిగెఁ బే ♦ ర్మిం దానె సంతుష్టియై.

ఉ. బంగరుబొమ్మలో కుసుమ ♦ వల్లరులో తొలుకార్మెఱుంగులో
రంగున మార్దవంబున హెు ♦ రంగున నీ జవరాండ్రటంచుఁ జూ
డంగలవారలెల్లఁ బొగ ♦ డందగు భంగి నలంకరించి ర
య్యంగనలం జతుర్విధము ♦ లైన ప్రసాధన సాధనంబులన్. 124

క. చెలువంబునఁ గైసేసిన
చెలువలఁ దోడ్తెచ్చె వాణి ♦ సిరి శర్వాణిం

దలఁపించువారి వారిజ
దళలోచన సీతయాంబ ♦ తన కొమరితెలన్. 125

ఉ. వచ్చుచునున్నవారిఁ గని ♦ బాపురె యాపురుహూతుఁ డేలు రా
లచ్చికి నెచ్చెలుల్గద వి ♦ లాస కలోపమశోభ నందు లో
నచ్చెరువంది ముచ్చటగ ♦ నారయుచుండఁగఁ దల్లి వెంటరా
నచ్చపలేక్షణ ల్మువురు ♦ నచ్చటికిం జనుదెంచి రొద్దికన్. 126

గీ. వచ్చి తమతల్లియానతి ♦ భానయాంబ
చెంతనిలిచిన కన్నెలఁ ♦ జేరఁదివిచి
యేఁ దలంచిన పగిది ని ♦ య్యిందుముఖులు
ముగుడువరులకు మువ్వురుఁ ♦ దగుదురనుచు. 127

క. తనలోఁ దనియుచుఁ దనచెం
తన లోపమలోచనలను ♦ దగ నిలిపెను బ్రే
మను జాతరూపపీఠుల
మనుజాధిపు జనకు మాత ♦ మగువల ముగురన్. 128

వ. ఇట్లు నిలిపి. 129

గీ. చిన్నికన్నెలార! ♦ చిన్నారి పొన్నారి
ముద్దుగుమ్మలార! ♦ మువురిపేరు
లెవ్వియొక్కొ వార ♦ లే తాము వేర్వేరఁ
దెలుప వినఁదలంతుఁ ♦ దెలుపరమ్మ. 130

క. అన విని యాపల్లజ్జా
వనత స్మితవదనలైన ♦ వారలఁ గని త

జ్జనని యిది యేమి సిబ్బితిఁ
గొనఁదగునే పేరుఁ దెలుపఁ ♦ గోరినమాత్రన్ 131

గీ. ఈమె యెవ్వరనుచు ♦ నెంచితి రీరు న
న్నెట్టు లట్టు లాత్మ ♦ నెన్నవలయుఁ
బెద్ద లెద్దియైన ♦ ముద్దుగా నడిగిన
నుత్తరంబొసంగ ♦ కునికితగునె. 132

చ. అనవుడు మువ్వురు న్వరుస ♦ నాత్మసమాఖ్యలఁ దెల్పునంత న
వ్వనితల సుస్వనంబులకు ♦ భావ మభావ మతిప్రమోద భా
జనమయి యొప్ప నప్పరమ ♦ సౌమ్యగుణాకృతులం గనుంగొనం
దనమది నిశ్చయించిన వి ♦ ధంబున నుండి రటంచు నెంచుచున్.

వ. వారిలోన. 134

ఉ. మంగళలాంఛనంబుల స ♦ మంచితలీల నెసంగుచుంటచే
మంగళదేవతాకృతి స ♦ మగ్రముగాఁ గనుపట్టుచున్న యా
మంగయ పీఠికానగర ♦ మండలమేలు నృపాలమౌళి య
ఘాంగరమాత్త్వముం బడయు ♦ నట్టి శుభాంగిగ నిశ్చయించుచున్

మ. తమపేళ్లెవ్వియటన్న మాత్రమున నీ ♦ తన్వంగు లీరీతి వ్రీ
డమొగంబు ల్వగ వంచి రీరెవరిచె ♦ ట్టంబట్టఁ గాంక్షింతురో
కొమలారా! యనునంత నెంతమది సి ♦ గ్గందాల్తురో యమ్మ! సీ
తమ! యాశీతమయూఖబింబముఖులే ♦ తన్మాత్రలే చూడఁగన్.

చ. వరుసలనేకము ల్గలవు ♦ వాని నటుండఁగనిమ్ము మాకు నీ
హరిణవిలోకనల్ మనము ♦ రాండ్రగుదుర్గదవమ్మ! నిక్కువం

బరయఁగ నీదువావి నెన • గ్గొని తగు పెళ్ళికుమారు లిర్వురుం
బరగఁ బరిగ్రహింపఁదగు • ప్రాయముఁదోఁచుఁగదమ్మ! వీరికిన్.

వ. అనిన. 137

క. మనుమల పితామహీ నె
మ్మనమున నీమనుమరాండ్ర • మాతామహినై
తనరుచు నెఱుంగవా యి
వ్వనజేక్షణ లెవరిచెట్టఁ • బట్టఁదగుదురో. 139

క. నాతోడికోడలును మీ
రేతీరునఁ దలఁపు నిశ్చ • యించితి రటులే
నాతలఁపును మీయల్లుఁడు
భూతలపుని తలఁపుననుచు • బుద్ధిఁ దలఁపుమీ. 140

వ. అనిన నామె యిట్లనియె. 141

ఉ. చల్లకునేగుదెంచికల • శంబునుదాఁచఁగనేల నాదుమే
నల్లునకుంద్వదగ్రసుత • నవ్వలికన్నియలన్ ముదంబుతో
భిల్లఁగ మత్తనూభవుల • పెద్దకుమారులకుంగ్రమంబునం
బెళ్ళియొనర్పఁగాఁదలఁచి • మేమిటవచ్చితిమమ్మ యిమ్మెయిన్.

క. అనియిటుపలికినమాటకుఁ
దనివిన్మిన్నందికొనుచుఁ • దచ్ఛుభవార్తం
దనపతికి విన్నవింపఁగఁ
బనిచెందనచెంతనున్న • పరిచారికలన్. 143

క. అంతటనచ్చెంతసభా
భ్యంతరముననున్నయన్న • రాధిపుఁడవ్వృ
త్తాంతము వినియెంతయున
కాంతలకుంబారితోషి • కంబులొసంగెన్. 144

శా. నామేనల్లుఁడు సర్వలోకహితనా • నాకార్యనిర్వాహకో
ద్దామశ్రీచెలికానివంశజుఁడుప్రో • ద్యద్ధర్మశీలుండునా
శ్రీమద్వేంకటరావు పౌత్రులగువా • రింజెప్పఁగానేల శ్రీ
రామారావును సూర్యారావుననువా • రలాత్మజ చూడామణుల్.

క. మున్నుగ మేనల్లునకొక
కన్నియ మారాజునకొక • కన్నియఁగాఁ బెం
డ్లినిశ్చయించి యవ్వలఁ
గొన్నాళ్లకు నున్నకన్నె • కుంగూర్పనగున్. 146

క. రెండు దినంబులు నింకిట
నుండి బయల్వెడలియేమ • యోధ్యాధిపతిన్
రెండవ వైకుంఠంబన
నుండిన భద్రాద్రిఁ గొలిచి • యురుతర భక్తిన్. 147

చ. క్రమముగ దివ్యదేశములఁ • గన్గొని పీఠపురంబు సొచ్చియం
దమరఁగఁబిన్నపెద్దలగు • నందఱు నియ్యకొనంగఁ దెల్పవ
ర్ణ్యమగు ముహూర్త నిశ్చయము • నర్చిపురోహిత విప్రముఖ్యయు
గ్మము వెసమీకుఁ దెల్పుటకుఁ • గానిటకంపెద నమ్మ సమ్మతిన్.

క. అనియప్పురిఁ జెప్పిన చొ
ప్పున నొప్పఁగ నెదలముదముఁ • బొదలఁగఁ దలఁపు
ల్దనరఁగ నొనరఁగఁ దమి హె
చ్చను రెండు దినంబులుండి • సపరిజనముగాన్. 149

సీ. కనక ఘంటారణ • త్కారనాదములోడ
బృంహితధ్వానము • ల్వియ్యమందఁ
గింకిణీ ఘణఘణ • త్కృతిరావములతోడ
హేషానినాదమ్ము • లెనసి మ్రోయ
యానభృత్కృత హొహో • ధ్వానార్భటులతోడ
వందిస్తుతిధ్వను • ల్పొందొనర్పఁ
బాదాతకోలాహ • లోదారరవములోఁ
దూర్యస్వనమ్ములు • తొంగలింపఁ
గరులు హరు లందలంబులు • కాల్బలంబుఁ
గదలు రొదలెల్ల దిక్కుల • నదిమికొనఁగ
నడవి తెఱవునఁ బుడమి గ్రి • క్కదలనడచె
నెడనెడ కడిందిమెకములు • జుడిగి యడఁగ. 150

గీ. కొంతదూరంబు వెల్లంకి • కులజమౌళి
యగు జగన్నాథరాయేంద్రుఁ • డాత్మసూను
ముఖులఁ గొందఱ సాగనం • పుటకుఁ బంపఁ
దఱలి వారలు వీడ్కొని • మఱలినంత. 151

క. గురుమను చాణక్యయుగం
ధర తౌల్యధురంధరోరు • నయరీతి సమా
చరణా కరుణాదిగుణ
స్ఫురణా శ్రీసూర్యరాయ • భూపాభరణా. 152

చ. సురుచిరపద్మనాయక వి • శుద్ధతరోత్తమ వర్ణవర్ణితా
గురుజయపాత్ర రేచరల • గోత్ర పవిత్ర నిజావతార సు
స్థిరవిభవాంక రావుకుల • సింధుసుధాకర దానశౌర్య భా
స్వరగుణ రామరాయ సుత • సత్తమ సూర్యనృపాలకోత్తమా.

మాలినీవృత్తము.

సుమశరసమరూపా • సుస్థిర శ్రీకలాపా
హిమవదుపమధైర్యా • హీరవిస్ఫారశౌర్యా
ప్రమథితరిపుతేజా • రావువంశాబ్ధిరాజా
సుమహితగుణసాంద్రా • సూర్యరాయక్షితీంద్రా.

గద్య. ఇది శ్రీరామచంద్ర కృపాసాంద్ర కటాక్ష నిరీక్షణ సంలబ్ధ
శతావధానాది సరసతరకవితావిచక్షణ శ్రీమత్కౌండిన్యగోత్ర
పవిత్ర దేవులపల్లి కులపయఃపయోనిధి కళానిధి సీతారామ
శాస్త్రి పౌత్త్ర వేంకటకృష్ణశాస్త్రి పుత్త్ర తమ్మనాభి
ధానాంతర వేంకటకృష్ణశాస్త్రి నామాగ్రజన్మ
త్రిలింగదేశాగ్రజన్మ సుధీవిధేయ సుబ్బరాయ
నామధేయ ప్రణీతంబైన రామరాయ
విలాసంబను ప్రబంధంబునందు
ద్వితీయాశ్వాసము.

శ్రీరస్తు.

శుభమస్తు, అవిఘ్నమస్తు.

రామరాయవిలాసము

తృతీయాశ్వాసము.

శ్రీమత్సుగుణసమాజా
భామా శ్రీమానినీజ ♦ భాస్కర తేజా
ధీమత్కవిజన భోజా
రామేంద్ర తనూజ సూర్య ♦ రాయబిడౌజా. 1

గీ. అవధరింపుము దేవ ది ♦ వ్యానుభావ
యవ్వలి కథావిధానంబు ♦ నస్మదీయ
గురుముఖంబున వినిన వై ♦ ఖరి సమగ్ర
విధిగ నానేర్చుపద్ధతి ♦ విన్నవింతు. 2

శా. ఆమార్గంబున నేగి యేగి కనె సై ♦ న్యవ్యూహమంతంబులో
ద్దామద్వీపి కపి ద్విప ర్క్ష హరిణా ♦ ద స్తబ్ధ రోమాదిక

స్తోమాభీల మహాటవీగతి ముహు ♦ స్సారపర్ణ్యాణోద్భవ
వ్యామర్ద శ్రమధూనన ప్రవణ భా ♦ వంబై తమిన్ గౌతమిన్. 3

క. తద్దర్శనమాత్రంబున
దద్దయు నుద్దిఁ గనరాని ♦ తనివిం గని యా
ప్రొద్దెల్ల నద్దళము లొగి
నద్దేవి యనుజ్ఞ వడసి ♦ యద్దరి విడిసెన్. 4

మ. అదిగో బంగరు రంగనాయకు విమా ♦ నాగ్రంబునం జక్ర మ
ల్లదిగో శంకరు దేవళంబుపయి దృ ♦ శ్యంబౌ త్రిశూలంబు న
ల్లదిగో ముంగిట రామదాస ఘటితం ♦ బౌ చౌక్రమౌ గోపురం
బదిగో గౌతమి స్వామికోవెల యదే ♦ వీక్షించి కేల్మోడ్పుఁడీ. 5

క. అటు లనుకొనుచుం బ్రభులకు
ఘటితోద్భట పటకుటీర ♦ కటకస్థులకుం
భటపటలి హయచ్ఛటకరి
ఘటయుం గోటవలెఁ జుట్టుఁ ♦ గాపయ్యె నిశన్. 6

ఉ. ఆమఱునాఁటి రేపకడ ♦ నాపగఁ దీర్థములాడి కూడి స్వ
స్వామిని మున్నుఁగాఁ దరలి ♦ బాంధవ మంత్రిముఖాఖిలప్రజ
ల్సామజ యానపాత్రముఖ ♦ సాధనతీర్ణ సరిద్ధురీకులై
క్షేమము మీఱ నవ్వలని ♦ కిం జని యందఱు నందు ముందటన్.

ఉ. కాంచి రుదంచితోరు మణి ♦ కాంచనధాతు గుహావిశాలముం
బంచవటీ తటీనికట ♦ భాగనభోగ శుభాగవల్లరీ
చంచల చంచరీక విల ♦ సద్గరుదంచల కాంతిమండలీ
కంచుకితాభ్రసంచయ ని ♦ కామవినీలము భద్రశైలమున్. 8

చ. కనుఁగొని స్వామిమందిర శి ♦ ఖాశిఖరాగ్రనిఖాతమౌ సుద
ర్శనమునకుం గరంబును ద ♦ రంబగు భక్తిఁ గరంబు లెత్తి మ్రొ
క్కనినరుఁ డొక్కఁడైనఁ గనఁ ♦ గా వినఁగా నను గాలినైన లేఁ
డన వచియింపఁగావలయు ♦ నాకలనాథుల మాటమాటికిన్. 9

సీ. రామన్న విహరింప ♦ రామదాసు ఘటించి
నాఁడఁట పెక్కు మం ♦ డపములిచట
నవల తానీషా స ♦ మర్పించినాఁడట
నవరత్నమయభూష ♦ ణములు హరికి
వాని పెబ్బి లేదు ♦ వారాల తొడవులుఁ
దాల్పఁ బంపిరఁట సీ ♦ తమ్మ కెలమి
సంఘటింతురఁట య ♦ శ్వారావు వారలు
సకలకైంకర్యము ♦ ల్స్వామికెపుడు
నహహ! ప్రత్యక్షవైకుంఠ ♦ మనుచు వినిన
భద్రశైలంబు సేవించు ♦ భాగ్యమొదవె
నీమహాదేవి కరుణచే ♦ నిప్పుడనుచు
మనములను సంతసిల్లి ర ♦ జ్జనులు భక్తి. 10

వ. ఇట్లు సభక్త్యున్మేషంబుగా నశేషవిశేషంబుల నయ్యోషాగణభూషా
మణి తన యానంబుం జుట్టువారుకొని యప్పరివారంబు పురివారిం
పరాని కుతుకంబునం జననప్పుడట నెడనెడ భక్త్యావేశ పారవ
శ్యంబున నొడలు మఱచి రామనామసంకీర్తనంబుఁ గావించుచు
మండలప్రచారంబుగఁ బరంజ్యోతిర్భావనా వాహితభగవద్రూ
ప లోహ వాళస్తంభంబునకుఁ బ్రదక్షిణంబుగాఁ బరిభ్రమించు
భక్తసంచయంబు గొన్నిచోట్ల డంబుమీఱు తంబురంబూనిదా

రుమయంబులగు చిఱుతలతోఁ దారస్వరంబులఁ దారకమంత్ర
సారంబులగు గేయంబులం బాడుచుండ గొన్నితావులఁ గొంద
ఱు సకింకిణీ ఘణఘణాత్కారనాదంబుగఁ బాదంబుల సలయం
బుగ వలయంబుగ నాడుచు రామదాసకృతంబులగు గానంబులం
జేయుచుండఁ గొన్నిచోటులఁ గొందఱు రామదాస బందీవాస
మహాయాస నిరాసనాది రామవిలాసంబులఁ గీర్తించుచుండఁ గొ
న్ని మండపంబుల రామాయణ పారాయణ పరాయణులై శిష్ట
జనంబులు గాలక్షేపంబులు సేయుచుండ నాలకించుచు నేగి యేగి
ముంగిట. 11

సీ. నలువొ స్వరూపంబు ♦ నకుఁ బార్శ్వములయందు
శంఖచక్రాంకము ♦ ల్సొరుమీఱ
మెఱుఁగారు కటివన్నె ♦ నెఱ తిన్నియలమీఁద
సున్నంపుఁ జేకలు ♦ చెన్నుమిగులఁ
బలుతెఱంగుల రంగ ♦ వల్లికల్ దీర్చిన
గృహబహిర్వేది వా ♦ కిళులు దనర
గుమ్మాల పొదిగిళ్లఁ గోరగానైచిన
నిద్దంపుటాకు పం ♦ దిళ్ళ సంగ
దారి నేగుచుఁ జూచినం ♦ దనె ప్రపత్తిఁ
బ్రజకుఁ బొడమించు మహిమ సం ♦ పదల మించు
వైష్ణవాగార వీధికా ♦ వాటి నొక్క
విపులధామంబునం దామె ♦ విడిసె నెలమి. 12

క. ఆనాఁటికెల్ల నచ్చో
స్థానాచార్యాది కార్య ♦ జనులేతేరం

గా నుచితప్రక్రియ న
స్నానాదులచేతఁ గడపి • మఱునాఁ డెలమిన్. 13

సీ. పావనగోదావ • రీవారియందుఁ దీ
ర్థములాడి ధౌత వ • స్త్రములు దాల్చి
ఫలపుష్పమాల్యాద్యు • పాయనయుక్తులై
పూరుషుల్ దగఁ బాద • చారులుగను
స్త్రైణంబు శిబికాస్థి • తంబుగాఁ గోనల
దరికేగి యందు నం • దఱును డిగ్గి
మున్నాఱు వలగొని • ముదముతో గర్భాల
యమునకు సపరివా • రముగ నరిగి
దేవి తిలకించె నందు దే • దీప్యమాన
దివ్యమంగళవిగ్రహా • ధికవిలాసుఁ
జారు కారుణ్యపూర వీ • క్షణవికాసు
సౌమ్యగుణపూర్తి శ్రీరాము • చంద్రమూర్తి. 14

చ. కనుఁగొని సాగిమ్రొక్కి పుల • కల్మొలకల్మెయినిండఁజూపఁగాఁ
గనుఁగవ నమ్రదాశ్రువులు • గ్రమ్మఁగ నెమ్మిగ భక్తిపారవ
శ్యనియతి దోఁపఁగా నెదుట • నంజలి నెన్నుదుటన్ ఘటించియి
ట్లని వినుతింపఁగాఁదొడఁగె • నయ్యమయయ్యమరప్రపూజితున్.

శా. రామా శ్యామల కోమలాంబుధర సు • త్రామాశ్మ భాస్వద్వపు
ర్ధామా సేవక చిత్తధామ తులసీ • దామాభిరామా లస
న్నామా శ్రీమహనీయ దివ్యమహిమో • ద్దామా జగద్రక్షణ
క్షేమా దైవతసార్వభౌమ కరుణా • ధీయుక్తిమైఁ బ్రోవవే. 16

సీ. కరుణచేఁ గౌసల్య • గర్భంబున జనించి
ముద్దుఁజూపిన దివ్య • మూర్తిఁ జూచి
ఘనత నహల్యఁ బా • వనురాలిఁ గావించి
యొప్పుఁజెందిన పాద • యుగముఁ జూచి
రమణ జానకి కర • గ్రహణంబుఁ గావించి
ప్రమదంబుఁజూపిన • పాణిఁ జూచి
మునుమున్న హితముతో • ముచ్చటింతు నటంచుఁ
బూనికఁ జూపిన నవ్వు • మోముఁజూచి
యాప్తివహియించి ప్రణమిల్లి • యభయమడిగి
పలుకరింపఁగడంగి య • ప్పరమసాధ్వి
స్వామి సాక్షాత్కరించిన • సగిదిఁ గొంత
తడవు తద్ధ్యాననిశ్చల • త్వముననుండె. 17

గీ. అందుఁ దీర్థప్రసాదంబు • లంది యంద
ఱుఁదరలి క్షేత్రపాలకు • నిందుమౌళి
నారసింహుని శ్రీరంగ • నాథు భక్తిఁ
బరఁగ సేవించుకొని యింటి • పట్టుకరిగి. 18

గీ. ద్విత్రిఘస్రంబులందు భ • క్తిని వసించి
చెంచులిర్వురు మార్గద • ర్శితవహింపఁ
బంచవటికేగి యచ్చటఁ • బర్ణశాలఁ
గాంచివచ్చుచు మధ్య మా • ర్గమున యందు. 19

క. జనకసుతాస్నాన సుపా
వనతా వినుతోష్ణకుండ • భవ్యపదాలో

కనమును బొనరిచికొని య
వ్వనితామణి మరలె నాత్మ ♦ పట్టణమునకున్. 20

ఉ. వచ్చుచునున్న వార్త విని ♦ పౌరులు బంధులు పుత్త్రపౌత్త్రుల
భ్యర్చయ వైభవంబు పొలు ♦ పొందఁగఁ బొందుగఁ గొంతదవ్వు రా
నిచ్చ ముదంబు మీఱఁ బురి ♦ కేఁగి క్రమంబునఁ గోటఁ జొచ్చి యం
దచ్చపుఁ బేర్మి నంతిపుర ♦ మందలి మేడ వసించి రందఱున్. 21

క. అప్పటికప్పటి కపుడా
లొప్పగు నుప్పరిగలోన ♦ నుచితపు జలువల్
చొప్పడఁ బయనపుబడలిక
చొప్పడగఁగ విశ్రమించె ♦ సుఖమలరారన్. 22

సీ. ఆమహాగోదావ ♦ రీమాననీయప్ర
వాహకూలంకషా ♦ భ్యాగమంబు
నాయరణ్యానీప ♦ థాంతర ప్రోన్నత
ప్రస్నిగ్ధతరూ ♦ ద్భటవిధంబు
నాబంధువిరచితా ♦ త్యంతగౌరవపూర్వ
కాదరణాతిశ ♦ యక్రమంబు
నాభద్రశైలను ♦ ఖ్యశ్రీరఘూద్వహా
వాస దివ్యక్షేత్ర ♦ వైభవంబుఁ
జెప్ప నేమగుఁ గదిసి వీ ♦ క్షించితీర
వలయునని యింటికడనున్న ♦ వారితోడ
నయ్యయివిశేషముల ముద ♦ మాత్మఁ బెరయ
ముచ్చటలొనర్చికొనుచు నా ♦ ప్రొద్దుఁ గడపి. 23

ఉ. అమ్మఱునాఁడు సమ్మతిగ ♦ నాత్మకుటుంబజనమ్ముతోడ న
య్యమ్మ ముదమ్మునన్ రసిర ♦ సాన్నము లింపుగ నారగించి వీ
డ్యమ్ములొనర్చి పెండిలి యు ♦ దంతము దానపు డానతీవినన్
నెమ్మనవాండుఁ గోరు సుతు ♦ నిం గని తెల్పఁ దొడంగె నిమ్మెయిన్.

ఉ. అమ్మెయి నాఁడు బైల్వెడలి ♦ యందఱుముందిరుపూరుఁ జొచ్చు మా
ర్గమ్మునఁ గొంతదవ్వెదురు ♦ గాఁ దదధీశుఁడు దారపుత్త్రవ
ర్గమ్ములతోడ వచ్చి కడు ♦ గారవమొప్పఁగఁ గొంచు నేగి మ
మ్మిమ్మగు నిమ్ములందు విడి ♦ యింప వసించితి మెమ్మెమీఱఁగన్.

సీ. కమ్మతావులఁ గ్రమ్ము ♦ కజ్జముల్ జాళువా
తెతెలందు నిడుకొని ♦ తెచ్చువారు
పంచదారయు నాన ♦ వాలును బంగరు
గిన్నెలతో నొప్ప ♦ గించువారు
నారముగ్గిన పండ్ల ♦ నారగింపఁగఁ బైఁడి
పళ్ళెరంబులఁ గొని ♦ వచ్చువారు
పరిమళసహితముల్ ♦ పరిశుద్ధజలములు
పచ్చలగిండీల ♦ నిచ్చువారు
నగుచు నెడలేక దొరలయు ♦ నంతిపురపు
టింతులయు వాసగృహముల ♦ కిట్టులట్లు
దిరుగుచునెయుండి రమ్మహే ♦ శ్వరుని యాజ్ఞ
యొట్టిదోకాని వారల ♦ భృత్యులెపుడు. 26

క. కరితురగభటాదులకుం
బరివారజనంబులకును ♦ బడవాళ్ళకునుం
బెరమానినులకునెల్లం
గరమురవుగ దవనములను ♦ ఘటియించిరొగిన్. 27

శా. ఆయాబంధుజనాను బంధవిధమా ♦ యాభృత్య సంప్రత్యయం
బాయాచోక్రపు బోనగత్తెలగుణం ♦ బాయాను హృత్సౌహృదం
బాయాయంతిపురంపుటింతులును మే ♦ మన్యోన్యమచ్చోటనా
రేయిన్ ముచ్చటగాఁగఁ జేరొక్కనుచుఁ గూ ♦ ర్మిం జేర్మి మైనున్నచోన్.

ఉ. నెయ్యము నూపుబంధురమ ♦ ణీమణులందున మేలుబంతియై
వియ్యపురాలు గాఁదగిన ♦ పెంపగు తొయ్యలిమిన్నయైన నీ
తయ్యను గాంచి నీసుతలు ♦ దద్దయ ముద్దులగుమ్మలంచు నే
నియ్యెడ కేగుదెంచితిఁ గ ♦ దే తిలకింపఁగ వారిచెల్వముల్. 29

ఉ. నావిని నవ్వికొంచు సద ♦ నమ్మున కల్లనఁ దానయేగి లీ
లావహ భూషణావళుల ♦ నంతకుమున్న యలంకృతాంగులై
కేవల దేవకన్యకల ♦ శ్రేణియొనర్పఁగఁ జాలువారలన్
దావెసఁ దోడితెచ్చె గుణ ♦ ధన్యలమాన్యల నాత్మకన్యలన్. 30

క. అనితన పౌత్త్రికులాగ్రిణిఁ
గనియనెఁ బైతెఱఁగు నీవె ♦ కదవినిమదిలోఁ
దనియందగు దనియందగు
తన బందుగుఁడని ప్రియసు ♦ తలఁ జేరొక్కనుచున్. 31

క. వనితలలో శుభలక్షణ
వినుతలలో నంధ్రదేశ ♦ విశ్రుత సకలా
వనితలలోకోత్తరనృప
జనితలలోఁ గలరె యట్టి ♦ చక్కని మగువల్. 32

గీ. అద్వితీయసుమ్మీ ♦ యాకన్నెమిన్నల
లో ద్వితీయరైన ♦ లోలనయన
నీద్వితీయమైన ♦ నిక్కంబుగానది
యలరు వలపుఁగలసి ♦ యలరుటగదె. 33

క. జడకందము నడకందము
కడుమంచము చిందమున్న ♦ గందగుసొగసౌ
మెడకుందము రదబృందము
నడుమన్ నడుమన్న సృష్టి ♦ నలువయొమఱచెన్. 34

క. పలికించిన మకరందం
బొలికించిన పగిదినొప్పు ♦ నొకటొకటి యిటుల్
దిలకించిన నెందైనం
జెలి కించుకయైనఁ గొఱఁతఁ ♦ జెప్పందగునే. 35

గీ. కర్ణములఁజూడ శ్రీశోభ ♦ గానుపించుఁ
గరములరయంగఁ బద్మమై ♦ ఖరినెసంగుఁ
గనులఁదిలకింపఁ గమలాభఁ ♦ దనరియుండు
లలన ముమ్మాటికి నిజమ్ము ♦ లక్ష్మిసుమ్ము. 36

క. వనజాక్షి నడుము వైఖరిఁ
గనమందురు లేనిదైన ♦ కతమున భువిలో
జనులందఱంతకన్నన
వనివరలక్షణముగనిన ♦ భంబనుట దగున్. 37

మ. చెలి చక్కందనపుంజొక్కటమగువా ♦ సింజెప్పఁగానేలభూ
వలయాధీశ్వర నీవె చూచెదవు ద ♦ త్ప్రత్యంగశృంగారముం

బలుకుల్సొక్కఁ బంచదార పలుకు ♦ ల్వాల్చూపులయ్యిందిరా
నిలయంబుల్గలయంబు జేక్షణలకు ♦ న్నెయట్టి భాగ్యాంకముల్. 38

క. ఆముద్దుగుమ్మ చక్కని
మోముంగనుఁగొన్నమాత్ర ♦ మునఁ జంద్రునకుం
దాముద్దుల చెలియలనని
వేమరునడుగకయె తెల్పు ♦ నేయేమిటికిన్. 39

క. పదియాఱు వత్సరంబుల
యదిరాయదె రాజచంద్ర ♦ యదిరా నీవా
మదిరాక్షిఁ బెండ్లియాడను
మదిరాజిలరాజిలను స ♦ మంగొనఁగఁదగున్. 40

చ. అని తెలుపన్ విరాళిమది ♦ నంకురితంబగుచున్ మనోజుఁ డే
మనియనవచ్చు నచ్చిగురు ♦ టాకుఁగటారిఁ దటాలునం గర
మ్మునఁగొని హుంకరించుచును ♦ ముంగిటనిల్చెను రాజశేఖరుం
డనువెఱమాని ధీరమతి ♦ యైసతిఁగూర్చుతలంపుపెంపునన్. 41

ఉ. క్ష్మాధవ యయ్య మాధవుఁడు ♦ మాధవుఁడుంధన సృష్టిగామిగం
గాధర రామసంజ్ఞసరి ♦ గా సృజియించెను నిన్నువారిబిం
బాధరలౌనుమారమల ♦ యంశలఁ బుట్టఁగఁ జేసినచ్చెలిన్
వేధనవీను లెందును బ్రి ♦ వీణులుగా భువివింత సృష్టికిన్. 42

చ. సరసిజ సంభవుండు నిజ ♦ సర్గవిధాన నిదానతన్ జరా
చర భువనైక కర్తయయి ♦ సారససర్గము దానొనర్పమిన్

వరువడిపెట్టి యయ్యబల ♦ వక్త్రవిలోకనపాణి పాదముం
బరువడివ్రాసి నేర్చికొనె ♦ మాతృకమాతృకగాఁగ నేర్పునన్. 43

క. ఇవ్విధినవ్వనుతించిన
యవ్వసుధాధిపుఁడు భావ ♦ మనుమతిగనుటన్
నవ్వుమొగంబున నించుక
నివ్వటిలంజేసి తెలుప ♦ నింపుముదమునన్. 44

చ. చతురతరార్థగుంభనవ ♦ చఃక్రమ విభ్రమశాలియా పురో
హితయుగళంబు దాసజను ♦ లిర్వురనట్లు ప్రగల్భదాసికా
ద్వితయమునొక్కనాఁడు శుభ ♦ వేళఁదగంబయనంబుఁజేసి యం
చిత పరివారయుక్తిఁబని ♦ చెంబహుమంగళ వస్తుసంగతిన్. 45

చ. తగినవచోనిగుంభముచి ♦ తజ్ఞత దెల్వియు బల్విసీతియున్
నగళులలోన్నికైనను జ ♦ నందగుచందము గల్గువారలౌ
ప్పుగఁ బయనంబులై వెడలి ♦ మోసలఁబార్శ్వముల న్వనీధునీ
నగనగరంబులంగ్రమము ♦ నంగనుచుంజని చొచ్చిరప్పురిన్. 46

క. తమరాకయా నృపాలో
త్తమునకు నెఱిఁగింపఁబనుపఁ ♦ దడవేటికి వే
గమె యయ్యింతుల నంతిపు
రమునకు మగవారినిటకు ♦ రప్పింపుఁడనన్. 47

క. సముచిత వైఖరివారలు
దమతెచ్చిన భద్రవస్తు ♦ తతిసంయుతులై
కొమలంతిపురికి మగవా
రు మహీపతిసన్నిధికి న ♦ రుగుదుంబ్రీతిన్. 48

చ. నరపతియాద్విజేంద్రులఁ బ్రి ♦ యాపురస్కృతిఁ గాంచిస్వాగతం
బరసి సమంచితాసనము ♦ లందువసింపఁగఁ జేసి భృత్యులం
జిఱునగవొప్పమీఱఁగని ♦ సేమమునారసి మారవర్తులన్
సరసను సిల్వనానతియొ ♦ సంగియొసంగెడు సంతసంబునన్. 49

ఉ. మామకబంధుమాళికిఁ గు ♦ మారమహీపతిరాయ హేళికిన్
సేమమె తత్తనూజులకు ♦ సేమమెనారికి మాకుఁదుల్యమా
ప్రేమదలిర్ప మోదమొద ♦ వింపఁగఁజాలెడు వృద్ధదేవికిన్
సేమమెబాంధవాళికిని ♦ సేమమె సేమమె మంత్రిపాళికిన్. 50

క. ప్రతిమాసము మితిఁదప్పక
భృతినెనఁగ నొసంగుచుండు ♦ నే మీధరణీ
పతిపోష్యుల కదిఫలతను
తతికుదక ప్లుతిగతిన్ హి ♦ తంబిడుగానన్. 51

క. సచివులు శుచితాన్వితులై
స్వచరిత్రపవిత్రముగఁ బ్రి ♦ జాపాలనధ
ర్మచయంబు నీతిఁ బాయక
పచరింతురుగాదె పక్ష ♦ పాతరహితులై. 52

క. శాంతికపౌష్టిక విధుల
శ్రాంతముఁ దఱిమీఱకుండఁ ♦ జలుపుదురే శా
స్త్రాంతికులుఁ బురోధసులుం
జింతిత ఫలసిద్ధిపొందెఁ ♦ జిత్తములలరన్. 53

సీ. ఏపాద్ధువాహ్యాళి ♦ కేతెంచునేయోగి
పఠిజతెల్పికొను విన్న ♦ పములవినునె

వినిశెస్సగా విమ ♦ ర్శనమొనరించునే
యొనరించి పాడిఁద ♦ ప్పనివిధంబు
గాఁ గర్జములఁ దీర్పఁ ♦ గావించునే స్వారి
కరుగనినాఁడు కొ ♦ ల్వైనఁ దీర్చి
మనవులాలించునే ♦ జనములాలించునే
భారముద్యోగుల ♦ పైనిజేర్చి
యూరకుండక యాలస్య ♦ ముజ్జగించి
చారదృష్టులఁ బ్రచ్ఛన్న ♦ సరణిఁ దెలిసి
కొనుచుఁ దప్పున్నఁ దొలఁగించి ♦ గుణులనందు
నిలుపుచుండునె మీధారి ♦ ణీశ్వరుండు. 54

ఉ. ఎప్పుడునుం జలాశయము ♦ లెల్లెడలం దుదకాన్వితంబులై
యొప్పునె ధాన్యసంచయస ♦ మున్నతిఁ గొట్టడముల్ దనర్చునే
యప్పు శతాంశవృద్ధిగద ♦ యుంబ్రజకీఁ బడునే యథార్థమై
కప్పము గైకొనంబడునె ♦ కర్షక హర్షకరప్రకర్షమై. 55

క. ఆప్యులకుఁ గలదె మన్నన
కార్యాకార్యములవారు ♦ గఱపుగతిం దా
త్పర్యమున మెలఁగు దొర యని
వార్యంబుగ లబ్ధయత్న ♦ ఫలుఁడగుఁగానన్. 56

క. దేవబ్రాహ్మణవృత్తుల
నేవిధమగు బాధయైన ♦ నించుకయేనిం
భావింపఁ బోరయికుండఁగఁ
గావించునె మీవిభుండు ♦ కడు భక్తిమెయిన్. 57

గీ. జ్ఞాతిబాంధవవర్యుల • సంతతంబుఁ
గలసి మెలసి స్వతుల్యమౌ • గౌరవమునఁ
దనుపునేకద మీఱేఁడు • దానవార
లవసరంబైననిడువారు • ప్రాణమైన. 58

క. విద్వత్కవిగోష్ఠుల భూ
భృద్వరుఁ డనుదినము నెఱపు • నే సాదరుఁడై
తద్వార్తన మిహపర సౌ
ఖ్యద్వయ మిడఁజాలునట్టి • దని తెలిసి మదిన్. 59

క. పరిజనముం బుత్త్రులవలెఁ
బరికించుచుఁ దత్కుటుంబ • భారంబెల్లం
బరమకృపాపరమతియై
భరియించునె వాండ్రు నమ్మి • వదలకయుండన్. 60

క. మూకాంధపంగుబధిరా
నీకంబుల నన్నసిచయ • నిచయం బిడి మీ
క్ష్మాకాంతుఁ డరసి కృపచే
సాఁకునె యది సర్వధర్మ • శస్యం బగుటన్. 61

ఉ. ఉక్కివుఁ దూరికొక్కకరుఁ • డుండి యలక్ష్యత సాధుబాధయే
తక్కక దీక్షఁబూనిన వి • ధంబునఁ జేయఁగ వ్యావహారికు
లెన్నకొకనుభీతినో తెలివి • లేమినొ చెల్మినొ వాని చెయ్దముల్
పోకకఁగనీరు వాని వెస • భూపతి బాయఁగఁజేయునేకదా. 62

క. పత్తి హయ కరటి రథ సం
పత్తిసెలంగఁగ సమిద్ధ • పత్తి దొలంగం
దత్తత్సన్నాహము హెూ
దాత్తక్రమ భంగి తగఁగ • దా మీవిటన్. 63

ఉ. చెప్పరుగా రహస్యమని • చెంతకుఁజేరి ఖలుల్ నృపాలుతో
దప్పుడుమాటలన్ విని య • తండు విమర్శ మొనర్పకుండ లో
నొప్పుకొనండుగా యరసి • యొక్కటఁ గల్లగఁ దెల్లమైనచోఁ
దప్పక బుద్ధిఁజెప్పి తగు • దండనమున్ విధియించునేకదా. 64

క. రాజుల కపకీర్తులు క
ల్గేజపుమాటలను వినుట • నేకద యొదవున్
దాఁజెప్పువానికేమి య
హా! జడుఁ డితఁడంచు లోకు • లాడుదురు విభున్. 65

చ. చనవరిమాట కల్లయొ ని • జంబొ యెఱుంగఁగ శక్యమౌనె యే
జనవరమౌళికైన నవి • చారవచశ్శ్రుతి యానె చారుఁడై
నను బరరాష్ట్రవృత్త కథ • నంబునకుం దగియుండు నెద్దియై
నను సరె సైవిమర్శన మొ • నర్పవలెన్ విభుఁ డెల్లభంగులన్.

చ. చనువుగలాఁడటంచు మహి • జాని రహస్యముఁదెల్ప నొక్కకం
డనయతఁ దన్ను జేనికిపం • యస్యుఁడుగాఁ బ్రజయొంచు గౌరవం
బున నని దాని కొంత వెలి • పుచ్చుచునుండును దానఁగర్జముల్
బనుపడకుండునట్టి నరు • లందరిఁ జేర్పకయుండునేకదా. 67

క. కడనున్న కృతజ్ఞునిఁ దన
కడనుండిన వానిసమము ♦ గాఁ జూచుచు మీ
యొడయఁడు దాక్షిణ్యం బే
ర్పడఁ బ్రోచును గద తదీయ ♦ భావము లలరన్. 68

క. అన నాభూసురవరు లి
ట్లని రస్మద్విభునకుం ద ♦ దాత్మజులకుఁ ద
జ్జనయిత్రికిఁ దద్బాంధవ
జనులకుఁ దన్మంత్రులకును ♦ సౌఖ్యం బధిపా. 69

క. ఓ యధిప! మీరలడిగిన
యాయుత్తమరాజధర్మ ♦ మలవడు టరుదే
వేయుమడుంగులు దోఁచున్
మాయేలికయందు మీఁదు ♦ మఱువ పేర్మిన్. 70

చ. అన ముదితాత్ముఁడై దశర ♦ థావనినాయకమౌళికైవడిం
దనయచతుష్టయం బెపుడు ♦ దద్దయు నాద్దిక నొద్దఁ బెద్దయుం
జనవును భక్తియున్నయము ♦ సమ్మతిగ్రమ్మఁగ నింపునింప మీ
జనపతికిన్ శుభాభ్యుదయ ♦ సంపద పెంపువహించు నావుడున్.

క. జనకునికైవడిఁ బ్రజలన్
మనుచుచునున్నట్టి మీఁదు ♦ మన్నఁగల మా
జనపతికి శుభములొదవుట
యనుమానమె మీఁదుపలుకు ♦ వ్యర్థంబగునే. 72

క. మీయింటఁ గన్నెమిన్నలు
మాయేలికయింటి పుత్త్రి ♦ మణులకు నెనయా
ప్రాయమున నెసఁగుచుండుట
యే యధిప! శుభోదయంబు ♦ నెఱిఁగించుఁజుమీ. 73

క. మీముద్దుకన్నియలు ల
క్ష్మీమూర్తులు మానృపాల ♦ శేఖరు తనయుల్
శ్రీమత్సుందరరూపులు
భూమీశ్వర! యిది శుభంబు ♦ పొం దెఱిఁగించున్. 74

చ. అని తమ ఊనిసేవకుల ♦ నారయఁగా రయమార వారు దె
చ్చిన శుభలేఖ నవ్విభుని ♦ చేతికొసంగి వినీతి నిల్వఁ గై
కొని పయి కుంకుమాంకనము లె ♦ కోరికదీరుటఁ దెల్ప సమ్మదం
బునఁ జిఱునవ్వుదోఁపఁ దన ♦ ముంగిటిమంత్రినిఁ గాంచి యిట్లనున్.

క. నెయ్యంబు మీఱఁగా మన
వియ్యపువా రనిపినారు ♦ వేడుకతో నేఁ
డియ్యెడ కిదె శుభలేఖను
జయ్యన వినుపింపుమయ్య ♦ సభ్యులకెల్లన్. 76

చ. అని వినుపింపఁగాఁ గొలువు ♦ నందలివారలు సంతసింపఁ జ
య్యన నవకోధసౌధమున ♦ కప్పుడె తచ్ఛుభలేఖ వారు దె
చ్చిన మణికాంచనాభరణ ♦ చేల ఫలాదిక భద్రవస్తువుల్
వనిచెను బోనగత్తెలె వి ♦ భావ్యముగా వివరింతురం చొగిన్.

ఉ. అంతకు మున్నె యవ్విభుని • యానతి నంతిపురంబుఁ జొచ్చి రా
ట్కాంతలొనర్చు నాదరము • గాంచి వసించిన చేటికాద్వయం
బెంతయు సంతసంబున ని • జేశ్వరి పెద్దఱికంబు నామె సా
మంతగుణంబు నామెగరి • మంబును పేర్కొని యంత వెండియున్.

చ. తనయ విధేయవర్తన వి • ధానముఁ బుత్త్రిపవిత్రభావమున్
మనుమల రాజసంబు సుకు • మారత వియ్యుఁ దెల్వి పెంపు నం
జనువున బంధుగౌరవముఁ • జక్కఁదనంబు జనానురాగముం
గనుఁగొని యామె చెందుకుతు • కంబది యింతని తెల్పనేర్తుమే. 79

క. అని విన్నవించుచున్నెడ
దనయంపిన భద్రవస్తు • తతితో నృపుఁడున్
జని యొందన యంతఃపుర
మున కాప్తజనంబుఁ గూడి • మోసల నడువన్. 80

గీ. వచ్చుచున్న ఱేనిఁ • బరిచారికాదారి
కానికాయ మెదుట • గవని మ్రోలఁ
గాంచి వేగ లోని • కేగి దేవుల
సన్నిధానమందు • విన్నవింప. 81

చ. సరగున లేచి చూపుఁ దెర • చాటున కుంజని భద్రపీఠముల్
వరుస నమర్పఁ జేసి యిరు • వ్రక్కల యందునఁ బొంచియుండ న
న్నరపతి యేగుదెంచి రత • నంబుల పీఠికపై వసింపఁగా
సరసల సారసేక్షణలు • చామరముల్ గొని వీచుచుండఁగన్. 82

శా. దేవేరుల్ దమకంబుమై నొక జర • చ్చేటీవతంసంబుచే
వేవే పంపిన యట్టి యాకు మడుపుల్ • ప్రీతాంతరంగంబుతో
తీవిం గైకొనుచుం దరస్మితము వా • టిల్లన్ నృపాలుండు మీ
దేవుల్ వియ్యపువారి దాసికలకా • ప్తిం దర్శనం బిచ్చిరే. 83

మ. శుభలేఖం దిలకించిరే భవుకన • స్తుశ్రేణి వీక్షించిరే
యిభరాడ్గామినులైన కన్నెలకు నం • దెవ్వారి కెవ్వారియో
యుభయల్ చేడెలు విన్నవించిరె తద • శోదార సంతాన స
ద్విభవాదిస్థితులెల్ల నుల్లమలరన్ • విజ్ఞప్తిఁ గావించిరే. 84

ఉ. వారిపురోహితుల్ మనకు • వంద్యు లనింద్య చరిత్రులుత్తమా
చారులు సూరు లంతిపురి • చక్కటికిం జను దేరనస్థలీ
చేరువ నున్న వారిటకుఁ • జేరఁగ రమ్మన వచ్చునే మొదే
వేరుల సన్నిధిం దెలిపి • వేచను దెమ్మని పంప వ్రేల్మిడిన్. 85

క. అది చను దేరకమున్నె
యదితిప్రతి మానమాని • తాపత్యలు స
మ్ముదితలయి యానృపాలుని
ముదితలు పతినుడులు వినిన • ముదితప్రీతిన్. 86

సీ. పరమపావనులైన • బ్రాహ్మణోత్తములఁట
వార్ధకోన్ముఖదశఁ • బరఁగుదురఁట
వియ్యాలవారలం • పించినవారఁట
ప్రాణనాయకుఁ డిచ్చి • నానతియఁట
యాత్మేశుసన్నిధి • యందు దర్శనమఁట
తెరమఱుంగునకై యే • తెంచెదరఁట

యంతఃపురప్రచా ♦ రార్హవర్తనులఁట
మంగళోదర్కస ♦ మాగములఁట
యట్టిపూజ్యుల నిటకుర ♦ మ్మనఁగవచ్చు
ననఁగ మాయాజ్ఞగావలె ♦ నఁటసమస్త
ధర్మములెఱింగినట్టిస్వ ♦ తంత్రులైన
యధిపులకుమమ్మ నిటుగోరు ♦ టర్హమగునె. 87

గీ. చిత్తవృత్తి ప్రకారంబుఁ ♦ జేయఁగోరు
వారమనుచును బుత్తెంచు ♦ వార్తవినుచు
నుండుటనుజేసి యధిపుఁడ ♦ య్యవిదరాక
మున్నెతాఁబిల్వనంపెన ♦ బ్భూమిసురుల. 88

శా. ఆవిప్రుల్ సనుదెంచునంతట విభుం ♦ డర్ఘ్యోపచారంబులోఁ
గ్రొవంబీరములందు నిల్పి వినయ ♦ శ్రీగౌరవప్రోల్లస
ద్భావుండై భవదాగమంబు శుభసం ♦ పద్వైభవాభ్యున్నతు
ల్గావించుంగదయించుసంస్తవనస ♦ ల్లాపంబులందేల్చుచోన్. 89

శా. వారల్సంతసమంది మీవినయసం ♦ పద్గౌరవంబేరికౌ
ప్పారుం బారములేనిమీగుణగణౌ ♦ దార్యాదికంబేకదా
స్ఫారశ్రీశుభవైభవాభ్యుదయతే ♦ జస్స్ఫూర్తికిం గారణం
బోరాజేంద్రభవాదృశుల్గలరెయీ ♦ యుర్వింబ్రశంసింపఁగన్. 90

క. అనియిట్లన్యోన్యంబున్
వినుతుల నాకొంతతడవు ♦ పెరనుడువులఁబే
రొకనుచు నాకించుకసేపుం
గొనకొనుతమి ముచ్చటించు ♦ కొనుచో విప్రుల్. 91

క. భూవల్లభ మీతోమీ
దేవేరులు వినుచునుండఁ ♦ దెలుపుఁడటంచున్
భూవిభులు మమ్ముఁ బనిచిన
భావుకవార్తలువినంగ ♦ వలయుంబ్రీతిన్. 92

చ. ఇదిగన మార్గశీర్షమునఁ ♦ గృష్ణగరుత్సమయంబు పౌషమం
దుఁ దగదుమిమ్మునచ్చటికిఁ ♦ దోడ్కొనియేగఁగమాఘమాసమం
దుఁదనరు శుక్లపక్షపుఁజ ♦ తుర్థివివాహపుసన్ముహూర్తము
ల్గుదిరెను గాన నిన్నెలకు ♦ లోపుననేచను దేరఁగావలెన్. 93

సీ. కన్యాలలామ వెం ♦ కయాంబమా దేవి
మేనయల్లునకు జో ♦ డౌనటంచు
శ్రీలక్ష్మి సరిఁబోల్చు ♦ బాలమంగయ్యాంబ
యాత్మపౌత్త్రునకునౌ ♦ డౌనటంచుఁ
జిన్నికన్నెలమిన్న ♦ చెల్లయాంబిక తత్పి
తృవ్యాగ్రసూనున ♦ కెనయటంచు
నిపుడగ్రతనయల ♦ కిరువురకును గౌతు
క శ్రీఘటింపయో ♦ గ్యమగునంచుఁ
బిన్నపడుచుకఁ జిమ్మటఁ ♦ గొన్నినాళ్ళ
జరుగనైవాహికశుభంబు ♦ సలుపవచ్చు
ననుచు విశదీకరించి మి ♦ మ్మనుమతింపఁ
జేసిరాఁదగు నంచుఁ బం ♦ చిరిటుమమ్ము. 94

గీ. మఱియు హూణాధిపతులు సా ♦ మ్రాజ్యభార
మూనుటను జేసి వైవాహి ♦ కోత్సవములు

పీఠపురమందు నెఱపుట • వేడ్క లెల్ల
దీరఁగావున నచటికే • తేరవలయు. 95

చ. మొదలిటిరాజధానియయి • పూర్వపురాజుల బల్మి కల్మికిం
గుదురయినట్టి చామరల • కోటవసించు పురోధలందు ది
గ్విదితుఁడు వింజమూరికుల • వేంకటరామయ సామసూరి ద
త్సదనమునందు నిన్నెల ను • దంబుదగన్నివసింపఁగాఁదగున్.

మ. అని యీతీరున విన్నవించి భవదీ • యాత్మానుకూల్యంబుచా
ప్పున నిర్ణీతమొనర్చి వచ్చుటకు మ • మ్ముం బంపి రిచ్చోటికిం
జననాథోత్తమ చిత్తవృత్తిగతి నా • జ్ఞాపించి యింపింపుమీ
చనివృత్తాంతమెఱుంగఁదెల్పెదము యు • ష్మద్బంధురాణ్మౌళికిన్.

చ. అన విని యమ్మహీశ్వరకు • లాగ్రణి యిట్లను వారిచిత్తమే
యనువున నొప్పు నప్పగిది • నస్మదభీష్టము నందు నియ్యకో
ల్వినికి యొనర్పఁగాఁ జనుఁడు • పెద్దలు వారికి మాకు నామె యె
ట్లనుమతిఁ జేయునట్టులె క • దా చరియింతుము వార లేమునున్.

క. అని చందనతాంబూలము
లును సుమరస హిమజలంబు • లును మణిభూషా
కనకాంబరముల నిడి య
మ్మనుజేశ్వరుఁ డనుప ననుప • మంబగు ప్రీతిన్. 99

చ. వెడలి హుటాహుటిం బురి ప్ర • వేశమొనర్చి ద్విజాదులచ్చటన్
నడచినవార్త లాత్మనర • నాథునికిన్ విశదీకరింప నె

కుఁడు ముదమంది చామరల • కోట పురోహితు నింట నుంటకుం
గెడపని పూనిక సన్నహన • కృజ్జనులన్నియమించియున్న చోన్.

మ. పయనంబై హిత మంత్రి బాంధవ పరీ • వారంబుతోడం బ్రియా
ద్వయితోఁ బుత్రులతోడఁ బుత్రికలతో • దారిం బ్రజానీకముల్
నయనప్రీతిగఁ జూచుచుండఁగ జగ • న్నాథక్షమానాథుఁడు
చ్ఛ్రియ మొప్పారఁగ నెగుదెంచివిడిసెం • జామర్లకోటన్ వెసన్.

క. మంచిముహూర్తమునపుడుం
పించి విభూత్తముఁడు ముదుపుఁ • పెళ్ళారికిఁ గ
ట్టించి వెసఁ బెండ్లిపను లొన
రించుట కానతి యొసంగె • భృత్యుల కెలమిన్. 102

క. వారలు వచ్చిన వార్తఁ గు
మారమహీపతి నృపాల • మణి విని కుతుకం
బారఁగ నెదుర్కొనంజనె
భూరితరంబైన విభవ • మున నిప్పగిదిన్. 103

సీ. మదపుటేనుఁగులపైఁ • గుదురుకొల్పిన భేరి
కాదుందుభిధ్వను • ల్గ్రిందుకొనఁగఁ
బవనాభిభావుకా • జవనాశ్వముల నెక్కి
బంధుసందోహంబు • బలసి రాఁగ
హృద్యాపదానాన • వద్యపద్యములచే
వంది మాగధజనుల్ • పరిస్తుతింప

బహువిధాయుధ సము ♦ ద్వహమై కెలంకుల
లెంకల బలగ మ ♦ లంకరింప
నడుమఁ గడు మంచి చిత్రవ ♦ ర్ణములయాన
మెక్కి భూలోక దేవేంద్రుఁ ♦ డీతఁడనఁగ
వెడలెను గుమారమహిపతి ♦ విభవరుందు
గోర్కి వియ్యాలవారి నె ♦ దుర్కొనంగ. 104

క. లలిఁ ద్రోవనూళ్ళఁగలవ్రజ
గొలువఁగఁ జామర్లకోట ♦ కుం జని వారిం
గలసి యుచితోపచారము
లలవడఁగ సుఖోపవిష్టు ♦ లై యున్నయెడన్. 105

ఉ. క్షేమముగాఁగ వచ్చితిరె ♦ సింధురసైంధవ యానబంధురం
బై మితిమించు మీబలగ ♦ మంతయు నెమ్మిగఁ జేరవచ్చెనే
యీ మన బంధువర్గమున ♦ కెల్లను స్వాగతమే పథిశ్రమం
బేమియు సోఁకలేదుకద ♦ యిచ్చొటు. సౌఖ్యముగాఁగ నున్నదే.
క. అన విని కుమారమహిపతి
జననాయకమౌళిఁ గాంచి ♦ సమ్మోదముతో
ననియె నిటు జగన్నాథా
వని వరమణి మృదుల మధుర ♦ వాచారచనన్. 107

క. మీయాదరంబుపెంపున
నీయందఱితోడఁ గూడి ♦ యేము సుఖులమై
యీ యింట విడిసియుంటిమి
మాయింటంబోలె ముదిత ♦ మానసవృత్తిన్. 108

క. గురునింట సముల నధికుల
నిరవుగ విడియింపఁ జేత ♦ వృద్ధాచారం
బరయ మనకెల్లనృపులకుఁ
బురోహితులు వృద్ధి కామ ♦ ముఖ్యులు గానన్. 109

మ. ఇటు లన్యోన్యముఁ గొంత సేపు తమిచే ♦ నిష్టప్రసంగైక లం
పటులై యుండ మహీపతీంద్రుఁడు నిజా ♦ మాత్యాదులంగాంచియి
చ్చట వీరుండిన యన్నినాళ్ళను లుభా ♦ సంపూర్తిగాఁగూర్చి యి
చ్చటికీరెప్పటికప్డె తెల్పుఁడని యా ♦ జ్ఞాపించియంచద్గతిన్.

గీ. తఱలి యంతట నిజ రాజ ♦ ధానిఁ జొచ్చి
వాసిమీఱంగఁ బంచష ♦ వాసరముల
కెలమి నొక్కొక్కసారిగా ♦ నేగుదెంచి
కాంచుచుండెను బాంధవ ♦ గ్రామణులను. 111

ఉ. అంతట శైశిరంబు హరి ♦ దంత లస త్కరిదంత కాంతికిం
దంతురతం ఘటించుచు ని ♦ తాంతముఁ గుంద లతాంతసంతతుల్
గంతుని శాతకుంతముల ♦ కైవడి నెల్లెడ నుల్లసిల్ల న
త్యంతముఁ గాంతమై తగె న ♦ నంతననంత శుభాగమస్థితిన్.
గీ. కొన్ని హేమంతచిహ్నముల్ ♦ గొనలు ప్రేకఁ
గొన్ని వాసంతచిహ్నము ♦ ల్గుదురు చెంద
శైశిరంబొప్ప ననుయాయి ♦ సమభియాయి
బంధుసమ సేవ్యమానార్య ♦ వర్యుపగిది. 113
సీ. వాసంతపంచక ♦ వాసరంబుల కెల్ల
నగ్రగణ్యతఁ గాంచి ♦ యలరు నెద్ది

పరిణయోపనయన ♦ ప్రముఖశుభక్రియో
త్సవరత్నములకు ని ♦ ధానమెద్ది
రవిదీప్తి యొక్కింత ♦ రాజించి ప్రబలఁగా
నాత్యుష్ణకృతశాణ ♦ మైనదెద్ది
శైవలింగాంకురం ♦ బావిర్భవము నొంద
పెరుఁగంగఁ దొలక్కరి ♦ వేళ యెద్ది
యుభయ సంధ్యాసమాన ము ♦ హూర్తమెద్ది
యద్ది గనుపట్టు ఋతువుల ♦ కనుగుతమ్ముఁ
డగుచు నాత్యుష్ణదివసమై ♦ నాతిశీత
రజనియై ధాత్రిపై శైశి ♦ రంబు మిగుల. 114

చ. తపనుఁ డొకింతసార్థకత ♦ దాల్చెను గొంతహిమాంశుశైత్యముల్
వ్యపగతమయ్యె నించుక ప ♦ వళ్ళకు దైర్ఘ్యము గల్గె రేలపెం
పుపశమనంబు నొందెనపు ♦ డొక్కవిధంబున లోకమున్న ని
క్కపుమతిహానివృద్ధులిలఁ ♦ గావడిసుండలుగా వెసూడఁగన్. 115

సీ. కైరవేందీవర ♦ కల్హారసౌరభ
సారభాసురజలా ♦ శయచయంబు
బహుపుష్పఫలశాఖ ♦ పానీయయవసేంధ
నాదిపదార్థ స ♦ మంచితంబు
తక్రాజ్య నవనీత దధిమండ దుగ్ధగ
వ్యద్రవ్యసౌలభ్య ♦ వర్ణితంబు
క్రతుకరగ్రహణాను ♦ వ్రతదేవతాస్థాప
నముఖశుభోత్సవ ♦ సముదయంబు

నగుచు సకలర్తుమాసవే ♦ శాతిశాయి
నిఖిల సామంతజనదీన ♦ సవిశేష
లభ్యసౌఖ్యానుమోదలీ ♦ లావినోద
కారణంబయి యొప్పుమా ♦ ఘంబు జగతి. 116

ఉ. ఎందును గ్రొత్తచప్పరము ♦ లెందును బచ్చని తోరణోత్కరం
బెందును దూర్యనిస్వనము ♦ లెందును బంధుసుహృత్సమాగమం
బెందును దేవతోత్సవము ♦ లెందును విందులొనర్చు విందులుం
డెందమునందు మోదము ఘ ♦ టించును మాఘమునం బ్రజాళికిన్.

సీ. పానీయజలముల ♦ పైనాదరము మించె
నెండసోఁకల్లనఁ ♦ జండమయ్యెఁ
జందనపంక చ ♦ ర్చలు హితంబుగఁ దోఁచె
నంతర్గృహస్థితి ♦ యంతరించె
నవగాహనస్నాన ♦ మభిలషితంబయ్యె
దుప్పట్లపైఁ గూర్మి ♦ యొప్పుతఱిఁగె
రేలనీవలకు రాఁ ♦ బ్రీతియంకురించెఁ
గుంపట్లసంపర్క ♦ మింపువాసె
సకలజనులకు మాఘమా ♦ సప్రవేశ
సమయమందెల్లరకు నవ ♦ సరముకొలఁది
నుజ్జగించినవారల ♦ బుజ్జగించి
పరిచితుల నుజ్జగించుట ♦ ప్రకృతిగాదె. 118

సీ. పూర్వసంధ్యకుఁ బూర్వ ♦ మునమకరంబాడి
యరక్కకరక్కంధూష ♦ లాప్తిఁగ్రుంకి

వరభీష్మపంచక • వ్రతనైష్ఠికతమించి
శివరాత్రిజాగర • శ్రీవహించి
కంకేళికాకోర • కపాళిశనమొనర్చి
హోళికోత్సవమహా • కేళిఁ జేర్చి
యచ్యుతుడోలాది • హారలీలలఁ గాంచి
తనుబుజ్జీటలవసం • తంబులాడి
హాళిహిందోళరాగంబు • నాలపించి
యిహపరసుఖానుభూతికై • యెల్లజనము
సమధికోద్యమ భరితమై • సంచరించుఁ
గాన శిశిరర్తువున కెనఁ • గాననగునె. 119

ఉ. పచ్చిక పైరులుం బెరుఁగఁ • బండినధాన్యపునూర్పుకళ్ళముల్
పొచ్చములేనియిక్షువులఁ • బూనికఁ బానకమాడుగానుఁగల్
హెచ్చగనొప్పుచప్పరము • లెల్లెడఁ జల్లనినీటికాలువల్
ముచ్చటదీరఁ గన్నుఁదను • పున్ శిశిరర్తువునందుఁ జేలలోన్.

క. చేమంతుల పూబంతుల
చేమంతులొనర్చిగట్టు • చెడియట్టి తఱిన్
సీమంతినులకుఁ దీర్చును
సామంతజనంబుకుంద • సరములఁ గినుకల్. 121

సీ. బలితంపుటాకుఁ దోఁ • టలకు నీరెత్తనే
తముఁదోడు జనులఁగా • నములసొబగుఁ
బొలిహెచ్చి కొలకురాఁ • గొలుచుకళ్ళమునూర్చు
కాపుబిడ్డలగీతి • కస్వనంబుఁ

బండినపైరెత్తఁ • బసరుపైరేదఁగా
వలియున్న చెలులగీ • తులరవంబుఁ
జెఱకు గానుఁగుటెడ్లఁ • జుఱుకుగానడిపించు
నైతనికులొనర్చు • పాటనులివుఁ
గూడి చిఱుచలి నిద్దుర • పీడ లేని
పాంథజనముల మేల్కొల్ప • సైనములకు
హెచ్చరికఁ జేయు గ్రామ బ • హిర్వితర్ది
కాతతులనుండి మాగధ • గీతులగుచు. 122

శా. తాదృఙ్మాఘసమాగమంబుననమా • త్యశ్రేణిసన్నాహముల్
మోదంబొప్పఘటింపరావుకులరా • ణ్మూర్ధన్యుఁడన్యోన్యమ
ర్యాదల్మీఱఁగఁ బెండ్లినారి నెలమిన్ • రావించిలోకోత్తర
శ్రీదుర్గంబునగారవించివిడియిం • చెంబంధుగేహంబునన్. 123

సీ. ఆహూతసర్వదే • శాగతచ్ఛాత్రసే
వితసూరి సంబాధ • విప్రగృహము
సపరివారాయాత • సామంత బంధురా
జన్యజనాక్రాంత • సౌధతలము
మణిహిరణ్మయవిభూ • షణరాంక వస్త్రౌఘ
విక్రేతృసమ్మర్ద • విపణివీధి
బహువినోదక్రియా • పారగమనుజసం
కులసత్రదేవతా • నిలయమరము
పరిణయోత్సవ వీక్షణ • ప్రవణహృదయ
జాన పదమాన వాకీర్ణ • సకలసదన

బాహ్యావేదికమగుచుఁ జూ ♦ పట్టైనప్పు
డప్పురోత్తంస మెప్పట్లు ♦ నందునరయ. 124

ఉ. వచ్చిన మిత్త్ర బాంధవ నృ ♦ పాలక జాలక మప్డు కానికల్
దెచ్చిన మత్తదంతు లెడ ♦ లించెను దేఁటుల కామునీటిచే
హెచ్చగు తమ్మితేనియల ♦ యొద్దడిఁ దోఁగిన డప్పి దైవమే
యిచ్చుఁగదా యుపాధి గలఁ ♦ డేమియొనర్చు నదృష్టవంతులన్.

మ. హితరాజన్యు లుపాయనంబిడిన య ♦ శ్వేభేంద్రము ల్సేయు హే
షితముల్ బృంహితముల్ గ్రమానుగతి ఘో ♦ షించున్ వరుండైన రా
సుతు నింగూర్చి యివ్వారుండుధనియం ♦ చుం దానియంచున్ సము
ద్ధతరోచ్చస్వరరీతి భాస్వరముగాఁ ♦ దజ్ఞుల్ ప్రహర్షింపఁగన్.

సీ. ఏమందిరముఁ జూడ ♦ శ్రీ మించు నూత్న సు
ధాలేప సిత బహి ♦ ర్ద్వారసీమ
మే బహిర్ద్వారంబు ♦ నీక్షింపఁ గల్పనా
కల్పోన్నతానల్ప ♦ కాయమాన
మే కాయమానంబు ♦ నీక్షింపఁ గోమలా
స్తోకపల్లవగుచ్ఛ ♦ తోరణంబు
లే తోరణముఁ గాంచ ♦ నెడనెడ వ్రేలు ద
ర్పణవినిర్మలదీప ♦ భాజనంబు
లెసఁగ నప్పట్టణంబునం ♦ దెల్ల యిండ్లఁ
బెండ్లియిండ్లవితాన శో ♦ భిల్లెనపుడు
నవనవాలంక్రియాధార ♦ ణస్వబంధు
జనసమాదరణోత్సాహ ♦ సంభ్రమముల. 127

సీ. దారుల బారులఁ ♦ దీరుగాఁ గలయంపి
చల్లినపన్నీటి ♦ వెల్లువలయు
నంగళ్ల ముంగిళ్ల ♦ నలికి ముగ్గిడిన క
స్తూరికాపంక క ♦ ర్పూరములయుఁ
బందిళ్లయందిండ్ల ♦ ద్వారంబులం దెల్లఁ
గూర్చిన నవపుష్ప ♦ గుచ్ఛములయు
మేడల వాడల ♦ మించు సోరణగండ్ల
వ్యాపించు సామ్రాణి ♦ ధూపములయు
వింతతావులు లేని తా ♦ వింతయైనఁ
గలయఁ బరికింపలే దందుఁ ♦ గల యశేష
నిలయములయందు నయ్యెడ ♦ మలయు మెలమి
వెలయ నివసించె సౌరభ్య ♦ మొలయుననఁగ. 128

ఉ. భూరిధణంధణాలుకృతు ♦ భూమి నభంబులు నిండ మెండుగా
భేరులు మ్రోయుచుండఁగను ♦ వీథి గతాగత యాన వాహకో
హోరవముల్ దలిర్పఁగ ని ♦ భోత్కరబృంహిత వాజిరాజి హే
షారవముల్ చెలంగఁ బుర ♦ మయ్యెడ నాదమయంబు నాఁదగన్.

మ. మురళీమౌరజ కాహళంబు పట ♦ హంబు న్భేరి నిస్సాణముల్
దరళీభూతముగాఁగ నిస్వనముల ♦ త్యంతశ్రుతిశ్రావ్యమా
సరణిం గ్రమ్మఁగఁ జేయఁగా సవిధదే ♦ శగ్రామసీమంబుల
న్వరలీలన్ విననయ్యె నయ్యెడ జనా ♦ నందంబు సంధించుచున్.

సీ. కొండలు దేవతా ♦ మందిరంబులయందు
సాభోగభోగమ్ము ♦ లలవరింపఁ

గొందఱు బ్రాహ్మణ ♦ సందోహభోజన
సంతర్పణంబుల ♦ సంతరింపఁ
గొందఱు బాంధవ ♦ క్షోణీశబృందంబు
నకు సువారముల సం ♦ దర్భపఱుపఁ
గొందఱు వికలాంగ ♦ కుల కన్నపానాది
సంరక్షణంబుల ♦ సంఘటింప
నాత్మవిభుచేత నియమితు ♦ లగుచు నపుడు
భక్తితాత్పర్య వినయ కృ ♦ పావిశేష
సంగతనిజాంతరంగులై ♦ సంభ్రమమునఁ
దనరు నుద్యోగిజనుల సం ♦ దడి దనర్చె. 131

ఉ. వచ్చు సభాజనంబుల స ♦ భాజనులై తగఁ గూరుచుండఁ దో
డ్తెచ్చెడువారు చందనముఁ ♦ దెచ్చియలందెడువారుఁ దమ్ములం
బిచ్చెడువారు సూనరస ♦ మిచ్చెడువారు హిమాంబుపూరముల్
హెచ్చుగఁ జల్లువారునయి ♦ రెల్లరు నయ్యెడ రాజవల్లభుల్. 132

మ. సుముహూర్తంబిదె నేఁటిరాత్రియని త ♦ జ్జ్ఞుల్విన్నవింప న్మహీ
రమణుం డల్లన రేచు పెండిలి యొన ♦ ర్పంజేసి యాపిమ్మటన్
గ్రమమొప్ప న్సుతు వేడ్కఁ బెండ్లికొమరుం ♦ గావించి దీవించి మూ
ర్ధముఁ బెంపించి వివాహవేదికను సం ♦ స్థాపింపఁజేసెం దగన్.

క. అంతటఁ బాదనఖంబుల
కృంతన మొనరింపఁజేసి ♦ శ్రీహరి రాణిన్
సంతసమున నిలిపి మహీ
కాంతుఁడు బాసికము నుదుటఁ ♦ గట్టించి రహిన్. 134

గీ. విడిది నీరేయి మున్నమీ ♦ పెద్దబిడ్డ
లైన శ్రీవెంకయాంబ మా ♦ మేనమఱఁది
యైన వేంకటరాయని ♦ కనువు మీఱఁ
బరిణయమ్మును గావింప ♦ వలయు మఱియు. 135

క. పిమ్మట రెండవసుత నచి
రమ్మగు లగ్నమున మాచి ♦ రంజీవికి నె
య్యమ్మున నొసంగి కల్యా
ణమ్ము శుభోదర్కముగ నొ ♦ నర్పఁగ వలయున్. 136

క. అని వియ్యంకుని చెంతకు
ఘనతందగు లగ్నపత్రి ♦ కం బనిచి తనూ
జుని యూరేగింపునకై
యనువుగ నాయితముసేయ ♦ నానతి నిడియెన్. 137

సీ. పదియాఱువన్నె క్రొం ♦ బసిడి యంబారీలఁ
గొన్నింటిపైఁ బాదు ♦ కొల్పువారు
జతనంపు సొంపుల ♦ రతనంపు టౌదాలఁ
గొన్నింటిపైఁ జక్కఁ ♦ బన్నువారు
సౌరైనపనుల య ♦ స్తరుఁ బల్లకట్టులఁ
గొన్నింటి వెన్నంటఁ ♦ గూర్చువారు
హురుమంజి సరుల జా ♦ లరుల జూల్పట్టముల్
గొన్నింటిపై నెల ♦ కొల్పువారు
నగుచు గోరోచనాపరి ♦ స్థగిత చిత్ర
పత్రరచనాంకితంబులౌ ♦ భద్రకరుల

నునుపుమీఱంగ మావంతు • లనునయించి
పొంచి నెఱిమించఁగ నలంక • రించిరపుడు. 138

ఉ. బింకపు టంకవన్నెలఁ డ • విల్చిన పల్లములం బిగించి బ
ల్పొంకపుఁ గళ్లెముల్ దరటు • లున్ మొగముట్లులు గూర్చి యంచితా
లంకరణంబులొప్పఁ బది • లంబుగ సాహిణులప్పుడందు ని
ర్వంకలఁ బట్టినిల్పిరి దొ • రల్నెరి మెచ్చఁగ వారువంబులన్. 139

గీ. అమితసంఖ్యంబు లగ్నియం • త్రముల బండ్లు
చమురుడబ్బాలు నించిన • శకటములును
బహుళముగ దండదీపికా • వర్తులునిచి
రపుడు పడవాళ్ళు బండ్లపై • నాయితముగ. 140

క. అందపుడు కుందనపుఁబని
యందపు టందలము లోఱపు • లైనసవారీ
లుం దగ బెస్తలు గూర్చిరి
పొందుగ నాయితముసేసి • భూపతులకునై. 141

మ. తళుకుం గెంపుల పైడియడ్డలును ని • ద్రాపచ్చ డాల్గుం డెలుం
గిలుకుం దంతపుఁగోళ్ళు వింతపని చ • క్కీల్పెంజరీ పింజరీ
బలురాయంచ గరుల్చెలంగు పరుపుం • బాలీసునుంగూర్చి బె
స్తలు కళ్యాణపుఁ బల్లకీనిలిపి రం • తఃకక్ష్యయందయ్యెడన్. 142

ఉ. అంతట నొక్కరాజముఖి • యంతిపురంబున రాజనందను
న్వింతచొకాటపుంబనుల • పీఠికపై నివసింపఁజేసి తా
సంతస మాత్మనుప్పతిల • సంపఁగె నూనియనంటెఁ బెన్నెఱు
లక్రొంతుగుణంబులిట్టటు మెలంగకయుండఁగ మందుఁ బ్రామెనన్.

ఉ. కోమలియొర్తు రాసుతున • కున్మృదు సుందరమైన మేనగం
ధామలకంబు వెట్టనొక • యంగనయుం జతురోక్తి రూషిగం
ధామలకంబు చేతనె నృ • పాత్మజు నేనభిషిక్తుఁ జేయుదున్,
లేమ రొయంచుఁ బల్కి యటు • లే పచరించె సముచితంబుగన్.

ఉ. కుంతలముల్ నృపాత్మజున • కుం దడియార్పఁగడంగి యొత్తె సీ
మంతినియొర్తు నేర్పుమెయి • నద్దిన కొంగున నద్దకుండ న
త్యంతము నన్నపున్వలిపె • మల్లనఁ జొన్పనకేల యామినీ
కాంత ఘనాంతరంబునకుఁ • గౌముదఁ బర్వఁగఁ జేసినట్లుగన్.

సీ. ఒయ్యారమొలయంగ • నోరగా సిగనైచి
పువ్వుటెత్తులు చుట్టెఁ • బొలఁతి యొకతె
నుదుటఁ జెన్నుదలిర్పఁ • గుదురుగాఁ గళ్యాణ
తిలకంబలవరించెఁ • గలికి యొకతె
మెలపుతో వలపులోఁ • గలపంబు నెమ్మేనఁ
బొలపంబుగ నలందె • వెలఁది యొకతె
రతనంబుల పొరంగు • జతనంపు టపరంజి
రవణముల్గయిసేసె • సుదతి యొకతె
తలను బాగయు మహతాబు • నిలువుటంగిఁ
బచ్చపూవన్నెల షరాయి • పానదోయి
చేరుమాలును మెఱుఁగుకై • జారుఁ బతికి
సకియలు ధరింపఁగ నొసంగి • రొకతె యొకతె. 146

శా. బింబోష్ఠీమణియొర్తు రాసుతునకున్ • వేవేగఁ బాగాలు వీ
డెంబుం జేతికొసంగ నందికొనుచున్ • దీవిం జగాసొగమీ

సంబుం గోటనుదద్దికొంచు దరహా ♦ స శ్రీల సద్వక్షుద్రై
యింబౌ డంబున శంబరాహితునితో ♦ నీడౌనాయారంబునన్. 147

గీ. తరుణి యొక్కర్తు నిల్వుట ♦ ద్దంబుఁజూప
నందుఁ బ్రతిబింబమును గాంచె ♦ నవ్విభుండు
స్వగుణ రూపాను రూపాను ♦ భావ భావి
సుతముఖాలోకనావాప్తి ♦ సూచకముగ. 148

ఉ. అంతిపురంబు వెల్వడిన ♦ యంతట వందులు ప్రస్తుతింప సా
మంతులునుం బురోధలు న ♦ మాత్యులు మున్నగువారు పల్లకీ
చెంతకుఁ దోడితెచ్చి నివ ♦ సింపఁగఁ జేసి స్వవాహనంబులా
ప్రాంతమునందు నుండినను ♦ బ్రక్కలఁ గాల్నడనేగుదేరఁగన్.

గీ. తూర్యవాదక జనులు ముం ♦ దుగఁ గడంగి
నడువ నుత్సవ విభవ స ♦ న్నాహకులకు
మాత్రమల్లన నించుక ♦ మార్గమొదవ
యొక్కడిజనంబు లచ్చోట ♦ నే వసింప. 150

గీ. నడచు నుత్సవ జనకోటి ♦ నడచుచుండ
మొదలఁ గదలిన నగుబత్తు ♦ మదగజంబు
బిరుద వాదిత్రములతోడఁ ♦ దిరిగివచ్చి
గవనికడనిల్చె లోనికే ♦ గ నెడలేక. 151

ఉ. అల్లనఁ బల్లకిందిగి స ♦ మంచిత కౌతుక విభ్రమంబు శో
భిల్లఁగఁ బావలందొడిగి ♦ భృత్యుల కేలవలంబనంబుగా
వెళ్ళి కుమారుఁడప్డ యొక ♦ పీఠమునందు వివాహమండపం
బెల్లఁబురోహితాప్తబుధ ♦ బృందమునిండవసించె శీవితోన్. 152

మ. నవలాలప్పుడు రాణివాసమునఁ గ ♦ న్యాలోక మూర్ధన్య స
న్నవలావణ్య వయోవిలాసగుణ ధ ♦ న్యన్ మాన్యసౌజన్య మా
నవరాజన్యుని కన్నముస్నె యనువాం ♦ దన్మంగళస్నాతఁగాఁ
గ నెసంజేసి చతుర్విధంబుల నెఱిం ♦ గ్రైసేసిరందంబుగన్. 153

చ. అపుడు ప్రధానకృత్యము మ ♦ హార్హ మణీమయ భూషణాంబరా
ద్యపరిమితార్థ సంచయ స ♦ మర్పణముఖ్యముగాఁ బురోహితుల్
నిపుణతఁ జేర్చుదాసికలు ♦ నీటుగఁ బెండ్లికుమార్తెఁ దెచ్చి య
చ్చపు సిరికైవడిన్ నిలుపఁ ♦ జల్పిరి గౌరిసమర్చమున్నగన్.

స్రగ్ధర. అంతన్ మౌహూర్తిక ప్రా ♦ హముగడఁగి తద ♦ ద్వ్యక్షులం
డాసిలగ్నొ
పాంతంబౌ వేళయయ్యెన్ ♦ వ్యవధిమిగులలే ♦ దంచుఁ దెల్పంగ
దాసీ
కాంతాళిన్వారువంపం ♦ గడువడిఁ జనియా ♦ కన్యకారత్నమున్ శు
ద్ధాంతంబందుండి యొక్కం ♦ తయుఁ దడయక మో ♦ దంబు
నం దోడితేరన్.

చ. గుభులుగుభుల్ ధణంధణయు ♦ గొబ్బున భోరని మిన్నుముట్టదుం
దుభిముఖ వాద్యనాదముల ♦ తో నలతోరపుఁ గాహళాదులున్.
శుభగతి నేకనాదమయి ♦ చొప్పడ నప్పుడు సంభ్రమంబుతో
నుభయులు పెండ్లివారు సుము ♦ హూర్తము డాసెనటంచు సందడిన్.

మ. ఫలతాంబూల పటీర కర్దమ హిమాం ♦ భస్స్నాన మాలాసము
జ్జ్వల కాశ్మీర నిశాసితాభ్ర గుళికా ♦ స్రక్పుష్ప తైలాంబరా

వలి భూషాగురు ధూపవర్తిముఖ భ ♦ వ్య ద్రవ్యముల్ జాళువా
తెలెలందుంచి యమర్చిరందు శుభవే ♦ దిక్షోణికిర్వంకలన్. 157

సీ. మధురాసకృత్పూర్వ ♦ మానలగ్నాష్టక
హితమతోభయ పురో ♦ హితకులంబుఁ
బశ్చాత్పదశుభాంక ♦ పదతికాలోల
వృద్ధభూసుర పురం ♦ ధ్రీచయంబు
సిద్ధఫలామితా ♦ శీర్వాద దానకాం
క్షాసన్నివిష్టార్హ ♦ సభ్యగణము
జయవిజయస్వేతి ♦ శబ్దాసకృద్గుణౌ
ఘస్తోత్ర వందిమా ♦ గధ జనంబు
నయిన కళ్యాణ మండపా ♦ భ్యంతరమునఁ
జుట్టుఁ జుట్టంబులును జెలు ♦ లిట్టతనము
లమరఁ గేలూని కాలాని ♦ యఱ్ఱులెత్తి
చెలువమును జూడ వేడుక ♦ నిలుచునంత. 158

మ. బురకాలోని విపంచిపోలిక మణీ ♦ పుంజావృతంబైన పం
జరమందున్న శుకీవతంసముగతిన్ ♦ సాంద్రాంబుభృన్మండలాం
తరమందొప్పు మెఱుంగుఁబోలె దళలీ ♦ నంబైన పూగుత్తినాఁ
దెరతో నచ్చటి కిచ్చఁదెచ్చెను బురం ♦ ధ్రీశ్రేణి యక్కన్యకన్.

గీ. అపుడు మామవంక ♦ యనుచరుం డొక్కఁడు
గడఁగి పెండ్లికొమరు ♦ నడుగుదోయిఁ
గడిగి తడియడంగ ♦ మడుఁగుచే వడినొత్తి
తొడరి పావజోడు ♦ దొడుగఁ దొడఁగ. 160

క. వేదీ ప్రదక్షిణత్రయ
మాదిం దాంబూలఫల స ♦ మంచితకరులై
యాదంపతు లొనరించిరి
భూదేవ స్వస్తివాద ♦ పూర్వక సరణిన్. 161

ఉ. వానికిఁ గట్టనిచ్చెఁ జెలు ♦ వంబగు మేలిజరీ మడుంగులన్
వానికిఁ జుట్టుకో నొసఁగెఁ ♦ బాగగ బాగగు పట్టుఁబుట్టముల్
వానికరంబులఁ దొడుగఁ ♦ బంచెను వెండి కడెంబులన్ మహీ
జాని యుదారులన్యు నుప ♦ చారము నూరక యీయకొందురే.

ఉ. కౌతుక వేదియందు మణి ♦ కాంచననిర్మిత భద్రపీఠి ను
ద్యోతిత వైభవాభ్యుల వ ♦ ధూవరుల న్నివసింపఁజేసి వి
ఖ్యాతవిధిం బొనర్చిరి గ ♦ జాస్యుని పూజనముం బురోహితుల్
జాతకుతూహలాత్ములగు ♦ సభ్యులయానతినొంది ముందుగన్. 163

క. క్షితిపతి సూనుఁడు దాన
వ్రతమున కదిమొదలు వ్రతిన ♦ వహియించిన ప
ద్ధతిమున్నె కుడికరమ్మునఁ
బ్రతిసరముం దాల్చె ధర్మ ♦ పత్ని వరింపన్. 164

క. పతిపాదయుగళసేవా
వ్రతమున కిదిమొదలు దీక్షఁ ♦ బట్టఁగవలయున్
సతియని యొరులకుఁ దెల్పెడు
గతినపుడక్కన్నె బద్ధ ♦ కంకణ యయ్యెన్. 165

శా. దైవజ్ఞుల్ దఱియంగఁజొచ్చి సుముహూ ♦ ర్తంబిప్పుడేయంచు మే
ధావైశద్యమెలర్పఁ దెల్పఁగ బురో ♦ ధశ్శ్రేణి లగ్నాష్టక

వ్యావృత్తిం గుడజీరకంబులు శిరో ♦ భాగాంతరన్యస్తముల్
గావించెన్ వెసనవ్వధూవరులచేఁ ♦ గళ్యాణ సంసిద్ధిగన్. 166

క. మంగళసూత్రము శుభగరి
మంగళ సూత్రితముఁజేసె ♦ మహనీయ ప్రే
మం గమనీయత్వరతికి
మంగమకున్ రామవిభుఁడు ♦ స్మరనిభుఁ డంతన్. 167

సీ. కౌదలపైనుంచి ♦ నప్పుడు జీమూత
జాతజాతఖ్యాతి ♦ సంగ్రహించి
వేణీభరమునుండి ♦ వెలువడుచున్నప్పు
డహిసంభవత్వంబు ♦ రహివహించి
కనుఱెప్పలందుండి ♦ యనువొప్ప జాఱుచో
మత్స్యసంభూత సం ♦ పదవహించి
గళసమీపమునుండి ♦ గళితంబులగుతఱి
శంఖోద్భవఖ్యాతి ♦ సంతరించి
వరుఁడు దోయిళ్ళఁ గీలించి ♦ వడిగ నించు
సేసముత్తెంబు లత్తన్వి ♦ శిరమునందుఁ
గ్రమమెలర్పఁగ జన్మదే ♦ శములనుండి
యప్పుడప్పుడు వెలువడు ♦ చొప్పుదోఁచె. 168

ఉ. భావములోని మోహగుణ ♦ బంధము బంధురమయ్యె నిట్లునా
భావజుఁడాత్మలీలఁ గను ♦ పట్టఁగ గట్టిగఁ గట్టిపెట్టెనా
భావిసమస్త ధర్మములఁ ♦ బాయకవీరికి సంతతావినా
భావముగల్గు నాసతికి ♦ భర్తకు బ్రహ్మముడుల్గడుందగన్. 169

శా. ఆశీర్వాద ఫలప్రదాన ఘనసా ♦ రారాత్రికశ్రేణికా
శ్రీశోభార్పణ ముఖ్యకృత్యములఁ జే ♦ ర్మిందీర్చి రుర్వీశ్వరా
దేశప్రక్రియ సభ్యులిభ్యులు పురం ♦ ధ్రీరత్నముల్ మంగళ ,
ప్రాశస్త్యంబుగ సన్నుతు ల్వినయము ♦ ల్పాట ల్దగంబాటిలన్.

గీ. చక్కఁగా సప్తపాదముల్ ♦ ద్రొక్కువిధియు
ఠీవితో సన్నికల్లు మె ♦ ట్టించు విధియు
సంప్రదాయానుసారంబు ♦ జరిపిరంత
నిరుపమంబగు మురిపెంబు ♦ నివ్వటిల్ల. 171

సీ. అప్పుడొప్పెసఁగఁ గ ♦ ళ్యాణ వేదికనుండి
యావధూవరుల వే ♦ లేవఁజేసి
హరిరాణిచెంగటి ♦ కరుగంగఁ దోడ్కొని
మితపరివార సం ♦ గతిగ నేగి
మ్రొక్కించి యంత న ♦ రుంధతి దర్శింపఁ
జేసి సదాచార ♦ సిద్ధసరణిఁ
దగువృద్ధజనుల కం ♦ దఱు కెఱఁగించి దీ
వనలతో రవణముల్ ♦ పడయఁజేసి
బ్రహ్మముడులను సడలించి ♦ వరపురోధ
లంతిపురికింతి నుపయంత ♦ హర్మ్యమునకుఁ
బనుచునంత నిశాంత సూ ♦ చనముగాఁగ
రమ్యనిస్సాణ కాహళ ♦ రవమెసంగె. 172

ఉ. అందఱునుం బ్రభాతసమ ♦ యంబగుడుం గరణీయముల్మహా
నందములోడఁ దీర్చుకొని ♦ నవ్యమహాంబర భూషణాదులం

బొందుగఁ దాల్చి షడ్రుచులఁ • బొల్పగు విందుల నారగించి కొ
ల్వుందగ సద్వినోదకర • లోకవిలోకన వృత్తిసేయుఁగన్. 173

సీ. కళుకు పచ్చలతీవ • లలరు కెంపులపూవు
లొలయు బంగరుపండ్లు • వెలయుపనుల
జిలుగుఁదోరపు వజ్ర • ములనిగారపుగోడ
లెసఁగు ముత్తెపుఁ జూర్లఁ • బొసఁగు పసలఁ
బొలుచు నీలపుఁగంబ • ముల చొకాటపుడంబు
గలజగా పగడంపు • గడపలొఱపు
మెఱుఁగు నిద్దపుఁ బొల్పు • పఱఁగు నద్దపుఁ దల్పు
లమరు సోరణగండ్ల • కొమరుమిగులు
లలిత విజయాంక లక్ష్మీవి • లాస విభవ
శాలి కల్యాణ వేదియా • నాలుగిండ్ల
వాకిటఁ దివాసుపై నెల్ల • ఫర్షమీఁది
యందపు ఘనందుగల మన • లందునందు. 174

సీ. చిన్నారి పొన్నారి • మిన్నారవలతాజు
మణికిరీటముచాయ • గణుతి సేయ
రంగారు బంగారు • పొంగారు భుజబందు
ధరజాళువాపీరి • కరణిఁదోప
జగజంపు వగసొంపు • జిగికెంపు టుంగరం
బధికారముద్రిక • హరువు నెఱప
మగరాల జిగిరాలు • దగుమేలి మణికట్టు
గురుదాన కంకణ • స్ఫురణఁదాల్పఁ
బొల్పగు ననల్ప కల్పనా • కల్పకలన
వలనఁదులనాతిగం బైన • చెలువు కలిమి

లలిమిటారించు బలద్వైరి • వలె రహించు
గారవముఁ బేర్చి పేరోల • గంబుదీర్చి. 175

క. ఇరుసరసలఁ బరిసరముల
నిరువురు పురుషులు వినీతి • ధృష్టులు మణిభా
స్వర కార్తస్వర దండ
స్ఫురదురు సితచామరములు • పొలుపుగ వీవన్. 176

క. దండగు దీవిని విభవా
ఖండలుఁడగు నన్నృపాల • క శిరోమణి యా
తండప్పుడందు డెబ్బది
రెండునియోగములవారు • క్రేవల నిలువన్. 177

సీ. చామరాంచల మరు • త్కోమలాంకురచల
న్మసృణాసితశిఖండ • మండలుండు
మందహాసచ్ఛదత్క • కందళచ్చంద్రికా
మహనీయముఖచంద్ర • మండలుండు
సుకపోలతలకీర్ణ • చకచకద్యుతిపూర్ణ
గురువజ్రమయ కర్ణ • కుండలుండు
వీక్షణామృతరస • ప్రేక్షణాదృతమన
స్స్ఫురణాప్త శుభనేత్ర • పుండరీకుఁ
డనుచరాకల్పిత ముహుస్స • మర్ప్యమాణ
సరస ఘనసారముఖ గంధ • సారవస్తు
మిళిత వీటీ పుటీ పరి • మిళిత లలిత
కలిత దిఙ్మండలుండునై • చెలఁగుచుండి. 178

మ. అలఘుప్రౌఢిమకోటిఁ గైకొని యుప ♦ న్యాసంబుఁ గావించి యు
జ్జ్వలమౌ ధారణపెంపుచే ననువదిం ♦ పం బూర్వపక్షంబు ని
శ్చల సిద్ధాంతము సేయఁగా నిపుణులౌ ♦ షడ్దర్శనీపారదృ
శ్వలు విద్వాంసులు వాక్ప్రసంగముల నే♦ర్పుల్సూపనాగించుచున్.

సీ. షడ్జర్షభాదిక ♦ స్వరజనిస్థానముల్
తత్తత్స్వరములు ప్ర ♦ స్తారకలన
నగుమేళకర్తలం ♦ దమరు రాగముల సం
పూర్ణషాడభ భావ ♦ ముఖ్యభేద
ములను దత్తద్గాన ♦ ముఖ్యకాలంబుల
లయతాళ మూర్ఛనా ♦ లక్షణముల
గ్రామద్వయోద్గీతి ♦ కా ప్రౌఢిమంబుల
దశవిధగమక ప ♦ ద్ధతుల నెఱిఁగి
రక్తిమీఱంగ హాయిగా ♦ రాలుకరఁగ
వీణవాయించు వైణిక ♦ శ్రేణి నెఱపు
నాత్మకులపూర్వ భూపనా ♦ మాంక గేయ
సత్ప్రబంధ కలాలాప ♦ సరణి వినుచు. 180

సీ. అలఁదిన బోనంపుఁ ♦ బోలపంబుచే ధిమిం
ధిమిశబ్దమొలయు మ ♦ ద్దెలరవంబు
ఖంగుఖంగున మ్రోయు ♦ కాంశ్య తాళధ్వనుల్
కలమంజుల విపంచి ♦ కా విశేష
కాకలీ కలనంబు ♦ లేక లీలగ నెంచఁ
గలయుపాంగశ్రుతిఁ ♦ గలసి మెలసి
కంకణ ఘణఘణల్ ♦ కాంచికా ఝుణఝుణల్
గజ్జెల ఘుళఘుళల్ ♦ గడలు కొనఁగ

నాగవాసంబు మోసల ♦ నాగవాస
నాకవాసవిలాసిను ♦ ల్నాఁగవాసి
సరస లాస్యంబు రసములా ♦ స్యములఁదోఁప
నెఱప నరపాలవర్యుండు ♦ నిరుపమముగ. 181

క. కనుఁగొనుచుం గానక్రీడం
గనుగొనుచుండెన్ జయంత ♦ కంతువసంతుల్
దనమించు మెఱుఁగుచక్రిం
దనమించుక వడయఁ గోరఁ ♦ దగుచెలువమునన్. 182

ఉ. అంతటఁ బెండ్లిపెద్దలగు ♦ నందఱుఁ బొందుగఁ గ్రందుకొన్న బల్
సంతసమొప్పనొప్పగుప్ర ♦ శస్తఫలోత్కరఖాద్యవస్తువుల్
దొంతులుగాఁగఁ గూర్చుకొని ♦ తూర్యరవంబులతోడఁ గూడి రా
వింత యొసంగఁ గ్రొంత నడ ♦ పించిరి చెంతలఁ జంతలేగఁగన్.

ఉ. ఈరహివేడ్కఁ బాదనఖ ♦ కృంతనముఖ్యవివాహసమ్మతా
చారము మూఁడునాళ్ళుదగు ♦ సంపదలన్నెఱవేఱినంత ని
చ్చారతి నెచ్చెలుల్లడఁగి ♦ సంభ్రమమొప్పఁగలీలఁగేళికా
గారమలంకరించిరి చొ ♦ కాటపువింత తెఱంగసంగఁగన్. 184

క. ఆరేయినవోఢనుసిం
గారము చెలువారఁ జెలులు ♦ గైసేసిప్రియా
గారముచేరిచి మఱలిరి
నేరుపు మెఱయంగ వేరె ♦ నెపములవరుసన్. 185

క. జనపతికిఁ బట్టమహిషియె
యనువగు నర్ధాంగలక్ష్మి ♦ యనుమాట జగం

బున సార్థక్యము నొందఁగ
నానరించిరి పెద్దలెల్ల ♦ నుల్లాసమునన్. 186

ఉ. అంతటఁగొన్ని నాళ్ళకుఁ బ్రి ♦ యంబున యంబును గూర్మిఁ బేర్మియే
కాంతమునందుఁ జూపుచుని ♦ జాధిపుఁడర్మిలి గారవింపఁగా
నింతి సమస్త భోగముల ♦ నెంతయు సంతసముప్పతిల్ల న
త్యంతము ఖ్యాతిఁగాంచె జను ♦ లందఱు నిందిరఁబోలు నీమె నాన్.

సీ. ఏవంకఁ గనుఁగొన్న ♦ నెడలేక కడలేక
కోటవీటను సౌధ ♦ వాటకూట
మేచోటఁ బరికింప ♦ నుచ్చావచములైన
రమ్యఫలద్రుమా ♦ రామసీమ
లేదండఁ దిలకింప ♦ స్వాదుపయఃపూర
సత్తీరమైనకా ♦ సారవార
మేచాయ వీక్షింప ♦ భూచక్రమెల్లెడ
సురుచిర ప్రత్యగ్ర ♦ పురవరంబు
లలర నిజరాష్ట్ర మభివృద్ధి ♦ నతిశయిల్లె
శీవి నద్దేవి చెట్టఁ బ ♦ ట్టినది మొదలు
వొదలు కొదలేని సకలసం ♦ పదలతోడ
రాజ్యలక్ష్మీపదంబు సా ♦ ర్థకముగాఁగ. 188

సీ. పదుగురఁ బోషింపఁ ♦ బతి మది నూహింప
వేవురఁ బెంచఁగా ♦ విన్నవించుఁ
జలిపందిరులు వెట్టఁ ♦ జెలువుండు దలఁపూన
సత్రంబు లుంపించఁ ♦ జాలఁగోరు

బీదలకన్నంబు ♦ వెట్టింపవరుఁ డెన్న
వస్త్రంబులు నొసంగ ♦ వాంఛఁ దెలుపుఁ
బిల్ల పాల్వోయింప ♦ విభుఁడు సంకల్పింపఁ
బాఁడియాలనిడంగ ♦ బలిమి వేఁడుఁ
దండ్రికన్నను బ్రజలపైఁ ♦ దల్లికెన్నఁ
బ్రేమ మెక్కువ యనువాక్య ♦ రీతిగాఁగ
నఖిలధర్మస్వరూపిణి ♦ యైతనర్చె
మహిత సుగుణకదంబయా ♦ మంగయాంబ. 189

గీ. ఆమె వెనువెంట విభుని బా ♦ హాగ్రపీఠి
నధివసించుట ధరణి రెం ♦ డవదియయ్యె
నెలమి విలసిల్లెఁ దనయొడ ♦ లినుమడింప
దేవి సౌశీల్యమును వేరె ♦ తెల్పనేల. 190

సీ. సుందరమందార ♦ కుందారవిందాది
మంజుసూనానూన ♦ మాల్యములను
బహుతర నవరత్న ♦ మహనీయ తపనీయ
కమనీయలసదలం ♦ కారములను
జామీకరాంచల ♦ క్షౌమాద్యములకోము
లానేక భవ్యన ♦ వ్యాంబరముల
ఘనసార ఘనసార ♦ కస్తూరికా సమ్మి
శ్రితగంధ గంధాను ♦ లేపనముల
బంధువిప్రాంగ నాసఖీ ♦ ప్రకరమునకు
వాంఛలీడేర వినియోగ ♦ పఱచుకొనుచు
వలసినన్నియు నుపయోగ ♦ పఱచుకొనుచుఁ
గాంతు కూరిమిఁ ద్యాగభో ♦ గములఁ దనిసె. 191

శా. సంసారంబను క్షీరవారినిధికిం • జంద్రోదయంబట్లు వి
ద్వాంసుల్మెచ్చులసద్వినిర్మలకళా • భ్రాజత్కుమారాప్తికై
కంసధ్వంసికిఁ బెక్కు మిక్కుటపుఁ గైం • కర్యంబులబ్జాహితో
త్తంసారాధన పూర్వకంబులుగనే • తద్దంపతుల్సేయఁగన్. 192

మ. హరిసేవించి హరున్భజించి విధిమై • నాసేతు శీతాచలాం
తరవిఖ్యాతము లైన క్షేత్రములయా • త్రల్సేసిభూమీమరు
ద్వరపూజల్పచరించి యౌరససుతో • త్పత్త్యర్థమర్థించుచోఁ
జిరకాలంబున కవ్వధూవరకృత • శ్రీపుణ్య సంపత్తిచేన్. 193

సీ. పద్మనాయకజాత • పాథోధిసంజాత
          శోభాప్రశస్తకౌ • స్తుభమనంగ
రేచర్లగోత్రవా • ర్నిధిసముద్భూత స
          త్ఫలభరానల్పక • ల్పకమనంగ
భావుకత్వోదార • రావువంశక్షీర
          సాగర పరిపూర్ణ • చంద్రుఁడనఁగఁ
బ్రాజ్యసామ్రాజ్యవై • భవఘన స్వకుటుంబ
          జలనిధానామృత • కలశమనఁగ
హరిని సేవింప నర్థుల • నాదరింపఁ
గళల వెలయింప విబుధసం • ఘములఁ బెంప
సంపదల నింపునింపఁద • ద్దంపతులకు
సొంపు దీపింప నౌరస • సుతుఁడువొడమె. 194

చ. సుమహితరీతివృద్ధిగను • సూనునకాతని కవ్విభుండు ప్రే
మము దనరంగ వేంకటకు • మారమహీపతి సూర్యరాయ నా

మముఘటియించెఁదన్నృపకు • మారుఁడు వర్ధిలునూచిరాయువై
యమితరమావివేక సము • దారయశోవిభవాభిరాముఁడై. 195

క. అనిమజ్జనకుండుభవ
జ్జననీ జనకులవివాహ • చారిత్రమునీ
జననము దనుకం దెలిపిన
యనువున వినిపించినాఁడ • నధిపవరేణ్యా. 196

చ. సతతము సత్కవుల్గృతులొ • సంగఁగృతుల్గొని సత్కరించుచుం
బ్రతతయశంబు మీఱ రఘు • రాముని కైవడి రాజ్యమేలుచున్
హితులను బ్రోచుచున్ రిపుల • హెచ్చడఁగించుచుఁ బుత్త్రశాలివై
స్థితుఁడుగఁ జేయుచుం బరమ • దీనులఁ బ్రోచుచు వృద్ధిఁజెందుమీ.

సీ. అలదధీచ్యాదులు • యాచింపఁగ నొసంగి
          రడుగక యిడునియ్యు • దారచరితుఁ
డలధర్మరాజాదు • లనికేగి గెల్చిరి
          కదలక గెల్చునీ • ఘనబలాఢ్యుఁ
డలకృష్ణరాయేంద్రుఁ • డష్టకవులఁ బ్రోచె
          నూర్లబోషించునీ • నుతమనీషుఁ
డలహరిశ్చంద్రేంద్రుఁ • డాడి తప్పకనిల్చెఁ
          దలఁచి తలంగఁడీ • ధర్మశాలి
యనఁగననఘప్రదాతవై • యరివిజేత
వైరసజ్ఞాతవై సూనృ • తోరువాక్ప్ర
ణేతవైక్ష్మాతలఖ్యాతి • నెగడుమయ్య
సూర్యరాయేంద్ర నృపచంద్ర • సుగుణసాంద్ర. 198

సీ. సరససారస్వతా • స్పదకవీశ్వరకోటి
గౌరవపరిపాటిఁ • గాంచుఁగాత
శౌర్యాభిమానవి • స్రంభ బంధురబంధు
బృందంబు మన్ననల్ • చెందుఁగాత
నియతోపదాశుద్ధి • నెగడు మంత్రిలనికా
యంబనుగ్రహపాత్ర • మగునుగాత
భక్తితాత్పర్య సే • వాధీవరిష్ఠమౌ
సేవకావళికొల్వు • చెలఁగుఁగాత
పాడిరహిమించుఁ బ్రజయెల్లఁ • బాఁడి పంట
లుల్లసిల్లంగ ననురాగ • మొందుఁగాత
రామరాజ్యంబు గాఁగ సా • మ్రాజ్యమూని
పుడమినీవేలు శతవర్ష • ములు నధీశ. 199

క. విద్వత్కవి సురభూజా
యుద్వేల యశస్సమాజ • యురుతరతేజా
విద్విడ్జన సంజ్ఞాజా
సద్వినుతానేకసుగుణ • సరిదధిరాజా. 200

మ. సముదారాతిజయేందిరా రమణ ది • క్సంచార జంఘాలకీ
ర్తిమహాప్రాభవభోగ వైభవకళా • దేవేంద్రభూమీంద్ర స
త్తమ విప్రోత్తమ భక్తి తత్పరప్రవసి • ద్ధష్టాలలక్షవ్రతా
రమణీయాంగవిలాస భాసురవచః • ప్రాగ్భారవాచస్పతీ. 201

కవిరాజవిరాజితము.

సలలితభాషణ • శాంతివిభూషణ • శత్రువిభీషణ • శౌర్యరమా
నిలయశుభేక్షణ • నీతివిచక్షణ • నిర్మదలక్షణ • నిత్యదయా

కలితహృదంతర • కావ్యనిరంతర • కౌతుకదంతుర • కవ్యధిరాట్
సులభసుదర్శన • సూక్ష్మవిమర్శన • సూచకకర్శన • సూర్యనృపా.

ఉ. భావుకనందనాబ్దమున • వ్రాయుటకుక్ సమకట్టి నేర్పుమై
శ్రీవిజయాబ్దమందు నెఱి • చేఁ బరిపూర్తిగ సంఘటించి వి
శ్వావసు వత్సరంబుననా • సంగితి జేనికి భవ్యకీర్తికిం
దావగు రామరాడ్విలస • నంబను నిక్కృతిఁ బ్రాభృతంబుగన్.

గద్య. ఇది శ్రీరామచంద్ర కృపాసాంద్ర కటాక్ష నిరీక్షణ సంలబ్ధ
శతావధానాది సరసతరకవితావిచక్షణ శ్రీమత్కౌండిన్యగోత్ర
పవిత్ర దేవులపల్లి కులపయఃపయోనిధి కళానిధి సీతారామ
శాస్త్రి పౌత్త్ర వేంకటకృష్ణశాస్త్రి పుత్త్ర తమ్మనాభి
ధానాంతర వేంకటకృష్ణశాస్త్రి నామాగ్రజన్మ
త్రిలింగదేశాగ్రజన్మ సుధీవిధేయ సుబ్బరాయ
నామధేయ ప్రణీతంబైన రామరాయ
విలాసంబను ప్రబంధంబు నందు
సర్వంబును దృతీయాశ్వాసము
సంపూర్ణము.

శ్రీ

5269

5269

END OF
TITLE